
epaper.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

20

నల్లగొండ

బుధవారం 9 ఆగస్టు 2017



● దేవరకొండ కాంగ్రెస్ నేతలు కొట్టుకున్నారు..



యాదాద్రి జిల్లా భువనగిరి సమావేశంలో ఘర్షణతో గాయపడ్డ దేవరకొండ కాంగ్రెస్ నేతలు వెంకటరమణ, జగన్‌లాల్‌నాయక్ 3



వంద శాతం బకాయిలు

వసూలు చేయాలి

టీఎస్ఎస్‌పీడీసీఎల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు 20

వేచి చూద్దాం..



- సెప్టెంబర్ మొదటి వారం తర్వాతే సాగర్ ఆయకట్టుపై నిర్ణయం
- రైతుల అభిప్రాయం మేరకే ఆరుతడి పంటలు
- 15 నుంచి 18వేల హెక్టార్లలో ముందస్తు రబీ యోచన
- హైదరాబాద్ 'క్రీడా'లో అధికారుల నిర్ణయాలు

(నల్లగొండ)

నాగార్జునసాగర్ రిజర్వాయర్‌కు వరద వచ్చే అవకాశం కనపడటం లేదు... ఆగస్టు ఆఖరి నాటికే వరి సేద్యంకు గడువు పూర్తయింది... నారుమళ్లు కూడా ముదురుతున్నాయి... అయినా రైతుల అభిప్రాయాల మేరకు సెప్టెంబర్ మొదటి వారం వరకు వేచి చూద్దాం... ఆ తర్వాత 15వ తేదీ నుంచి ముందస్తు రబీకి వెళ్దాం... ఆయకట్టులోని 18వేల హెక్టార్లలో ఆరుతడి పంటలు వేసేలా రైతులను ప్రోత్సహిద్దాం... అందుకు అనుగుణంగా ప్రత్యేక వ్యవసాయ ప్రణాళిక రూపొందిద్దాం... ఇదీ మంగళవారం హైదరాబాద్‌లోని మెట్ట పరిశోధనల కేంద్రం (క్రీడా)లో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశంలో అధికారులు తీసుకున్న నిర్ణయం. 6



ఆర్టీసీకి కలిసొచ్చిన


రాఖీ

నల్లగొండ డివిజన్‌కు రూ.15 లక్షల అదనపు ఆదాయం

సూర్యాపేట డివిజన్‌కు రూ.13 లక్షలు

(నల్లగొండ అర్బన్)

ఆర్టీసీకి ఆడపడుచుల పండుగ రాఖీ కలిసొచ్చింది. పండుగను దృష్టిలో ఉంచుకుని అధికారులు అదనపు బస్సు సర్వీసులు నడిపారు. దీంతో నల్లగొండ డివిజన్‌లో రూ.15 లక్షలు, సూర్యాపేట డివిజన్‌కు అదనంగా రూ.13 లక్షల ఆదాయం వచ్చింది. పండుగ ముందు వరుసగా మూడు రోజులు సెలవులు రావడంతో రద్దీ పెరిగింది. ప్రయాణికులు ఆర్టీసీ బస్సుల్లోనే అధికంగా ప్రయాణించారు. 7



ప్రభుత్వ విద్యకు జై

- జూనియర్ కళాశాలల్లో ఈ ఏడాది పెరిగిన విద్యార్థుల సంఖ్య
- ఫలించిన ప్రభుత్వ వ్యూహం
- ఉమ్మడి జిల్లాలోని 29 కళాశాలల్లో పెరిగిన 1,432 మంది విద్యార్థులు
- కళాశాలలను వేధిస్తున్న అధ్యాపకుల కొరత
- భర్తీ చేస్తే మరిన్ని ఫలితాలు 8



ఇక భూ రికార్డులు పక్కాగా..

- గ్రామం యూనిట్‌గా సర్వేకు నిర్ణయం
- పూర్తి వివరాల సేకరణతో ఆన్‌లైన్‌లో నమోదు
- సర్వే పూర్తయ్యాకే కొత్త పాస్ పుస్తకాలు 7
- రికార్డుల ప్రక్షాళనతో తగ్గనున్న వివాదాలు
- పారదర్శకంగా భూముల క్రయ, విక్రయాలు

(నల్లగొండ)

సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేసేందుకు ఇటీవల రైతు సమగ్ర సర్వే పూర్తి చేసిన ప్రభుత్వం, అందుకు అనుబంధంగా భూ రికార్డులను సమగ్ర పరిశీలించి ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు నిర్ణయించింది. దానిలో భాగంగా జిల్లాలో భూముల రికార్డులన్నీ ప్రక్షాళించే ప్రయత్నాలు సాగుతున్నాయి. అందుకు గ్రామాన్ని యూనిట్‌గా తీసుకోనుంది.

ప్రాజెక్టుల భూ సేకరణ

వేగంగా పూర్తి చేయాలి

కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ 20

కవి మేరెడ్డికి తెలుగు వర్సిటీ కీర్తి పురస్కారం 7

బాడీ మసాజ్‌తో ఒత్తిడి దూరం...



ఇటీవల కాలంలో పురుషులకు అందంపై శ్రద్ధ పెరిగింది. ప్రత్యేక హేర్‌స్టైల్ కావాలంటూ మేనియాలను ఆశ్రయిస్తున్నారు. అందంగా ఉండేందుకు యువతి, యువకులు పోటీలు పడుతున్నారు. మహిళలతో పురుషులు పోటీపడడం ఆహ్వానించదగిన పరిణామమే. స్వదేశీ ఉత్పత్తులు తెప్పించి చర్మ సౌందర్యానికి మెరుగులు దిద్దుతున్నాం. రసాయనాల ఉత్పత్తులకు దూరంగా ఉంటూ కష్టమర్లకు సేవలందిస్తున్నాం.

-ఫర్హాన్, బాడీ మసాజ్ స్పెషలిస్ట్

ఖర్చుకు వెనుకాడడం లేదు...



మారుతున్న కాలంతోపాటు యువతీయువకుల ఆలోచన విధానంలో మార్పులు చోటుచేసుకుంటున్నాయి. యువతులు అందంగా ఉండాలని కోరుకుంటుండగా యువకులు మ్యాన్లీగా ఉండాలని అనుకుంటున్నారు. వినియోగదారుల ఆసక్తికి అనుగుణంగా పార్లర్లలో ఆధునిక యాంత్రాలతో పాటు వసతులు సమకూరుస్తున్నాం. రసాయన ఉత్పత్తులతో ప్రమాదం పొంచిఉన్న నేపథ్యంలో హెర్బల్ ప్రొడక్టులను వినియోగిస్తున్నాం. అందం విషయంలో యువత ఖర్చుకు వెనుకాడడం లేదు.

-మమత, సెలూన్ నిర్వాహకురాలు

అందమా అందుమా



బ్యూటీ సెలూన్లలో అందానికి మెరుగులు దిద్దుకుంటున్న యువత

ఫేస్ ఈజ్ ద ఇండెక్స్ ఆఫ్ ది మైండ్ అంటారు. ముఖం చూసి మనసేంటో చెప్పేయవచ్చని భావం. కానీ ఇప్పటి కుర్రకారు అంతటితో సరిపెట్టుకోవడం లేదు. మొహం చూడగానే తమ అందం, హుందాతనం ఎదుటివారు మెచ్చుకోవాలని అనుకుంటున్నారు. ఇలాగుంటేనే ఎదుటివారి మనసులను గెలుచుకోవడంతో పాటు చేసే పనిలో సగం విజయం సాధించినట్టేనని భావిస్తున్నారు. అందుకే అందం.. అలంకరణకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. సౌందర్య పోషణకు నెలకు వేలకు వేలు వెచ్చిస్తున్నారు. దీంతో ఇప్పటివరకు నగరాలకు పరిమితమైన స్పాలు, బ్యూటీ సెలూన్లు, పార్లర్లు పట్టణాల్లో వెలుస్తూ నిత్యం రద్దీతో ఉంటున్నాయి.

- మిర్యాలగూడ టౌన్

● అలంకరణపై పెరుగుతున్న ఆసక్తి

● ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్న యువత



టెక్నాలజీ మారుమూల గ్రామాలకు కూడా అందుబాటులోకి రావడంతో యువత భాష, వేషధారణ, అభిరుచులు మారుతున్నాయి. నిన్నమొన్నటి వరకు సంపన్న వర్గాలకే పరిమితమైన అలంకరణపై నేడు సాధారణ యువత కూడా మొగ్గు చూపుతున్నారు. మగువలు తమ అందానికి మెరుగులు దిద్దుకోవడానికి తాపత్రయపడుతుండగా, యువకులు చాక్లెట్ బాయ్స్‌గా మారేందుకు మెన్స్ పార్లర్లకు, మేనియాలకు పరుగులు పెడుతున్నారు. స్మార్ట్ లుక్‌తో ఉండాలని ఉవ్విళ్లూరుతున్నారు. ఆయా మేనియా, పార్లర్లలో హెయిర్ స్టైల్ నుంచి కాలి గోర్ల వరకు ఆధునిక పరికరాలతో మెరుగులు దిద్దుతున్నారు. ముఖంపై మొటిమలు, చాతిపై వెంట్రుకలు, పులిపిర్లు తొలగించడం పాటు ప్రత్యేక లుక్ తెచ్చేందుకు శిక్షణ పొందిన నిర్వాహకులతో పార్లర్లను నడిపిస్తున్నారు. వివాహాది, శుభకార్యాలకు వధూవరులను తీర్చిదిద్దడం.. పేస్ బ్లీచింగ్, బ్లాకెట్ బ్లీచింగ్, ఫ్రూట్ ఫేషియల్స్, టోటల్‌బాడీ ప్యాకేజీ, స్టీంబాత్, చర్మ సౌందర్యాలలో ట్రీట్‌మెంట్ ఇస్తున్నారు. పలు వర్ణాల కేశాలంకరణ కోసం (అమ్మోనియా ఫ్రీ) ఇంపోర్టెడ్ మెటీరియల్‌ను దిగుమతి చేసుకుని పార్లర్లు, సెలూన్లను నిర్వహిస్తున్నారు

మేము సైతం...

యువతులకు ఏమాత్రం తగ్గకుండా యువకులు కూడా తమ ముఖారవిందాన్ని పెంచుకుంటున్నారు. మేము సైతం అంటూ న్యూ లుక్ కోసం పరితపిస్తూ పార్లర్లకు క్యూ కడుతున్నారు. హెయిర్ స్టైల్ నుంచి డ్రెస్సింగ్ వరకు ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు. కాళ్లకు వేసుకునే షూ దగ్గరనుంచి టై, బెల్ట్‌ల ఎంపికలో జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మేనియాలకు తరచుగా వెళ్తూ మహిళల్లా పేస్ బ్లీచింగ్, ఫేషియల్స్, టోటల్‌బాడీ ప్యాకేజీ, స్టీంబాత్, బాడీ పాలిషింగ్ తదితర చర్మ సౌందర్యాలపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు.

జుట్టుతోనే అందం, ఆకర్షణ..



మహిళలకైనా, పురుషులకైనా కేశాలంకరణతోనే అందం వస్తుంది. జుట్టును ముఖానికి తగ్గట్టుగా సరిచేసుకుంటే ప్రత్యేక ఆకర్షణ వస్తుంది. వివాహమనేది జీవితంలో ప్రధాన ఘట్టం. అందుకే వధూవరులను ముస్తాబు చేయడానికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తాను. హెయిర్‌స్టైల్స్, మేకప్‌లలో ఢిల్లీ, కలకత్తా నగరాల్లో ప్రత్యేక తర్ఫీదు పొందా.

- సీత, బ్రైడల్ మేకప్ స్పెషలిస్ట్

సినీ హీరోలకు మేకప్ చేశాను..



దశాబ్దంన్నర కాలం నుంచి మేకప్‌వర్క్‌లో పనిచేస్తున్నా. జూనియర్ ఎన్టీఆర్, తరుణ్ వంటి హీరోలతో పాటు పలువురు హీరోయిన్లకు, సహాయ నటులకు హెయిర్ డిజైనర్‌గా. మేకప్‌మన్‌గా పనిచేశా. గతకాలంతో పోలిస్తే ప్రస్తుతం అందరికీ అందంపై శ్రద్ధ పెరిగింది. జుట్టు నుంచి గోర్ల వరకు ప్రత్యేక ఆసక్తిని కనబరుస్తూ మెయింటెయిన్ చేస్తున్నారు. వారి ఆసక్తికి తగినట్లుగా ఎప్పటికప్పుడు ప్రత్యేక శిక్షణ తీసుకుంటున్నా.

- సుబ్బు, హెయిర్ డ్రెస్సర్

క్రీడా సామగ్రి కొనుగోలుకు

రూ.2 లక్షలు

- డీఎస్‌డీఓ మక్బూల్ అహ్మద్

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ



ఆంధ్రజ్యోతి : క్రీడా ప్రాధికారిక సంస్థలో ఏ పథకాలు నడుస్తున్నాయి?

డీఎస్‌డీఓ : క్రీడా ప్రాధికారిక సంస్థలో ప్రస్తుతం స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశ ఎంపిక పోటీలు నడుస్తున్నాయి. ఈ పోటీలకు భారీ స్థాయిలో స్పందన ఉంది. జిల్లా స్థాయిలో నిర్వహించిన పోటీలకు 300 మంది బాలబాలికలు హాజర య్యారు. వారిలో 20 మంది బాలురు, 20 మంది బాలికలు మాత్రమే ఎంపికయ్యారు. ఖేల్ ఇండియా, సివిల్ సర్వీసెస్ పోటీలకు సంబంధించిన షెడ్యూల్ ఇంకా రావాల్సి ఉంది.

ఆంధ్రజ్యోతి : స్పోర్ట్స్ స్కూల్స్ ఎక్కడెక్కడ ఉన్నాయి. ఎన్ని సీట్లు ఉన్నాయి?

డీఎస్‌డీఓ : రాష్ట్రంలో ఆదిలాబాద్, కరీంనగర్, రంగారెడ్డి, హకీంపేట జిల్లాల్లో స్పోర్ట్స్ స్కూల్స్ ఉన్నాయి. ఈ స్కూళ్లలో 120 సీట్లు ఉన్నాయి. అందులో ప్రతి స్కూల్‌లో 20 మంది బాలికలు, 20 బాలురు సీట్లు ఉన్నాయి. రాష్ట్ర స్థాయిలో ఈ నెల 9, 10 తేదీల్లో హకీంపేటలో ఎంపిక పోటీలు జరగనున్నాయి. జిల్లా నుంచి ఎంపికైన 20 మంది బాలురు, 20 మంది బాలికలను ఈ నెల 8వ తేదీన పోటీలకు పంపనున్నాం.

ఆంధ్రజ్యోతి: స్పోర్ట్స్ స్కూల్‌లో ఎంపికైన బాల బాలికలకు ఏమందిస్తారు?

డీఎస్‌డీఓ : స్పోర్ట్స్ స్కూల్‌లో 4వ తరగతిలో ప్రవేశం పొందిన బాల బాలికలకు ఆసక్తి ఉన్న ఆటలపై తర్ఫీదు ఇస్తూ ప్రత్యేకంగా విద్యాబోధన, వసతి, పౌష్టికాహారం, ప్రత్యేకమైన శ్రద్ధ వంటివి కల్పిస్తాం.

ఆంధ్రజ్యోతి : వీటి నిర్వహణకు నిధులు విడుదలయ్యాయా?

డీఎస్‌డీఓ : క్రీడా సామగ్రిని కొనుగోలు చేసేందుకు ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం రూ.2 లక్షలు మంజూరు చేసింది. అవసరాన్ని బట్టి క్రీడాసామగ్రి కొనుగోలు చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి : దేవరకొండ స్టేడియం పరిస్థితి ఏమిటి?

డీఎస్‌డీఓ : దేవరకొండలో రూ.2 కోట్ల 65 లక్షలతో గ్రీన్ ఫీల్డ్ స్టేడియాన్ని నిర్మించేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్మాణ పనులు జరగనున్నాయి. త్వరలో నిర్మాణ పనులు మొదలు పెట్టనున్నారు.

-నల్లగొండ స్పోర్ట్స్




ఐదు దశాబ్దాల చరిత్ర కలిగిన శివాలయం



మిర్యాలగూడ టౌన్: మిర్యాలగూడ పట్టణ నడిబొడ్డున ఉన్న భ్రమరాంబ సమేత మల్లికార్జున ఆలయం భక్తుల కోరినకోర్కెలు తీర్చే ఆలయంగా ప్రసిద్ధి చెందింది. ఐదు దశాబ్దాల క్రితం నిర్మించిన ఈ దేవాలయం సకల సౌకర్యాలతో దినదినాభివృద్ధి చెందుతోంది. ప్రతి సోమవారం శివుడికి పూజలు చేసేందుకు భక్తులు వందలాదిగా తరలివస్తారు. శివలింగంపై వెండితో తయారు చేసిన మల్లికార్జునస్వామి ప్రతిమను ఈ దేవాలయంలో ప్రతిష్ఠించారు. ప్రతి ఏటా కార్తీకపౌర్ణమి సందర్భంగా నిత్యం వేలాది మంది భక్తులు పరిసర గ్రామాల నుంచి వస్తుంటారు.

భక్తుల కోర్కెలు తీర్చే పరమ శివుడు



సత్యనారాయణవ్రతాలు, శివరాత్రి ఉత్సవాలను ప్రతి ఏటా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నాం. ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు, నవగ్రహపూజలతో పాటు ఉగాది సందర్భంగా పంచాంగశ్రావణ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తాం.

-ఉమామహేశ్వరరావు, ఆలయ పూజారి

సమస్యల వలయంలో సర్కారు వైద్యులు



మిర్యాలగూడ టౌన్: రాష్ట్రమేర్పడి సంవత్సరాలు గడుస్తున్నా వైద్యుల విభజన జరగకపోవడంతో బదిలీలు, పదోన్నతులు లేకపోవడంతో సర్కారు వైద్యులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అందరికీ వైద్యసేవలందించే తమకే హెల్త్‌కార్డులు అందించలేదని చెబుతున్నారు. మారిన విధానాలతో డీసీహెచ్‌ఎస్ పోస్టును రద్దు చేయడం సరికాదని అంటున్నారు. జిల్లాకు డీఎంహెచ్‌వో ఉంటే చాలని భావిస్తున్న ప్రభుత్వం వైద్యులను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్యలను పరిష్కరించడంతో పాటు సేవలను బలోపేతం చేస్తే సర్కారు దవాఖానల్లో మెరుగైన వైద్యం అందించవచ్చని చెబుతున్నారు. పదో పీఆర్సీ ఏరియర్స్, యూజీసీ స్కేల్, ఇతర అలవెన్సులు కల్పించాలని కోరుతున్నారు.

పదో పీఆర్సీ అమలు చేయాలి



ప్రభుత్వ ఆస్పత్రుల్లో నాణ్యమైన మందుల సరఫరాకు అవసరమైన నిధులను ప్రభుత్వం కేటాయించాలి. జిల్లా స్థాయి ఆస్పత్రుల్లో డైరెక్టర్లను నియమించాలన్న ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలి. పదో పీఆర్సీలో ఉన్న ఏరియర్స్‌ను వెంటనే విడుదల చేసి, యూజీసీ స్కేల్, అలవెన్సులు కల్పించాలి.

- డాక్టర్ రమేష్‌కుమార్, ప్రభుత్వవైద్యుడు

హత్య కేసులో ఇద్దరి అరెస్టు, రిమాండ్

నకిరేకల్ : వివాహేతర సంబంధం పెట్టుకుని ప్రియుడితో కలిసి మామను హత్య చేసిన సంఘటన మూడు రోజుల తర్వాత వెలుగులోకి వచ్చింది. నకిరేకల్ సీఐ సుబ్బరామిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని పాలెం గ్రామానికి చెందిన బొబ్బలి పద్మ తన ప్రియుడు ఆవుల వేణుతో ఈ నెల 3వ తేదీన ఇంట్లో మధ్నాహ్నం కలిసి ఉండడాన్ని ఆమె మామ బొబ్బలి భిక్షమయ్య(65) చూశాడు. దాంతో విషయాన్ని కుమారుడు బొబ్బలి లింగయ్యకు చెబుతానని అనడంతో కోడలు పద్మ, ఆమె ప్రియుడు వేణు కలిసి భిక్షమయ్యను కొట్టి ముఖంపై ఊపిరాడకుండా దిండుని వేసి హత్య చేశారు. అనంతరం ఎవరికీ తెలియకుండా పద్మ ఆమె భర్త లింగయ్యకు ఫోన్ చేసి నీతండ్రి ఇంట్లోనే అనుకోకుండా చనిపోయాడని చెప్పింది. 4వ తేది ఉదయం లింగయ్య తండ్రి ఒంటిపై ఉన్న గాయాలను చూసి అనుమానంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ కేసులో సీఐ మూడు రోజులుగా దర్యాప్తు చేయటంతో పద్మ, ఆమె ప్రియుడు వేణు కలిసి భిక్షమయ్యను హత్య చేసినట్లు విచారణలో వెల్లడైనట్లు సీఐ తెలిపారు. పద్మ, వేణుపై కేసు నమోదు చేశామని, అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు సీఐ తెలిపారు.

చికిత్స పొందుతూ ఆర్టీసీ డ్రైవర్ మృతి

కట్టంగూర్ : మండలంలోని అయిటిపాముల గ్రామ శివారులో 65వ నంబర్ జాతీయ రహదారిపై మంగళవారం తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆర్టీసీ డ్రైవర్ మృతి చెందాడు. ఎస్ఐ రంజిత్ తెలిపిన వివరాల ప్రకారం... కృష్ణా జిల్లా గవర్నర్‌పేట డిపోకు చెందిన ఏపీ29జడ్2804 నంబర్ గల ఆర్టీసీ బస్సు ప్రయాణికులతో హైదరాబాద్ నుంచి విజయవాడకు వెళ్తుండగా, అయిటిపాముల శివారులో రహదారిపై ఆగిఉన్న కంటెయినర్ లారీని వెనక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలైన ఆర్టీసీ డ్రైవర్ కోడూరు వెంకటకృష ప్రసాద్(53)ను చికిత్స నిమిత్తం కామినేని ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. మరికొంతమంది ప్రయాణీకులకు స్వల్ప గాయాలైనట్లు ఆయన తెలిపారు.

నిరంకుశ పాలనను అంతమొందించాలి

● ఏఐసీసీ ఎస్సీ సెల్ కన్వీనర్ డాక్టర్ ప్రసాద్ ● రిజర్వ్‌డ్ సెగ్మెంట్ల కాంగ్రెస్ సమావేశంలో ఘర్షణ ● పలువురికి గాయాలు



సమావేశంలో మాట్లాడుతున్నరవి, గాయపడిన వెంకటరమణ, జగన్‌లాల్‌నాయక్

భువనగిరి రూరల్: రాష్ట్రంలో నిరంకుశ పాలన రాజ్యమేలుతోందని.. ప్రజలు సరైన సమయంలో టీఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని ఏఐసీసీ ఎస్సీ సెల్ కన్వీనర్ డాక్టర్ ప్రసాద్, టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లు రవి అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ రిజర్వ్‌డ్ అయిన నకిరేకల్, తుంగతుర్తి, దేవరకొండ నియోజకవర్గాలకు చెందిన ముఖ్య కార్యకర్తల సమావేశం మంగళ వారం భువనగిరి శివారులోని ఓ హోటల్‌లో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐసీసీ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ సారథ్యంలో 2019 ఎన్నికల్లో కేంద్రం, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. రాష్ట్రంలో కుటుంబ పాలన కొనసాగిస్తూ సీఎం కేసీఆర్‌నిజాం నిరంకుశ పాలనను మరిపిస్తున్నారన్నారు. ధర్నా చౌక్ ఎత్తివే త, నేరెళ్లలో దళితులు, బీసీలపై దాడులే నిదర్శ నమన్నారు. అదేవిధంగా ప్రజాస్వామ్య పద్ధతి లో మెడికల్ కళాశాల ఏర్పాటు కోసం కరీంనగ ర్‌లో మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ చేస్తున్న దీక్షను భగ్నం చేయడం అప్రజాస్వా మికమన్నారు. రాష్ట్రంలో కొనసాగుతున్న అరాచక పాలనను అంతమొందించేందుకు కార్య కర్తలు ఐక్యంగా పనిచేసి ప్రజలను చైతన్యం చేయాలని కోరారు. సమావేశంలో ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు అరపల్లి మోహన్, డీసీసీ అధ్యక్షుడు బూడిద భిక్షమయ్య గౌడ్, ఎస్టీ సెల్ కన్వీనర్ జగన్‌లాల్ నాయక్, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, అద్దంకి దయాకర్, గుడి పాటి నర్సయ్య, గుంజ వెంకటనారాయణ, ఎడమ బాలకృష్ణ, పోత్నక్ ప్రమోద్ కుమార్, రావుల రాజు, గుంజ రేణుక, ఎంపీపీ బబ్బూరి రవీంద్రనాథ్‌గౌడ్, వెంకటస్వామి పాల్గొన్నారు.

ఇరువర్గాల ఘర్షణ

జిల్లా కేంద్రంలో మంగళవారం జరిగిన కాంగ్రెస్ పార్టీ రిజర్వ్‌డ్ నియోజకవర్గాల ముఖ్యుల సమావేశంలో దేవరకొండ నియోజకవర్గ నాయకుల మధ్య ఘర్షణ జరిగి ముగ్గురు గాయపడ్డారు. దేవరకొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి, ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు జగన్‌లాల్ నాయక్, అదే నియోజకవర్గానికి చెందిన మాజీ జడ్పీటీసీ భర్త, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుంజ వెంకటనారాయణ మధ్య జరిగిన ఘర్షణలో వారి ఇద్దరితో పాటు నచ్చజెప్పడానికి వెళ్లిన ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఆరెపల్లి మోహన్ స్వల్పంగా గాయపడ్డారు. అయితే ఈ సమావేశ వేదికపైకి దేవరకొండకు చెందిన మాజీ జడ్పీటీసీ భర్త, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుంజ వెంకటనారాయణను పిలవలేదు. దీంతో ఆగ్రహించిన ఆయన వేదిక మీద ఆసీనుడైన దేవరకొండ నియోజకవర్గ ఇన్‌చార్జి, ఎస్టీసెల్ రాష్ట్ర అధ్యక్షుడు జగన్‌లాల్ నాయక్‌పైకి తన చేతిలోని నీళ్లబాటిల్‌ను విసిరికొట్టాడు.

దీంతో ఆయన తలకు గాయమైంది. వెంటనే వేదిక మీదగల జగన్‌లాల్ నాయక్ వేదిక కింద కూర్చున్న గుంజ వెంకటనారాయణపైకి తన చేతిలోని టీకప్పును విసిరి కొట్టగా అది తలకు తగిలి రక్తస్రావమైంది. దీంతో ఒకేసారి ఇరువర్గాలకు చెందిన కార్యకర్తలు పరస్పరం ఘర్షణ పడ్డారు. వేదిక మీదనున్న ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఆరెపల్లి మోహన్ ఇరువర్గాలకు సర్దిచెప్పడానికి వెళ్లగా.. ఆయనకు కూడా స్వల్పంగా గాయాలు తగిలాయి. అనంతరం గాయపడ్డవారిని ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స జరిపించారు.

సమావేశానికి హాజరైన మల్లు రవి, భిక్షమయ్య గౌడ్ తదితరులు ఇరువర్గాలతో సమావేశమై రాజీ కుదిర్చారు. సముద్రం వంటి కాంగ్రెస్ పార్టీలో ఇటువంటి సంఘటనలు మామూలేనని, కుటుంబ సభ్యుల మధ్య గొడవలు.. అవే సర్దుకుపోతాయని టీపీసీసీ అధ్యక్షుడు మల్లు రవి వ్యాఖ్యానించారు.

భూవివాదంలో ఉద్రిక్తత...

● ఒకరిపై దాడి

వేములపల్లి: వేములపల్లి గ్రామపంచాయతి పరిధిలోని బుగ్గబాయిగూడెంలోని సర్వే నెంబర్ 621లోని నివాసయోగ్యమైనటువంటి భూవివాదం మంగళవారం తీవ్ర ఉద్రిక్తకు దారి తీసింది. శాంతి భద్రతల రిత్యా అప్రమత్తమైన పోలీసులు ఇరువర్గాలను అదుపులోకి తీసుకున్నారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... బుగ్గబాయిగూడెంకు చెందిన సోమారపు వెంకన్న అదే గ్రామానికి చెందిన పుట్టా గురువయ్య, మాడ్గులపల్లి మండలం గుర్రప్పగూడెంకు చెందిన గుండా వెంకన్నలకు బాకీ పడడంతో సోమారపు వెంకన్నకు చెందిన భూమి సర్వే నెంబరు 621లోగల 1200 గజాల ఇంటి జాగ విషయంలో ఇరువురు ఘర్షన పడి కోర్టును ఆశ్రయించారు. దీంతో కోర్టు గుండా వెంకన్నకు ప్రొటెక్షన్ ఇవ్వాలని ఆదేశించడంతో గుండా వెంకన్నకు ప్రొటెక్షన్ నిమిత్తం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకోవడం జరిగిందన్నారు. అప్పటికే పుట్టా గురువయ్య అదే ఇంట్లో కొంత కాలంగా నివాసముండడంతో అతడి సామాగ్రిని గుండా వెంకన్న బయటకు తీసే ప్రయత్నం చేయడంతో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇదే ఇంట్లో మరొక షెట్టర్‌లో త్రిపురారం మండలం పెద్దదేవుల పల్లి గ్రామానికి చెందిన బూరాన్ వెల్డింగ్ షాపు పెట్టుకుని అద్దె చెల్లిస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. షాపులోని వెల్డింగ్ సామాగ్రిని తొలగిస్తున్న క్రమంలో తీవ్ర ఘర్షణ చోటు చేసుకుంది. ఇదే క్రమంలో బురాన్‌పై దాడికి పాల్పడ్డారు. ఈ విషయమై మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ శ్రీకాంత్ విచారించగా తాను బతుకు తెరువు కోసం ఈ గ్రామానికి వచ్చానని అకారణంగా తనపై దాడి చేసి గాయపరచారని బురాన్ పోలీసులకు తెలిపారు. అనంతరం అదే ఇంట్లో నివాసముంటున్న పట్ట గురువయ్య వద్దకు వెళ్లి వివరాలు కోరగా గత రెండేళ్లుగా ఇదే ఇంట్లో నివాసముంటున్నానని ప్రొటెక్షన్ పేరిట గుండా వెంకన్న తమపై దౌర్జన్యానికి పాల్పడుతూ భయాందోళనకు గురిచేస్తున్నాడని ఎస్ఐకి వివరించారు. ఇది ఇలా ఉండగా గుండా వెంకన్న సొంత సామాగ్రితో అదే ఇంట్లో దింపడంతో పాటు ఇంటికి గడప ఏర్పాటు చేసుకునేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో మళ్లీ తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. దీంతో అప్రమత్తమైన ఎస్ఐ శ్రీకాంత్ మాడ్గులపల్లి ఎస్ఐ సురేష్ గౌడ్ అధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇరువురిని అదుపులోకి తీసుకొని స్టేషనుకు తరలించారు. బందోబస్తులో ఏఎస్ఐలు నారాయణ రావు, బుచ్చి రాములు, హెడ్ కానిస్టేబుల్ జాఫర్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



భారీగా మోహరించిన పోలీసులు



బాధితులను విచారిస్తున్న పోలీసులు

రోడ్డు ప్రమాదంలో ఆలయ ఉద్యోగి మృతి

యాదాద్రి టౌన్: రోడ్డు ప్రమాదంలో దే వస్థాన ఎలక్ట్రీషియన్ మృతి చెందిన సంఘటన యాదాద్రి రెండవ ఘాట్‌రోడ్‌లో మంగళవారం జరిగింది. 108 సిబ్బంది, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. యాదాద్రి దేవస్థానంలో ఎలక్ట్రీషియన్‌గా విధులు నిర్వహిస్తున్న వడ్త్యా హన్మంతు(45) రెండవ ఘాట్ రోడ్‌లో కొండపైకి విధులు నిర్వహించేందుకు వెళుతుండగా కొండ కిందికి వస్తున్నఏపి 29 జెడ్- 978 నెంబరు గల ఆర్టీసి బస్సు ఘాట్‌రోడ్‌లో ఢీకొట్టింది. దీంతో తీవ్రగాయాల పాలై అక్కడికక్కడే మృ తి చెందాడు. మృత దేహాన్ని 108 వాహనంలో పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలించారు. మృతుడు దేవస్థానంలో 22 సంవత్సరాలుగా ఎలక్ట్రీషన్‌గా విదులు నిర్వహిస్తున్నాడు. మృతుడికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. కాగా, భువనగిరి ఏరియా ఆసుపత్రిలో దేవస్థాన ఈవో గీతారెడ్డి, ఇంజనీర్లు ఊడెపు రామారావు, మహిపాల్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, ఏఈవో చంద్రశేఖర్, పర్యవేక్షకులు డి.సురేందర్ సందర్శించి మృ తుడి కుటుంబసభ్యులను పరామర్శించారు.



హన్మంతు మృతదేహం

ఇసుక ట్రాక్టర్ పట్టివేత



పట్టుబడిన ఇసుక ట్రాక్టర్

కనగల్: మండలంలోని దోరెపల్లి స్టేజి వద్ద మంగ ళవారం ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని పీడీపీపీ చట్టం కింద కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నర్సింహులు తెలిపారు. ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

మన ఇంటి మహాలక్ష్మి వేడుకలు

మర్రిగూడ : ఆడపిల్లలే మన ఇంటికి లక్ష్మి, ఆడ పిల్లలను రక్షిద్దాం..చదివిద్దాం అనే నినాదంతో మంగళవారం రక్షా బంధన్ వేడుకల సందర్భంగా మండలంలోని అంతంపేట గ్రామ పంచాయతీ పరిధిలోని అజనా తండాలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సూఫర్‌వైజర్ సత్తెమ్మ, వార్డుమెంబర్ హనుమంతు మాట్లాడుతూ తల్లిదండ్రులు ఆడ పిల్లలను సంరక్షించే బాధ్యత ఉంటుంద న్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

వరుణుడికోసం రైతన్న ఎదురుచూపు



పత్తి చెట్టుకు నీరు పోస్తున్న రైతులు

మర్రిగూడ : ఖరీఫ్ ప్రారంభమై రెండు నెలలు కావస్తున్నా.. చినుకు జాడలేదు. ముందుగా మురిపించిన వరుణుడు ఇప్పుడు ముఖం చాటేయడంతో వర్షాలతో పచ్చగా ఉండాల్సిన పొలాలు నీరులేక, దీనికితోడు ఎండ తీవ్రతతో పండుటాకుల వలే ఉండిపోతున్నాయి. మండలంలో గత సంవత్సరం 12వేల600 హెక్టార్ల పత్తి సాగు చేశారు. ఈ ఏడాది జూన్‌లో ముందస్తుగా వర్షాలు కురవడం వల్ల అన్నదాతలు పత్తిసాగుపై మొగ్గుచూపి 14వేల610 హెక్టార్ల వరకు పత్తి సాగు చేపట్టారు. జూన్‌లో కేవలం 8 సె.మీ. మాత్రమే వర్షపాతం నమోదు కావడంతో వర్షాలు కురుస్తాయన్న నమ్మకంతో అనధాతలు ఈసారి ఎక్కువశాతం పత్తిసాగుపై మొగ్గుచూపారు. శ్రావణమాసం వచ్చిందంటే క్షణం తీరిక లేకుండ ఉండాల్సిన అన్నధాతలు వర్షంలేక పోవడం వల్ల ధీనంగా మేఘంకోసం ఎదురుచూస్తున్నారు. ముందస్తుగా చాలమంది రైతన్నలు భూములు సాగు చేసుకుని ప్రారంభంలో కురిసిన వర్షాలకు మెట్ట పొలాలలో పత్తి, జొన్న, కంది, ఆముధం, ఇతర పంటలు సాగుచేసుకున్నారు. వర్షాలు ముఖం చాటేయడంతో వర్షాలులేక ఎండ తీవ్రతకు పంటలు నేలకు వాలుతున్నాయి. వరుణుడు కరుణిస్తే తప్పా పంటలు దక్కని రైతన్నలు ఆశగా ఆకాశంవైపు వరుణుడు కోసం ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే భూగర్భ జలాలు అడుగంటిపోవడం వల్ల బోరు, బావుల్లో సైతం నీరు లేకపోవడంతో రైతులు పత్తిచేలకు ఇంటి నుంచి నీరు తెచ్చి మొక్కలకు పోసే పరిస్థితి ఏర్పడింది. పరిస్థితి ఇలాగే ఉంటే వలసబాట తప్పదని రైతులు పేర్కొంటున్నారు.



పత్తి చేను

నాలుగు ఎకరాలు సాగుచేశా



నాకు ఉన్న మూడు ఎకరాలతోపాటు మరో ఎకరంన్నర కౌలుకు తీసుకుని పత్తి సాగు చేశాను. ముందస్తుగా వర్షాలు పడడంతో ఆనందం కలిగినప్పటికీ పత్తిచేను పూత మీదిగా రావడంతో నీరు లేక వాడిపోతుంది. రూ.80 వేలు అప్పులు చేసి పత్తిపంట సాగు చేశాను.

- దోమల జంగయ్య, భీమనపల్లి

వర్షాలు లేక ఎండిపోతోంది



నాకు ఉన్న నాలుగు ఎకరాలు దున్ని పత్తిచేను వేశాను. ఇప్పటి వరకు రూ.60వేల వరకు పెట్టుబ డులు పెట్టాను. వర్షాలులేక పత్తి నెలకు వరుగుతుంది. దీంతో అప్పులు తీర్చేమార్గం లేదు.

- ఐతురాజు హనుమంతు, భీమనపల్లి

పైప్‌లైన్ ధ్వంసం కావడంతో ప్రజల ఆందోళన

మర్రిగూడ : మిషన్ భగీరథ కార్యక్రమంలో భాగంగా మండలంలోని చౌరస్తా వద్ద గుంతలు తీస్తుండగా పైప్‌లైన్‌లు పగలడంతో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే గుంతలు తీయడం వల్ల మెయిన్ పైప్‌లైన్లు పగిలి నీరు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ప్రజలు పలు ఇబ్బందులకు గురవుతున్నారని ఎంపీటీసీ మారేగోని వెంకటయ్య ఆవేదన వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ ద్వారా చేపడుతున్న పనుల్లో పైప్‌లైన్లు పగిలిపోవడం వల్ల వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరారు.

మొక్కలునాటి పర్యావరణాన్ని కాపాడాలి

మర్రిగూడ : మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని భీమనపల్లి సర్పంచ్ మునగాల అంతిరెడ్డి అన్నారు. మంగళవారం భీమనపల్లి గ్రామంలోని స్మశానవాటికలో రెండు వేల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సామాజిక సేవాతో మొక్కలు నాటడం వల్ల వర్షాలు బాగా కురుస్తాయని, కరువు, కాటకాలు సంభవించకుండా ఉంటాయన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని కాపాడాలని కోరారు. వీరి వెంట అచ్చిని బీరప్ప, తిరుమల్‌రెడ్డి, శోభ, పక్రుద్దిన్, చాంద్‌పాష, వెంకన్న, మహిముద్ పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న దృశ్యం

ప్రతి గ్రామంలో కమలం జెండా ఎగరాలి

● గంగిడి మనోహర్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



సమావేశంలో మాట్లాడుతున్న మనోహర్‌రెడ్డి

చండూరు : వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్నిగ్రామాల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించి.. ప్రతి గ్రామంలో కమలం జెండాను ఎగర వేసేందుకు కృషిచేయాలని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ గంగిడి మనోహర్‌రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆయన మంగళవారం భరత్‌చంద్రా గార్డెన్‌లో నిర్వహించిన చండూరు మండల బూత్‌కమిటీ సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి సభ్యుడు తన పరిధిలోని ప్రజలకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను వివరించాలని సూచించారు. సీఎం కేసీఆర్ ఆచరణ సాధ్యంకాని హామీలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడని, కేవలం గారడి మాటలతో పబ్బం గడుపుతున్నాడు తప్ప ప్రజలకు చేస్తుంది ఏమీలేదన్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు రావిరాల శ్రీనివాసులు అధ్యక్షత జరిగిన సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి యాస అమరేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు కోమటి వీరేశం, మంచుకొండ రామూర్తి, బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి సోమ నర్సింహ, మండల కో ఆప్షెన్ మెంబర్ షేక్ రషీద్, మండల ప్రధాన కార్య దర్శి అన్నెపర్తి యాదగిరి, నకిరేకంటి లింగస్వామిగౌడ్, చెరుకు లింగయ్య, సముద్రాల వెంకన్న, తదకమళ్ల శ్రీధర్‌తోపాటు పలువురు ముఖ్యనేతలు, బూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

'రైతులకు రుణాలు అందజేయాలి'

చండూరు : రైతులకు వెంటనే రుణాలు అందజేయాలి. సిబ్బంది కొరత కారణంగా రైతులకు రుణాలు ఇవ్వకుండా ఎస్‌బీఐ సిబ్బంది చేతులెత్తేయడం సరికాదని రైతుసంఘం నియోజకవర్గ కన్వీనర్ మందడి నర్సింహారెడ్డి అన్నారు. మంగళవారం చండూరు మాదగోని నర్సింహభవన్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చండూరు ఎస్‌బీఐలో ఫీల్డ్ ఆఫీసర్ లేకపోవడం వల్ల ఒక్క ఖాతాను తెరిచేందుకు 3గంటల సమయం పడుతుందన్న కారణంగా రైతులకు పంట రుణాలను ఇవ్వడం లేదన్నారు. ఖరీఫ్ సీజన్ పూర్తికావస్తున్నా నేటికీ రుణాలు అందక రైతాంగం తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. దీనిపైన కలెక్టర్ చొరవ చూపి వెంటనే ఫీల్డ్ అసిస్టెంటును నియమించి రైతాంగానికి వెంటనే రుణాలు అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. లేకపోతే సీపీఐ, రైతుసంఘం నేతృత్వంలో పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

మండల సమస్యలపై నిర్లక్ష్యం తగదు

చండూరు : మండల సమస్యలపై ప్రజాప్రతినిధులకు ఇంత అలుసా అని టీడీపీ జిల్లా అదికార ప్రతినిధి కావలి ఆంజనేయులు అన్నారు. మంగళవారం చండూరులో విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఇటీవల మండల సర్వసభ్య సమావేశానికి రెండుమార్లు ఎజెండాలు పంపించినా కోరం లేక వాయిదా వేయడం విడ్డూరంగా ఉందన్నారు. మండలంలో ఇప్పుడు గత 5నెలలుగా కృష్ణానీరు రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి కట్ట బిక్షం, బొమ్మరబోయిన సైదులు పాల్గొన్నారు.

ఉద్యమ ద్రోహం తగదు

చండూరు : కాంట్రాక్టుల కోసం కొందరు ప్రజాప్రతినిధులు గట్టుప్పల మండల ఏర్పాటు కోసం చేస్తున్న ఉద్యమానికి ద్రోహం చేస్తున్నారని మండల సాధన కమిటీ సభ్యుడు పెదగాని రాములు, లడే సత్తయ్య అన్నారు. మంగళవారం నిర్వహించిన 302వ రోజు దీక్షా శిబిరంలో వారు మాట్లాడారు. గట్టుప్పలకు చెందిన కొందరు ప్రజాప్రతినిధులు మండల సమస్యలను పూర్తిగా విస్మరించారని, కేవలం తమ సొంత ప్రయోజనం కోసమే పని చేస్తున్నారని వారు ఆరోపించారు. కాంట్రాక్టులు చేస్తు లబాలను ఆర్జిస్తున్నారు తప్ప గ్రామాభివృద్ధికి ఏ మాత్రం కృషి చేయడం లేదని ఆరోపించారు. కార్యక్రమంలో సర్పంచ్ నామని జగన్నాథం, మండల సాధన కమిటీ కన్వీనర్ ఇడెం కైలాసం, నాయకులు మోదుగు బాల్‌రెడ్డి, బీమగాని మల్లేశం, బీపీఎల్‌గౌడ్, చేపూరి దేవయ్య, రమేష్ నేత, ధర్మా నాయక్, హన్మంతు, భిక్షం, శివ తదితరులు పాల్గొన్నారు.

భూ నిర్వాసితుల నిరాహార దీక్ష



ఆమరణ నిరాహార దీక్షకు దిగిన భూ నిర్వాసితులు

నాంపల్లి : డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా కిష్టరాయిన్‌పల్లి ప్రాజెక్టులో భూములు కోల్పోతున్న నిర్వాసితులు మంగళవారం ప్రాజెక్టు వద్ద ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. ముంపునకు గురవుతున్న పట్టా భూములతోపాటు పీవోటీ (ప్రొహిబిషన్ ఆఫ్ ట్రాన్స్‌ఫర్) భూములకు సైతం పరిహారం చెల్లిస్తామన్న అధికారులు ఏడాది గడుస్తున్నా.. పరిహారం అందించడంలేదని ఆందోళనకు దిగారు. ఈ మేరకు సోమవారం నుంచే ప్రాజెక్టు పనులను నిలిపివేశారు. మంగళవారం మధ్యాహ్నంనుంచి భూ నిర్వాసితులు చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు బీజేపీ నాయకుల మద్దతు తెలిపారు. పీవోటీ భూములకు పూర్తిస్థాయిలో నష్ట పరిహారం చెల్లించి, నిర్వాసితులకు పునరావాసం కల్పించిన తర్వాతే పనులు చేపట్టాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ విషయంపై స్పందించిన దేవరకొండ ఆర్డీవో లింగ్యానాయక్, డీఎస్పీ రవికుమార్ దీక్షా శిబిరాన్ని సందర్శించారు. నిర్వాసితులతో మాట్లాడి పీవోటీ చట్టం ప్రకారం భూ బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో నిర్వాసితులు దీక్షను విరమించారు.

విద్యార్థులకు బ్యాగ్‌ల పంపిణీ



మర్రిగూడ : మండల కేంద్రంలోని యూత్ ఫర్ సేవా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధుల ఆధ్వర్యంలో మంగళవారం మోడల్‌స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ప్రతిభను కనబర్చిన విద్యార్థులకు ఆ సంస్థ బ్యాగులు, కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి ఆంజనేయులు మాట్లాడుతూ చదువు, పర్యావరణ, అంగ వైకల్యం కలిగిన పలు అంశాలపై విద్యార్థులకు అవగాహణ కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అభిలాష్, ప్రధానో పాధ్యాయులు బిక్షం, యూత్ ఫర్ సేవా యువత గోవర్ధన్‌రెడ్డి, చిలు వేరు రమేష్, సతీష్, సుదీర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

గేదెలు మేసేది రోడ్డుమీదేనా..?



ఎదురు ప్రయాణం..



చల్లనీటితో సేద తీరుతూ..



గొర్లకాసే పసివాడు..



వరాలపై గడ్డి కోస్తూ...



అద్దంకి-నార్కట్‌పల్లి రోడ్డుపై గేదెలు.. ప్రమాదమని తెలిసినా కొందరి రాంగ్‌రూట్ ప్రయాణం.. వరాలపై గడ్డికోస్తూ.. అలిసిపోయి నీటితో ముఖం కడుక్కుటున్న రైతు.. పాలమూరు పిల్లగాళ్లు బడికి దూరమై గొర్రెల కాపారులుగా..

పిచ్చిరెడ్డి సేవలు మరువలేనివి

నల్లగొండ రూరల్: బండా పిచ్చిరెడ్డి చందనపల్లి గ్రామానికి చేసిన సేవలు మరువలేనివని ఎంపీ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం చందనపల్లి గ్రామంలో జరిగిన బండా పిచ్చిరెడ్డి సంతాప సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామ రైతుగా ఉంటూ గ్రామాభివృద్ధికి ఎంతో పాటుపడిన మహనీయుడని కొనియాడారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాలడుగు లక్ష్మి శైలజ భిక్షం, బుర్రి శ్రీనివాస్ రెడ్డి, గుమ్ముల మోహన్ రెడ్డి, వంగూరి లక్ష్మయ్య, లింగస్వామి, పిచ్చిరెడ్డి కుమారులు, బండా మాధవ రెడ్డి, బండా మల్లికార్జున్ రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

స.హ వికాస సమితి బాధ్యుల నియామకం

నల్లగొండ టౌన్: సమాచార హక్కు వికాస సమితి నల్లగొండ నియోజకవర్గ బాధ్యులను మంగళవారం ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో జరిగిన జిల్లా సమాచార హక్కు వికాస సమితి సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బొర్ర యుగేందర్, ఉపాధ్యక్షుడిగా రేవల్లి తిమూతి, రామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా ఆదిమల్ల పరమేష్, సహాయ కార్యదర్శిగా చెలిమల్ల నర్సింహ, ప్రచార కార్యదర్శిగా రేఖల ప్రవీణ్‌కుమార్ నియమితులైన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా సమితి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కన్నెకంటి క్రాంతికుమార్, యన్నమల్ల భాస్కర్‌లు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టంపై ప్రజల్లో పూర్తి స్థాయిలో అవగాహన పెంపొందించాలన్నారు. అనంతరం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎండి. లతీఫ్ ఖాన్, ఎస్‌కె.జహంగీర్, బొల్లారం ఇస్తార్, కల్లెం తమోతి, శివ లింగాచారి పాల్గొన్నారు.

జంతర్‌మంతర్ ధర్నాలో బీసీ విద్యార్థి నేతలు



ధర్నాలో పాల్గొన్న కాంగ్రెస్‌నేత వీహెచ్, బీసీ సంఘం నేత వెంకన్నగౌడ్

నల్లగొండ విద్య: బీసీల సమస్యల పరిష్కారానికి ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద జరుగుతున్న ధర్నాలో జిల్లాకు చెందిన పలువురు నేతలు మంగళవారం పాల్గొన్నారు. బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గండిచెర్వు వెంకన్న గౌడ్‌తోపాటు పలువురు నాయకులు ధర్నాలో భాగస్వామ్యమయ్యారు. అనంతరం కేంద్ర మంత్రి దత్తాత్రేయ, రాజ్యసభ సభ్యుడు వి. హనుమంతరావు, తదితరులకు తమ సమస్యలను విన్నవించారు.

సెయింట్ ఆల్ఫోన్సస్‌లో రంగోలి పోటీలు

నల్లగొండ విద్య: జిల్లా కేంద్రంలోని దేవరకొండ రోడ్‌లో ఉన్న సెయింట్ ఆల్ఫోన్సస్ పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం రంగోలి పోటీలు నిర్వహించారు. విద్యార్థులను 4 గ్రూపులుగా విభజించి పోటీలు పెట్టారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అరుణ్ ప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇలాంటి పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్ రావు, క్యాథరిన్, లూర్ధు రెడ్డి, బాలశౌరిరెడ్డి, జయప్రకాష్, ఆంథోని పాల్గొన్నారు.



ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు

మహిళల రక్షణ కోసమే షీ-టీమ్

● షీ టీమ్ జిల్లా ఇన్‌చార్జి అనురాధ

నల్లగొండ క్రైం: మహిళల రక్షణ కోసమే ప్రభుత్వం షీ టీమ్‌ను ఏర్పాటు చేశామని షీ టీమ్ జిల్లా ఇన్‌చార్జి, మహిళా పోలీస్ స్టేషన్ సీఐ అనురాధ అన్నారు. జిల్లా కేంద్రంలోని చారుమతి చైల్డ్ కేర్, పానగల్ ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం ఈవ్‌టీజింగ్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా వేధింపులను అరికట్టడంతోపాటు మహిళల భద్రత, ఆకతాయిల ఆట కట్టడంలో షీ టీమ్ ముందుంటుందన్నారు. ఫిర్యాదులపై సకాలంలో స్పందిస్తూ ఈవ్‌టీజింగ్‌ను అరికట్టేందుకు కృషి చేస్తున్నామన్నారు. మహిళలు, విద్యార్థినులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా షీ టీమ్‌కు ఫిర్యాదు చేయాలని అన్నారు. ట్రాఫిక్ సీఐ ఆదిరెడ్డి మాట్లాడుతూ ట్రాఫిక్ నియమకాలను పాటించాలని, తల్లిదండ్రులకు, చుట్టుపక్కల వారికి ట్రాఫిక్‌పై అవగాహన కలిగించాలన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు నూకల నర్సింహారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. చైల్డ్ కేర్ సెంటర్ అధ్యక్షుడు నాగసేనారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏడాది మంతన వెంకట్రాంరెడ్డి వసుధ ఫౌండేషన్ నుంచి ఉచిత నోటు పుస్తకాలు పంపిణీ చేస్తున్నారని, వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం మెరిట్ స్కాలర్‌షిప్‌ను రూ.5016ను ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి అందజేయడం అభినందనీయమన్నారు. శ్యామల నాగిరెడ్డి-మంగమ్మలు వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం పంద్రాగస్టు వేడుకల బహుమతుల ప్రదానోత్సవానికి రూ.4వేల నగదును పాఠశాల హెచ్‌ఎం లింగయ్యకు అందజేశారు. కార్యక్రమంలో షీటీమ్ ఎస్ఐ రాజశేఖర్, ఎస్ఎంసీ చైర్మన్, షీ టీమ్ సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థినులకు నోట్‌పుస్తకాలు అందజేసిన దృశ్యం



సమావేశంలో మాట్లాడుతున్న షీటీమ్ జిల్లా ఇన్‌చార్జి అనురాధ

వర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

● ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి యాతాకుల రాజయ్య

నల్లగొండ టౌన్: ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టేలా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి యాతాకుల రాజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ నేతృత్వంలో 24సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ ప్రజాస్వామ్య పద్ధతిలో అలుపెరుగని పోరాటం చేస్తోందన్నారు. అయితే పాలక పక్షాలు మాత్రం వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టడంపై నాన్చివేత ధోరణి అవలంబిస్తోందన్నారు. ఇప్పటికైనా పాలక పక్షాలు బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరముందన్నారు. దీని కోసం రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. అనంతరం తహసీల్దార్ వినయ్‌కుమార్‌కు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బకరం శ్రీనివాస్, ఎంఎస్‌ఎఫ్ నాయకులు కొమిరె స్వామి, బొజ్జ దేవయ్య, ఇరుగు శ్రీశైలం, గుర్రాల రమేష్, బకరం నాగరాజు, బకరం రమేష్, గూడపురి సంజయ్, వి. వినోద్, కె. కోటేశ్, సీహెచ్. శివశంకర్ ఉన్నారు.

నీటి సమాచారం

ఉదయం: ఆర్‌పి రోడ్డు, పెద్దబండ, దారుషఫా కాలనీ, మిర్యాలగూడ రోడ్డు, బొట్టుగూడ, గొల్లగూడ, అలకాపురి కాలనీ, గరుడాద్రి కాలనీ, జామమసీదు, మునుగోడు రోడ్ హౌజింగ్‌బోర్డు కాలనీ, అక్కచల్మ, ఏసురత్నం ఏరియా, శ్రీనివాస కాలనీ, సంజయ్ గాంధీ కాలనీ.

సాయంత్రం: పద్మావతి కాలనీ, ఆర్టీసీ కాలనీ, శివరాం నగర్, వెంకటసాయి గార్డెన్, దారుషఫా కాలనీ, అన్సారి కాలనీ, బషీర్‌భాగ్ చౌరస్తా.

కూరగాయల ధరలు

ఆలుగడ్డ 40, దోసకాయ 20, సొరకాయ 20, బెండకాయ 40, దొండకాయ 10, వంకాయ 40, పొట్లకాయ 40, కాకరకాయ 60, బీరకాయ 60, టమాటా 70, క్యాప్సికం 60, గోకరకాయ 40, పచ్చిమిర్చి 80, క్యారెట్ 40, క్యాబేజీ 50, బీట్‌రూట్ 60, బీన్స్ 60, ఉల్లిగడ్డ 15.

గ్యాస్ సమాచారం

భారత్ గ్యాస్: ఒక రోజు ముందు బుక్ చేసుకున్న వారికి సిలిండర్ సరఫరా చేస్తారు. (08682-244684),
ఆన్‌లైన్ బుకింగ్ నెం: 9848824365

హైదరాబాద్ రోడ్డు: ఒక రోజు ముందు బుక్ చేసిన వారికి, ఫోన్- 08682-247001/ ఆన్‌లైన్ బుకింగ్- 9440156789

హెచ్‌పీ: ఒకరోజు ముందు బుక్ చేసుకున్న వారికి సిలిండర్ సరఫరా చేస్తారు.
08682-248587 ఆన్‌లైన్ 9666023456

ఇండేన్: ఒకరోజు ముందు బుక్‌చేసుకున్న వారికి
(08682-229944), ఆన్‌లైన్ బుకింగ్- 9848824365

సినిమాలు

తిరుమల - ఫిదా
వెంకటేశ్వర - గౌతమ్‌నంద
పీవీఎన్ - నక్షత్రం

(రామగిరి)

అనుముల పీఆర్టీయూ నూతన కమిటీ ఎన్నిక

హాలియా: అనుముల మండల పీఆర్టీయూ నూతన కమిటీని సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా నెమలి వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా అద్దంకి సునిల్‌కుమార్‌లను ఎన్నుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని, దసరా సెలవుల్లో పదోన్నతులు, బదిలీలు చేపట్టాలన్నారు. పండింట్, బాషా పండిట్లను అప్‌గ్రేడ్ చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సుంకరి భిక్షంగౌడ్, పల్‌రెడ్డి నర్సింహారెడ్డి, మారం రవీందర్, చింతల వెంకటేశ్వర్లు, మంచికంటి మధుసూదన్, పాంపాటి శ్రీనివాస్, అరవింద్, రవి, సైదులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమస్యల నిలయంగా సంక్షేమ వసతి గృహం

- 32 ఏళ్లుగా అద్దె భవనమే దిక్కు
- బీసీ హాస్టల్‌లో మౌలిక సదుపాయాల కరువు
- అరకొర వసతులతో నెట్టుకొస్తున్న విద్యార్థులు

తిరుమలగిరి (సాగర్): మండల కేంద్రంలోని బీసీ వసతి గృహంలో కనీస మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు పడుతున్నారు. మారుమూల గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చి ప్రభుత్వ హాస్టల్‌లో ఉండి చదువుకోవాలని వచ్చిన విద్యార్థులకు కనీస మౌలిక వసతులు కూడా కరువయ్యాయి.

మౌలిక వసతులను ఏర్పాటు చేయడంలో అధికారుల వైఫల్యం

1985లో తిరుమలగిరిలో అద్దె భవనం తీసుకొని నడుపుతున్న బీసీ వసతిగృహంలో విద్యార్థులకు సరిపడ స్నానపు గదులు, మరుగుదొడ్లు లేకపోవడం సుమారు 80మంది విద్యార్థులకు కలిపి ఒకటే మరుగుదొడ్డి ఒకటే స్నానపు గది మాత్రమే



వంట గది పక్కనే బహిరంగ మూత్రశాలలు



సంక్షేమ వసతి గృహం

ఉండడం వంట గదుల పక్కనే బహిరంగ మూత్రశాలలు ఉండటం హాస్టల్‌లోని వసతుల దుస్థితికి అద్దం పడుతుంది. కాలకృత్యాలు తీర్చుకోవటానికి నిత్యం బహిరంగ ప్రదేశాలకు వెళ్లాల్సి రావటంతో విద్యార్థులు తీవ్రమైన అసౌకర్యానికి గురవుతున్నారు. సురక్షిత మంచినీరు లేక స్నానాలకు ఉపయోగించే బోరు నీటినే తాగటానికి ఉపయోగిస్తున్నామని విద్యార్థులు వాపోతున్నారు. హాస్టల్‌లో స్నానాలు చేయడానికి వేయించిన బోరు సరిగా నీటిని పోయకపోవడంతో హాస్టల్‌లో ఉన్న బావినీటితో స్నానం చేస్తే చర్మవ్యాధులు వస్తున్నాయని విద్యార్థులు వాపోతున్నారు. గదుల్లో గాలి వెలుతురు కోసం ప్యాన్‌లు, బల్బులు లేకపోవడంతో రాత్రి వేళ చదువుకోవడానికి సమస్యగా ఉందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదిలా ఉంటే హాస్టల్‌లో భోజనం మెనూ సక్రమంగా పాటించడంలేదని పలువురు విద్యార్థులు తెలియజేశారు. వసతి గృహ భవనం శిథిలావస్థకు చేరుకోవడం వల్ల వర్షం కురిసినప్పుడు హాస్టల్ గదులు లీకేజీల వల్ల కురుస్తున్నాయని దీంతో ట్రంకు పెట్టెలు ఒక దగ్గర పేర్చుకొని వాటిపై నిద్రించాల్సిన పరిస్థితి ఉంటోందని విద్యార్థులు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు తోడు అపరిశుభ్ర పరిసరాల వల్ల దోమలు, ఈగల వ్యాప్తి అధికమవ్వడంతో సీజనల్ జ్వరాల బారిన విద్యార్థులు పడుతున్నారు. వసతి గృహంలో ఉండి విద్యార్థుల సంక్షేమాన్ని పట్టించుకోవల్సిన వసతి గృహ అధికారి వారంలో ఒకటి, రెండు రోజులు మాత్రమే హాస్టల్‌కు వస్తుపోతున్నాడని విద్యార్థులు తెలియజేశారు.


మరుగుదొడ్లు, స్నానపు గదులు లేక ఇబ్బందులు పడుతున్నాం



హాస్టల్‌లో మరుగుదొడ్లు, స్నానపు గదులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాం. రాత్రి వేళల్లో, వర్షాకాలంలో సైతం బహిరంగ ప్రదేశాలకు వెళ్లాల్సిన పరిస్థితి. గదులకు తలుపులు, కిటికీలు సక్రమంగా లేకపోవడంతో ఇబ్బందిగా ఉంది.

-ఏల్లమల గణేష్, హాస్టల్ విద్యార్థి, 8వ తరగతి

భోజనమెను సక్రమంగా లేదు



హాస్టల్‌లో భోజనాన్ని మెను ప్రకారం అందజేయడంలేదు. స్నాక్స్, గుడ్లు సక్రమంగా పెట్టడంలేదు. ఉదయం పూట ప్రతి రోజు కిచిడినే పెడుతున్నారు. కూరలు సరిగా రుచికరంగా వండడం లేదు.

-కొడిదల వినయ్, హాస్టల్ విద్యార్థి

ఇంటర్వ్యూ



రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన

ఎడ్ల వెంకటేశ్వర్లు, తహసీల్దార్

ఆంధ్రజ్యోతి: మండల పరిధిలో రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన ఎంత వరకు పూర్తి అయింది?

తహసీల్దార్: రెవెన్యూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల పరిధిలో రికార్డుల ప్రక్షాళన వేగవంతం చేశాం. ఇప్పటి వరకు 14గ్రామాలకు గాను 3 గ్రామాల్లో పూర్తి స్థాయిలో ప్రక్షాళన పూర్తైంది.

ఆంధ్రజ్యోతి: రెవెన్యూ రికార్డుల ప్రక్షాళనలో భాగంగా రైతులకు మీరు ఇచ్చే సూచనలు?

తహసీల్దార్: అపరిష్కృతంగా ఏళ్ల తరబడి ఉన్న రెవెన్యూ సంబంధిత వివాదాలు రికార్డుల ప్రక్షాళన ద్వారా పరిష్కారం అయ్యే అవకాశం ఉంది. పట్టాదారుగా ఉన్న వ్యక్తి మరణిస్తే రికార్డుల నుంచి తొలగించి వారి వారసుల పేరు మీద పహణీలు, రికార్డుల్లో పేరు నమోదు చేస్తాం. రికార్డుల్లో ఉన్న పేర్లు, గణాంకాల్లో ఏవైనా తప్పులు ఉన్నట్లైతే వాటిని సరిచేయించుకోవచ్చు. ఈ విషయంలో రైతులు, పట్టాదారులు గ్రామ రెవెన్యూ అధికారితో సహకరించి పనులు చేయించుకోవాలి.

ఆంధ్రజ్యోతి: మండలంలో సాదా బైనామాల ప్రక్రియ ఎంత వరకు పూర్తి అయింది?

తహసీల్దార్: మండల పరిధిలో సాదా బైనామాల కింద 1743సర్వే నెంబర్లలో రైతుల నుంచి దరఖాస్తులు వచ్చాయి. వాటిలో 843దరఖాస్తులు సరైనవిగా గుర్తించి క్షేత్ర స్థాయి పరిశీలన అనంతరం ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తున్నాం. పైఅధికారుల ఆదేశాలు వస్తే పాస్‌పుస్తకాలు వారికి ఇవ్వడం జరుగుతుంది.

● తిరుమలగిరి(సాగర్)

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఆకాంక్ష విద్యార్థి



విద్యార్థిని అభినందిస్తున్న దృశ్యం

హాలియా: ఉమ్మడి జిల్లాల అసోసియేషన్ అథ్లెటిక్స్ క్రీడలు ఈ నెల 4వ తేదీన జరిగాయి. ఈ పోటీల్లో 100మీటర్ల పందెంలో మండల కేంద్రం హాలియాలోని ఆకాంక్ష పాఠశాలలో పదో తరగతి చదువుతున్న యం.పవన్ ప్రథమ స్థానం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈనెల 12, 13 తేదీల్లో హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనున్నట్లు పాఠశాల యజమాన్యం తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం.రవీందర్, కరస్పాండెంట్ మోహన్‌రావు, డైరెక్టర్లు శ్రీనుబాబు, బాలకృష్ణ, శ్రీనివాస్‌లు, ఉపాధ్యాయులు మహ్మద్ కరీం, పీపీటీ చంద్రశేఖర్ పవన్‌ను అభినందించారు.

విద్యార్థులకు ఉపకారవేతనాల పంపిణీ



ఉపకార వేతనాలు అందజేస్తున్న దృశ్యం

త్రిపురారం: పదో తరగతిలో 2016-17సంవత్సరంలో ప్రతిభ కనపరిచిన మండలంలోని పలు పాఠశాల విద్యార్థులకు రెడ్డీస్ ల్యాబ్ ఆధ్వర్యంలో మంగళవారం ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెడ్డీస్ ల్యాబ్ ఐటర్ కార్పోరేషన్ ఎఫైర్స్ డాక్టర్ నారాయణరెడ్డి 109 మంది విద్యార్థులకు రూ.10లక్షల 67వేలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులు చదువు కొనసాగించాలనే లక్ష్యంతో ప్రతి ఏటా ప్రోత్సాహకాలు అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి బాలాజీనాయక్, ఎంపీపీ ధూళిపాల ధనలక్ష్మి, సర్పంచ్ ఆలంపల్లి రమణ, ఎంపీటీసీలు సాంబయ్య, లలిత, చంద్రారెడ్డి, రాంచంద్రయ్య పాల్గొన్నారు.

ముర్రు పాలు బిడ్డకు మేలు

- డీఎంహెచ్‌వో భానుప్రసాద్ నాయక్

నాగార్జునసాగర్: ముర్రుపాలు బిడ్డకు మేలు అని డీఎంహెచ్‌వో డాక్టర్ బి.భానుప్రసాద్ నాయక్ అన్నారు. మంగళవారం ఆయన సాగర్ హైలాన్ కాలనీలో మోడల్ హైస్కూల్‌లు అంగన్‌వాడీల ఆధ్వర్యంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో పాల్గొని మట్లాడారు. అప్పుడే పుట్టిన బిడ్డకు గంటలోపు ముర్రుపాలు తాగించాలని ఆయన సూచించారు. అలాగే బాలింతలు పౌష్టిక ఆహారం తీసుకుంటే బిడ్డకు పాలు ఇవ్వడానికి అధికంగా ఉత్పత్తి అవుతాయని అన్నారు. అలాగే ఈనెల 17వ తేది నుంచి 25వ తేది వరకు ప్రభుత్వం చేపట్టిన ఎంఆర్ టీకాలను 9నెలల చిన్నారుల నుంచి 15సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లల వరకు తప్పక వేయించాలని సూచించారు.

ఎంఆర్‌టీకాలపై మదర్సాలో అవగాహన

ఈ నెల 17వ తేది నుంచి మీజిల్స్ , రూబెల్లా వ్యాధుల నివారణకు వేసే ఎంఆర్ టీకాలపై మంగళవారం ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో హైలాన్ మదర్సాలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సీడీపీవో పద్మావతి, సూపర్‌వైజర్ వెంకాయమ్మ, ప్రధానోపాధ్యాయులు ధన్మానాయక్, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరికృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో

పాత పింఛన్ విధానం వర్తింపచేయాలి

హాలియా: రాష్ట్రంలో 1.9.2004 నుంచి నియమించబడిన ఉపాధ్యాయులు, ఉద్యోగులకు కాంట్రీబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు చేసి పాత పింఛన్ వర్తింప చేయాలని మండల తహసీల్దార్‌కు ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఈపథకం అమలు అయిన తర్వాత ఉపాధ్యాయులు, ఉద్యోగులు కొంత మంది రిటైర్ అయ్యారని, మరికొంత మంది చనిపోయారనని వారికి పెన్షనరీ బెనిఫిట్స్ స్వల్ప మొత్తంలో అందాయన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేశం, వీరాసింగ్, శ్రీనివాస్, రాహెల్‌కుమారీ, లక్ష్మీయ్య, జలీల్, సయ్యద్, కృష్ణమూర్తి, వెంకటేశ్వర్‌రావు, సైదయ్య, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

కూరగాయలు

మార్కెట్ ధరలు (కిలో)

హాలియా: టమాట 50, వంకాయ 30, పచ్చిమిర్చి 70, బెండకాయ 30, దొండకాయ, 25, దోసకాయ 15, గోకర 35 ఆలుగడ్డ 35, చామగడ్డ 35 ఉల్లిగడ్డ 15, కీరా 40, క్యారెట్ 70, బీట్‌రూట్ 40

గ్యాస్ సమాచారం

వివేకానంద గ్యాస్ఏజెన్సీ (హాలియా)
ఫోన్ నెంబర్: 08680 278999
జూలై 15వరకు బుక్ చేసుకున్న వారికి సరఫరా చేస్తారు.

సినిమాలు (హాలియా)

అచ్చిరెడ్డి: పిదా

ఆంధ్రజ్యోతి
dvk.abn
@gmail.com
5
దేవరకొండ
నల్లగొండ ● బుధవారం 9 ఆగస్టు 2017
దేవరకొండ | పీఏ.పల్లి | చింతపల్లి | డిండి | చందంపేట | నేరేడుగొమ్ము | కొండమల్లేపల్లి

అనుమతి లేకుండా బోర్లు వేస్తే కఠిన చర్యలు : తహసీల్దార్

నేరేడుగొమ్ము : నేరేడుగొమ్ము మండలంలో అనుమతులు లేకుండా బోర్లు వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ శంకర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వ్యవసాయ బావుల వద్దగాని, ఇళ్లలో గాని బోర్లువేసే వారు తప్పనిసరిగా నిబంధనల ప్రకారం ప్రభుత్వ అనుమతులు తీసుకొని బోర్లు వేసుకోవాలని, ప్రభుత్వ అనుమతులు లేకుండా బోర్లు వేసినట్లయితే సంబంధిత యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో ఆర్ఐ శ్రీను, ఏఆర్ఐ యూన్సీతో పలువురు వీఆర్వోలు పాల్గొన్నారు.

గ్రామీణ వైద్యంపై నిర్లక్ష్యం

- ● ఆరోగ్య ఉపకేంద్రాల్లో స్థానికంగా ఉండని సిబ్బంది
- ● ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- ● పట్టించుకోని వైద్యాధికారులు

చింతపల్లి : గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాలలో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో వారు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. మండలంలోని వీటీనగర్, చింతపల్లి పీహెచ్‌సీల పరిధిలో తొమ్మిది ఆరోగ్య ఉపకేంద్రాలు ఉన్నాయి. మూడు, నాలుగు గ్రామాలను కలిపి ఒక ఆరోగ్య ఉపకేంద్రాన్ని ఏర్పాటు చేశారు. వైద్యసిబ్బంది ఈ ఉపకేంద్రాల్లో ఉండి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాల్సి ఉంది. సిబ్బంది అందుబాటులో ఉండకపోవడంతో లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన భవనాలు నిరుపయోగంగా మారాయి. మండలంలోని కుర్మేడు, ఘడియ గౌరారం, పోలేపల్లి రాంనగర్ గ్రామాల్లో ఉపకేంద్రాలకు భవనాలు ఉన్నాయి. ఆరోగ్య సిబ్బంది ఉండేందుకు అన్నివసతులను ఆయా ఉపకేంద్రాల్లో ఏర్పాటు చేశారు. అయినప్పటికీ ఉపకేంద్రాల సిబ్బంది హైదరాబాద్, తదితర నగరాల్లో ఉంటూ వారానికి రెండుసార్లు వచ్చి వెళ్తున్నట్లు ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. గర్భిణులు, బాలింతలకు వారంలో ఒకరోజు వచ్చి టీకాలు ఇచ్చి వెళ్తున్నారని, తమకు వైద్యసేవలు అందడంలేదని వారు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.



సిబ్బంది లేకపోవడంతో నిరుపయోగంగా ఉన్న కుర్మేడు ఆరోగ్య ఉప కేంద్ర భవనం

పీహెచ్‌సీ సిబ్బంది తీరు కూడ ఇదే... మండలంలోని వీటీనగర్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వైద్యుడితో పాటు పదిమంది సిబ్బంది పనిచేస్తున్నారు. వైద్యం చేయాల్సిన డాక్టర్ హైదరాబాద్ నుంచి వారానికి రెండుసార్లు వచ్చిపోతున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. పీహెచ్‌సీకి వచ్చే వారికి ఆరోగ్యకేంద్ర సిబ్బంది వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తున్నారని వీటీనగర్‌కు చెందిన పలువురు ఆరోపిస్తున్నారు. డాక్టర్‌తోపాటు సిబ్బంది కూడా ప్రతిరోజు ఆరోగ్య కేంద్రానికి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను కోరుతున్నారు.



వీటీనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

వైద్యసిబ్బంది స్థానికంగా ఉండాలి



ఆరోగ్య ఉపకేంద్రాలలో వైద్యసిబ్బంది స్థానికంగా ఉండకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. వైద్యం కోసం ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వచ్చినప్పుడల్లా వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఆరోగ్య ఉపకేంద్రాలలో సిబ్బంది స్థానికంగా ఉండే విధంగా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలి.

- పోలగోని బాలరాజు, వీటీనగర్

ఇంటర్వ్యూ



ఆడశిశువుల విక్రయాల నివారణపై అవగాహన

లావణ్యకుమారి, సీడీపీవో

ఆంధ్రజ్యోతి : ఆడపిల్లలపై వివక్ష తొలగించడం, బాల్యవివాహాలు అరికట్టడానికి మీరు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

సీడీపీవో : చింతపల్లి ఐసీడీఎస్ పరిధిలో బాలల పరిరక్షణ విభాగం ఏర్పాటుచేశాం. బాల్య వివాహాలు, ఆడశిశువుల విక్రయాలు, తదితర అంశాలపై మహిళల్లో అవగాహన కలిగిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి : ఐసీడీఎస్ పరిధిలో ఎన్ని అంగన్‌వాడి కేంద్రాలున్నాయి?

సీడీపీవో : చింతపల్లి ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో 216 పెద్ద కేంద్రాలు, 31 చిన్న కేంద్రాలు, మొత్తం 247 అంగన్‌వాడి కేంద్రాలు ఉన్నాయి.

ఆంధ్రజ్యోతి : గర్భిణీలు, చిన్నారులకు ఎలాంటి ఆహారం అందిస్తున్నారు?

సీడీపీవో : గర్భిణీలు, చిన్నారులు, కిశోర బాలికలకు వివిధ రకాల పోషక ఆహారం అందిస్తున్నాం. గర్భిణీలకు పోషక విలువలు గల ఆకు కూరలు, పప్పులు, గుడ్లు, పాలు, సాంబారుతో కూడిన ఒక పూట సంపూర్ణభోజనం అందజేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి : కొన్ని కేంద్రాలలో సిబ్బంది విధులు సక్రమంగా నిర్వహించడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. మీరు తీసుకునే చర్యలు?

సీడీపీవో : ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అన్ని కేంద్రాలలో సూపర్‌వైజర్‌లు పర్యవేక్షణ చేస్తున్నారు. విధుల పట్ల నిర్లక్ష్యంవహించే సిబ్బందిపై చర్యలు తీసుకుంటాం.

- చింతపల్లి

కూరగాయల ధరలు

టమాట కిలో రూ.60, ఆలుగడ్డ40, పచ్చిమిర్చి80, బెండకాయ40, కాకరకాయ 40, దొండకాయ40, క్యాబేజీ 45, దోసకాయ40, క్యారెట్30, బీరకాయ40, చిక్కుడు60, చామగడ్డ25, వంకాయ30, పాలకూరకట్ట10, కొత్తిమీర5, పుదీన5.

సినిమాలు

దేవరకొండ
మనోజ్ - పిదా
శ్రీవెంకటేశ్వర - గౌతమ్‌నంద

గ్యాస్ సమాచారం

ఈనెల 3 వరకు బుక్ చేసుకున్న హెచ్ పీగ్యాస్ వినియోగదారులకు దేవరకొండ పట్టణంతోపాటు చింతపల్లి మండలంలో బుధవారం గ్యాస్ సరఫరా చేస్తారు.

వర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలి

కొండమల్లేపల్లి : ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని మంగళవారం మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కిరణ్మయికి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. దేవరకొండ మండల ఇంచార్జ్ పండ్ల గోపి, కొండమల్లేపల్లి మండల అధ్యక్షుడు వస్కుల వెంకటేష్ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణకు పోరాటాలు చేస్తుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు గడ్డం శ్రీరాములు, ఆదిరాల రమేష్, శ్రీను, దినేష్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

గ్రామీణ ప్రాంతాల్లో క్రీడల నిర్వహణ అభినందనీయం



పోటీలను ప్రారంభిస్తున్న సర్పంచ్

కొండమల్లేపల్లి : గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను నిర్వహించడం అభినందనీయమని సర్పంచ్ అంగుగుల ముత్యాలు అన్నారు. మండల కేంద్రం హైదరాబాద్ రోడ్డులో విద్యుత్ సబ్‌స్టేషన్ ఆవరణలో డివిజన్‌స్థాయి కబడ్డీ పోటీలను మంగళవారం ఆయన ప్రారంభించారు. పోటీల్లో 36జట్లు పాల్గొన్నాయి. గతేడాది రోడ్డుప్రమాదంలో మృతి చెందిన కొండమల్లేపల్లి కాలనీకి చెందిన ఎలిమినేటి ప్రశాంత్ స్మారకార్థం అతడి మిత్రులు ఈ పోటీలు నిర్వహిస్తున్నారు. ఉపసర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, వార్డుసభ్యులు కైసర్‌ఖాన్, కొడిదాల వెంకటయ్య, అందుగుల వెంకటయ్య, బావండ్ల దుర్గయ్య, శ్రీను, ఖదీర్, కమిటీ సభ్యులు అజయ్, జాగటి శ్రీను, ప్రభు పాల్గొన్నారు.

కేంద్రప్రభుత్వం పథకాలను ప్రజలకు చేరవేయాలి

కొండమల్లేపల్లి : కేంద్రప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలని బీజేపీ మైనార్టీ మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్‌కె.బాబు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జేబీకాలనీలో జరిగిన బీజేపీ మండలస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమపథకాలు రాష్ట్రప్రజలకు అందకుండా రాష్ట్ర ప్రభుత్వం అడ్డుపడుతుందన్నారు. బీజేపీ కార్యకర్తలు కేంద్రప్రభుత్వం అందించే పథకాలను ప్రజలకు చేరవేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ మైనార్టీ మోర్చ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ పాషా, నేనావత్ లక్ష్మణ్‌నాయక్, సున్నం పద్మ, వరికుప్పల వెంకటేష్, గంట శ్రీను, జంగిటి మల్లేష్, తులసినాయక్, చందునాయక్, శ్రీను, జంగయ్య, సాయి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బాబు

వంద పడకల ఆసుపత్రిని ప్రారంభించాలి

దేవరకొండ టౌన్: దేవరకొండ పట్టణంలో వంద పడకల ఆసుపత్రిని ప్రారంభించాలని సీపీఐ పట్టణ కమిటీ కార్యదర్శి జె.వెంకట్రాములు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భవనం నిర్మించి మూడు సంవత్సరాలు గడుస్తున్న నేటివరకు ఆసుపత్రిని ప్రారంభించలేదని, దీంతో పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సత్వరమే ఆసుపత్రిని ప్రారంభించాలని కోరారు.

బీజేపీ మండల సమావేశం నేడు

చింతపల్లి : చింతపల్లి మండలంలోని తీదేడు గ్రామంలో ఈనెల 9న బీజేపీ మండల సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు పార్టీ మండల అధ్యక్షుడు కుక్కుడపు రామకృష్ణ, ప్రధానకార్యదర్శి వెన్నం శేఖర్‌లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి జిల్లానాయకులు హాజరవుతున్నందున కార్యకర్తలందరూ సమావేశానికి హాజరుకావాలని కోరారు.

పీఆర్‌టీయూ మండల సమావేశం నేడు

చింతపల్లి : ఉపాధ్యాయ సంఘం(పీఆర్‌టీయూ) మండల సమావేశాన్ని ఈనెల 9న చింతపల్లి మండలకేంద్రంలో ఏర్పాటు చేసినట్లు పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు సుధీర్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి పీఆర్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి పొల్వాయి వాసుదేవరెడ్డి, జిల్లా నాయకులు హాజరవుతారని ఆయన పేర్కొన్నారు. పీఆర్‌టీయూ సభ్యులందరూ హాజరుకావాలని కోరారు.

బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శిగా కృష్ణయ్య

దేవరకొండ టౌన్ : బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా దేవరకొండ పట్టణానికి చెందిన జె.కృష్ణయ్యను నియామకం చేసినట్లు బీసీ సంఘం జాతీయఅధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లిపాలే శ్రేష్టం

చందంపేట : అప్పుడే పుట్టిన బిడ్డకు ముర్రుపాలు పట్టిస్తే ఎంతో శ్రేష్టమని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ భాగ్యమ్మ అన్నారు. మంగళవారం మండలంలోని మురుపునూతల, కోరుట్ల, హంక్యాతండా, పాతూరు తండాల్లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు పౌష్టిక ఆహారం తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమపథకాలను గర్భిణులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు భాగ్యలక్ష్మీ, చంద్రకళ, సుధామణి, చిన్ని, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

సమాచారం

ఎంఆర్ వ్యాక్సిన్‌పై అవగాహన సదస్సు

నల్లగొండ రూరల్ : పానగల్‌లో ఉన్న టీటీడీ వేద పాఠశాలలో మీజిల్స్ రూబెల్లా వ్యాధులపై యునిసెఫ్, సీడబ్ల్యూఎస్, పీస్ వంటి సంస్థల ఆధ్వర్యంలో అవగాహన సదస్సును మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఆర్ కోఆర్డినేటర్ మహేష్ మాట్లాడుతూ మీజిల్స్ రూబెల్లా వంటి వ్యాధి వైరస్ వల్ల వ్యాపిస్తుందని, దీనికి చికిత్స లేదని, ముందస్తు వ్యాక్సిన్ తోనే నివారించటం సాధ్యమని అన్నారు. ఈ వ్యాధి సోకిన వారి ముఖం, శరీరంపై గులాబీ, ఎరుపు రంగు మచ్చలు, దద్దుర్లు, జ్వరం, జలుబు వంటి లక్షణాలు కనిపిస్తాయని అన్నారు. వ్యాధిని నివారించేందుకు మీజిల్స్ రూబెల్లా టీకా వేయించుకోవాలన్నారు. 9 నెలల నుంచి 15 సంవత్సరాల లోపు వయసు పిల్లలందరూ ఈ నెల 17 నుంచి సెప్టెంబర్ 23 వరకు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల, అంగన్‌వాడి ప్రభుత్వాస్పత్రుల్లో ఈ వ్యాక్సిన్‌ను తప్పక వేయించుకోవాలన్నారు. ముఖ్యంగా బాలికలు ఈ టీకాను తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. రానున్న కాలంలో వారి పిల్లలకు ఈ టీకాతో రక్షణ కలుగుతుందన్నారు. కార్యక్రమంలో సిహెచ్ సుధ, ఏఎన్ఎం ఇనాషమ్మ, హెచ్ఎం వేణుగోపాలాచార్యులు, సంపత్ కుమార్, మారుతి, శ్రీనివాస్, వి.ప్రవీణ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

స్ఫూర్తియాత్రను విజయవంతం చేయాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న విద్యార్థి నాయకులు

నల్లగొండ టౌన్: ఈనెల 11, 12తేదీల్లో ప్రారంభం కానున్న నాలుగో విడత తెలంగాణ అమరవీరుల స్ఫూర్తి యాత్రకు జిల్లా నుంచి విద్యార్థులు, నిరుద్యోగులు, మేధావులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక రాష్ట్ర కోఆర్డినేటర్ బాబు మహాజన్ పిలుపునిచ్చారు. మంగళవారం ఈ మేరకు అమరవీరుల స్ఫూర్తి యాత్ర వాల్ పోస్టర్‌ను స్థానిక గడియారం సెంటర్‌లోని అమరవీరుల స్థూపం వద్ద ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ స్ఫూర్తితో ఏర్పడి న తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజలకు అందాల్సిన ప్రభుత్వ పథకాలు, విద్యార్థుల ఫీజు బకాయిలు, గిట్టుబాటు ధర లు ఏవీ అందడం లేదన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలను భర్తీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. అమరవీరుల ఆశయ సాధనకు ప్రజలను చైతన్య పరిచేందుకు ప్రొఫెసర్ కో దండరాం నేతృత్వంలో అమరవీరుల స్ఫూర్తి యాత్రను చేపట్టారని తెలిపారు. ఇందులో భాగంగా నాల్గో విడత ఈనెల 11, 12తేదీల్లో నిజామాబాద్‌లో కొనసాగుతుందని, దీనికి జిల్లా నుంచి పెద్ద సం ఖ్యలో హాజరు కావాలని కోరారు. కా ర్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చుక్కా సైదు లు, రాష్ట్ర నాయకులు జహంగీర్, పట్టణ అధ్యక్షుడు శివ శంకర్, అరవింద్, ఉపేందర్, మహేశ్, మహేందర్ పాల్గొన్నారు.

నేడు టీఎస్‌యూటిఫ్ ఆద్వర్యంలో ర్యాలీ..

కనగల్: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విదానాన్ని అమలు చేయాని కనగల్‌లో బుధవారం టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో ర్యాలీ, ధర్నా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు సంఘం మండల అధ్యక్షుడు పగిళ్ల సైదులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఎల్లమ్మ ఆలయానికి భక్తుల రద్దీ



ఎల్లమ్మ ఆలయంలో కుంకుమ పూజలు చేస్తున్న భక్తులు



పుట్ట వద్ద మొక్కులు తీర్చుకుంటున్న మహిళలు

కనగల్: మండలంలోని దర్వేశిపురం గ్రామ స్టేజి వద్ద గల రేణుకా ఎల్లమ్మ ఆలయానికి మంగళవారం భక్తుల రద్దీ కొనసాగింది. ఆలయంలో గ్రహణ శుద్ధి కార్యక్రమాల అనంతరం ఉదయం 9గంటల నుంచి అమ్మవారి పునదర్శనం కొనసాగింది. కాగా పవిత్ర శ్రావణమాసం అమ్మవారికి ఇష్టమైన రోజు మంగళవారం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు ఆలయానికి తరలివచ్చారు. అమ్మవారిని దర్శించుకుని కుంకుమార్చన, అభిషేక పూజలను నిర్వహించారు. పుట్టవద్ద పాలు పోసి, నాగ ప్రతిమలకు మొక్కుకున్నారు. కోరికలు కోరుతూ ముడుపులు కట్టారు. శివవుడి విగ్రహం వద్ద కొబ్బరికాయలు కొట్టారు. కొంత మంది భక్తులు బోనాలతో తరలివచ్చి ఇష్టదైవానికి నైవేద్యం సమర్పించుకున్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయ సిబ్బంది తగు ఏర్పాట్లు చేశారు. ఆయా కార్యక్రమాల్లో చైర్మన్ పాలకూరి గణేష్ గౌడ్, అర్చకులు మల్లాచారి. సుదర్శణాచార్యులు, శ్రవణ్‌కుమారాచార్యులు, నాగరాజు, ఫణి సిబ్బంది చద్రయ్య, లింగయ్య, నాగరాజు, ఉపేందర్ రెడ్డి, వెంకటయ్య తదితరులున్నారు.

హరిత హారం మొక్కలకే రక్షణ కరువు

● మొక్కలు తొలగించి ట్యాంక్ నిర్మించేందుకు సన్నాహాలు



కలెక్టరేట్‌లో వినతిపత్రం అందజేస్తున్న విద్యార్థులు

నల్లగొండ విద్య: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన హరిత హారం కార్యక్రమం ద్వారా నాటిన మొక్కలకే రక్షణ లేకుండా పోతోంది. ఆ మొక్కలను తొలగించి ఆ స్థానంలో అమృత్ పథకం ద్వారా మంజూరైన ట్యాంకును నిర్మించేందుకు అధికారులు సన్నాహాలు మొదలు పెట్టారు. జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాలలో హరిత హారం మొదటి దశలో విద్యార్థులు 150 మొక్కలను నాటి వాటిని సంరక్షిస్తున్నారు. వేసవి కాలంలో సైతం ఆ మొక్కలకు నీరు పోసి రక్షించారు. ఆ మొక్కలను పశువులు మేయకుండా చుట్టూ ఫెన్సింగ్‌ను సైతం దాతల సహకారంతో ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఆ మొక్కలు పచ్చదనంతో కళకళలాడుతున్నాయి. కాని పబ్లిక్ హెల్త్ మునిసిపల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 18 లక్షల లీటర్ల ట్యాంకును నిర్మించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ట్యాంకును సుమారు అర ఎకరం విస్తీర్ణంలో నిర్మించనుండటంతో ఆ ప్రాంతంలోని మొక్కలన్నీ కొట్టి వేయాల్సిన పరిస్థితి నెలకొంది. ట్యాంను వేరే ప్రాంతంలో నిర్మించాలని విద్యార్థులు కోరుతున్నారు.

కలెక్టర్‌కు వినతి..

డైట్ కళాశాలలో నిర్మించ తలపెట్టిన అమృత్ పథకం నీటి పథకానికి సంబంధించిన ట్యాంకును వేరే ప్రాంతంలో నిర్మించాలని డైట్ ఛాత్రోపాధ్యాయులు కలెక్టర్ గౌరవ్ ఉప్పల్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ ప్రభుత్వమే ప్రవేశపెట్టిన హరితహారం పథకం ద్వారా మొదటి దశలో మొక్కలు నాటిన మొక్కలు ప్రస్తుతం ఏపుగా పెరిగాయన్నారు. ఆ ప్రాంతంలోనే ట్యాంకును నిర్మించేందుకు అధికారులు ప్రయత్నించటం సరైంది కాదన్నారు. సుమారు వెయ్యి మంది విద్యార్థులు డైట్‌లో విద్యనభ్యసిస్తున్నారని, ట్యాంకును ఖాళీ ప్రదేశాల్లో నిర్మిస్తే అందరికీ ఉపయోగకరంగా ఉంటుందని కోరారు. ఈ విషయంపై మునిసిపల్ అధికారులకు విన్నవించినా ఫలితం లేకుండా పోతుందని, చొరవ తీసుకుని విద్యార్థులకు సౌకర్యంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

కనగల్‌లో సబ్ మార్కెట్‌ను ప్రారంభించాలి

సీఐటీయూ జిల్లా కార్యదర్శి సలీం



సమావేశంలో మాట్లాడుతున్న సలీం

కనగల్: మండల కేంద్రంలోని సబ్‌మార్కెట్ యార్డును ప్రారంభించి హమాలీలకు ఉపాధి కల్పించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎండి.సలీం డిమాండ్ చేశారు. మంగళవారం కనగల్‌లోని సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన హమాలీ కార్మికుల విస్తృత స్థాయి సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. సబ్‌మార్కెట్ యార్డును ప్రారంభించకుండా అధికారులు ఏళ్ల తరబడిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని దుయ్యబట్టారు. తక్షణమే మార్కెట్‌ను ప్రారంభించి రైతులకు ఉపయేగపడేలా చూడాలన్నారు. కాగా 50 ఏళ్లు నిండిన హమాలీ కార్మికులకు రూ 2 వేల పించన్ సౌకర్యం, డబుల్ బెడ్ రూం ఇళ్ల మంజూరులో మొదటి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఈఎస్ఐ, పీఎఫ్, ప్రమాద బీమా సౌకర్యాలను కల్పించి సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి కానుగు లింగస్వామి, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కడారి కృష్ణయ్య, హమాలీలు కందికట్టె సైదులు, శేఖర్‌రెడ్డి, బచ్చనగోని వెంకన్న, ఏటెల్లి కృష్ణయ్య, పాలకూరి కృష్ణయ్య, మల్లిఖార్జున్, మునగాల ఈదయ్య, నీలకంఠం గోపాల్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో వసతులతో కూడిన విద్య



విద్యార్థులకు యూనిఫాం పంపిణీ చేస్తున్న ఎంఈవో

కనగల్: ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులతో కూడిన నాణ్యమైన విద్య అందుతుందని ఎంఈవో నోముల యాదగిరి అన్నారు. మంగళవారం కురంపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వం సరఫరా చేసిన ఏకరూప దుస్తలను విద్యార్దులకు ఆయన పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సన్నబియ్యంతో మద్యాహ్న బోజనం, ఉచితంగా పాఠ్యపుస్తకాలు, దుస్తులను ప్రభుత్వం అందిస్తుందన్నారు. విద్యార్దుల తల్లిదండ్రులు ప్రైవేట్‌బడుల మోజులో పడొద్దని సూచించారు. ప్రభుత్వ బడుల్లోనే తమ పిల్లలను చేర్పించాలన్నారు. హెచ్ఎం మురారి శెట్టి రమేష్ మాట్లాడుతూ పాఠశాలలోని సుమారు 80 మంది విద్యర్దులకు రెండు జతల చొప్పున ఏకరూప దుస్తులను అందజేసినట్లు వివరించారు. కార్యక్రమంలో హైస్కూల్ హెచ్ఎం వెంకటేశం, ఉపాధ్యాయులు ఎ.అశోక్, పి.కవితపాల్గొన్నారు.



పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

నల్లగొండ రూరల్: పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ తెలగాణ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నల్లగొండ తహసీల్దార్ కార్యాలయం ముందు ఉపాధ్యాయులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల కమిటీ నాయకులు మాట్లాడుతూ సంస్కరణల పేరుతో కేంద్ర ప్రభుత్వం ఉపాధ్యాయలోకానికి తీరని అన్యాయం చేస్తుందన్నారు. భారత పాలక వర్గాలు ప్రపంచ బ్యాంకుకు సేవ చేసే విధానం ప్రజలకు, ఉద్యోగులకు హాని చేకూరుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగులకు హాని చేకూర్చే నిర్ణయాలు, సంస్కరణలను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేంత వరకు తమ పోరాటం ఆగదని హెచ్చరించారు.

కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్, టీపీటీఎఫ్, డీటీఎఫ్ సంఘాల నాయకులు బి.అరుణ, పి.గోపాల్ రెడ్డి, ఎం.సోమయ్య, పి.రాజశేఖర్, పి.వెంకటయ్య, సి.సత్యనారాయణ, పి.ఏడుకొండలు, కె.వీరయ్య, సిహెచ్ రవీందర్, సైదులు, నాగిరెడ్డి, లక్ష్మినారాయణ, స్వర్ణలత, అరుణ, సంధ్యారాణి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
jyothimiryalguda
@gmail.com
5 మిర్యాలగూడ
నల్లగొండ ● బుధవారం 9 ఆగస్టు 2017
మిర్యాలగూడ | వేములపల్లి | దామరచర్ల | అడవిదేవులపల్లి

సస్పెండ్ అయిన స్థానంలో కొత్త వార్డెన్ల నియామకం

మిర్యాలగూడ: సన్నబియ్యం పక్కదారిపట్టించి సస్పెండ్ అయిన వార్డెన్ల బాధ్యతలను ఇతర వార్డెన్లకు అప్పగిస్తూ కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎస్సీ బాలికల కళాశాల, బీసీ బాలికల హాస్టల్ వార్డెన్ పార్వతి స్థానంలో సావిత్రిని, ఎస్సీ బాలుర కళాశాల హాస్టల్ వార్డెన్ శేఖర్‌రెడ్డి స్థానంలో రాములును నియమించినట్లు ఇన్‌చార్జి ఏఎస్‌డబ్ల్యూవో కృష్ణయ్య తెలిపారు. విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శించరాదని సూచించారు.

ఇంటర్వ్యూ



దీన్‌దయాల్ స్కీంను సద్వినియోగం చేసుకోవాలి

వెంకటకిష్టయ్య, ట్రాన్స్‌కో డీఈ

ఆంధ్రజ్యోతి : దీన్‌దయాల్ స్కీంకు ప్రజాదరణ ఏ స్థాయిలో ఉంది..?

ట్రాన్స్‌కో డీఈ : దీన్‌దయాల్ స్కీంపై ప్రజలకు అవగాహన కలిగిస్తున్నాం. డివిజన్ వ్యాప్తంగా మొదటి విడతలో 9,250మంది నిరుపేదలకు కొత్తగా సర్వీసులు అందించేందుకు సిద్ధంగా ఉన్నాం.

ఆంధ్రజ్యోతి : వందరోజుల ప్రణాళిక అమలవుతుందా..?

ట్రాన్స్‌కో డీఈ : వందరోజుల ప్రణాళికలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో శిథిలావస్థకు చేరిన స్తంభాలు, లూజ్‌లైన్ల పునరుద్ధరణ, ట్రాన్స్‌ఫార్మర్లకు రక్షణగోడల నిర్మాణపనాల వంటి పనులు చేపట్టాల్సి ఉంది.

ఆంధ్రజ్యోతి : దీన్‌దయాల్ స్కీంకు ఎలాంటి వారు అర్హులు..?

ట్రాన్స్‌కో డీఈ : తెల్లరేషన్‌కార్డు కలిగి ఉండి ఇప్పటి వరకు ఎలాంటి విద్యుత్ సర్వీస్ తీసుకొని వారు ఈ పథకం కింద అర్హులు. అలాంటి వారి ఇంటికి విద్యుత్‌ను అందించేందుకు కొత్తగా విద్యుత్ లైన్‌ఏర్పాటు చేస్తాం. ఎల్ఈడీ బల్బుతోపాటు స్విచ్‌లు, సర్వీస్ వైర్, మీటర్ ఫిటింగ్‌ను ఉచితంగా నిర్వహిస్తాం. అర్హులైనవారు సద్వినియోగం చేసుకోవాలి.

● మిర్యాలగూడ అర్బన్

రహదారిపై నిఘా నేత్రాలు

- ప్రధాన కూడళ్లవద్ద సీసీ కెమెరాలు
- పట్టణంలో 89 కెమెరాలతో నిఘా

మిర్యాలగూడ అర్బన్ : శాంతి భద్రతల పరిరక్షణ, అపరిచిత వ్యక్తుల కదలిక, వాహనాల రాకపోకలు, రోడ్డుప్రమాదాలను పసిగట్టేందుకు పోలీస్‌శాఖ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తోంది. ప్రధాన కూడళ్లు, అపార్ట్‌మెంట్లతోపాటు రహదారులపై నిఘా నేత్రాలను ఏర్పాటు చేస్తున్నారు. నార్కట్‌పల్లి-అద్దంకి జాతీయరహదారిపైన ప్రధాన కూడళ్లలో, డేంజర్‌జోన్ల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ కెమెరాల సహాయంతో రహదారిపై వెళ్లే వాహనాలను, అపరిచిత వ్యక్తుల కదలికను సీసీ పుటేజీల సహకారంతో గుర్తించే అవకాశం ఉంటుంది. అతివేగంగా ప్రయాణించే వాహనాలతోపాటు రోడ్డు ప్రమాదాలకు కారణమైన వాటిని సీసీ కెమెరాల పుటేజీలు ఆధారంగా సునాయాసంగా గుర్తించవచ్చని పోలీస్‌శాఖ భావిస్తోంది. పట్టణాభివృద్ధి ఏటేటా శరవేగంగా జరుగుతున్న నేపథ్యంలో పోలీసుల నిరంతర పర్యవేక్షణకు సీసీ కెమెరాలు మరింతగా ఉపకరించనున్నాయి. ఇప్పటికే పట్టణంలో రాజీవ్‌చౌక్, హనుమాన్‌పేట, ఆర్టీసీ బస్టాండ్ పరిసరాల్లో 30సీసీలను బిగించగా, మరో 59సీసీలను పట్టణ పరిసరాలు, సమస్యాత్మక ప్రాంతాల్లో ఏర్పాటు చేశారు. పట్టణంలో మొత్తం 89సీసీలు పోలీసుల పర్యవేక్షణలో ఉంటాయి. మరికొన్ని కాలనీలు, అపార్ట్‌మెంట్లలో ప్రజల భాగస్వామ్యంతో సీసీ కెమెరాలను బిగించి పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు.

ప్రధాన కూడళ్ల వద్ద ఒకరోటేట్ పీటీజెడ్ కెమెరాను బిగించారు. ఈ కెమెరా సహాయంతో సుమారు రెండు కిలోమీటర్ల మేర రోడ్డు పర్యవేక్షణ కొనసాగించే అవకాశం ఉంది. అద్దంకి బైపాస్ రోడ్డుపై ఏడుకోట్లతండ, హనుమాన్‌పేట, ఈదులగూడ, హౌజింగ్‌బోర్డు చౌరస్తాల వద్ద పీటీజెడ్ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ కెమెరాలు చిత్రీకరించే పుటేజీలను వన్‌టౌన్, టూటౌన్ పోలీస్‌స్టేషన్లకు అనుసంధానం చేసి అక్కడ ఏర్పాటు చేసిన మానిటర్ ద్వారా పరిశీలిస్తారు. ఎక్కడ ఏలాంటి అవాంఛనీయ సంఘటన చోటుచేసుకున్నా సీసీ కెమెరాల పుటేజీ ఆధారంగా బాధ్యులను అత్యంత సులువుగా గుర్తించే వెసులుబాటు పోలీసులకు దక్కింది.



ఏడుకోట్లతండ వద్ద అద్దంకి- నార్కట్‌పల్లి బైపాస్‌రోడ్డుపై ఏర్పాటు చేసిన సీసీలు

పటిష్టంగా పోలీస్ నిఘా



సీసీ కెమెరాలను ఏర్పాటుతో పోలీస్ భద్రత, పర్యవేక్షణ మరింతగా బలపడింది. ప్రధాన రోడ్లపై ట్రాఫిక్ సమస్యను గుర్తించడంతోపాటు అపరిచిత వ్యక్తుల కదలికలను పసిగట్టేందుకు సీసీకెమెరాలు ఉపయోగపడుతున్నాయి. పోలీస్ బందోబస్త్, పండుగల సమయాల్లో జరిగే ఉత్సవాలు, ఊరేగింపుల్లో అవాంఛనీయ సంఘటన లు జరగకుండా శాంతిభద్రతల పర్యవేక్షణ మరింత పటిష్టవంతంగా మారుతోంది.

- భిక్షపతి (వన్‌టౌన్ సీఐ, మిర్యాలగూడ)

వర్షంతో రైతుల్లో హర్షం

పెద్దవూర: మండల పరిధిలోని పర్వేదుల, నాయనివాని కుంట, జయరాం తండా, బట్టుగూడెం, సంగారం, పోతునూర్, పరిస గ్రామాల్లో మంగళవారం భారీ వర్షం కురిసింది. దీంతో మెట్ట పంటలకు జీవం పోసినట్లయింది. నెల రోజుల నుంచి వర్షం లేక మెట్ట పంటలు ఎండిపోయే దశకు చేరడంతో రైతులు ఆందోళన చెందారు. మంగళవారం కురిసిన వర్షంతో పంటపొలాల్లో నీళ్లు నిలవడంతో పాటు, చెరువులు, కుంటల్లో నీళ్లు రావటంతో రైతాంగాం హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా పెద్దవూరకు ఒక వైపు భారీ వర్షం కురవగా మరో వైపు చినుకు లేకపోవడంతో అక్కడి రైతులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. భారీ వర్షంతో వీధుల్లో వర్షపు నీరు భారీగా ప్రవహించింది.



పత్తి చేనులో వర్షపు నీళ్ళు నిలిచిన దృశ్యం



వీధుల్లో ప్రవాహిస్తున్న వర్షపు నీరు

కొమరం భీం అవార్డు అందుకొన్న చౌహాన్

దామరచర్ల : విద్యార్థులకు పోటీపరీక్షల కోసం హైదరాబాద్‌లో పృథ్వీస్ ఐఏఎస్ స్టడీ సర్కిల్‌ను ఏర్పాటు చేసి ఉచితంగా కోచింగ్ అందిస్తున్నాడు. ప్రజలకు చేసిన సేవలకుగాను గిరిజన దినోత్సవం సందర్భంగా మంగళవారం రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో పృథ్వీ కుమార్‌చౌహాన్‌కు హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి కొమరం భీం అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా చౌహాన్ మాట్లాడుతూ విద్యారంగంలో తనకున్న పదిహేనేళ్ల అనుభవంతో పేద విద్యార్థులు పోటీపరీక్షల్లో విజయం సాధించేలా ఉచితంగా కోచింగ్ ఇస్తున్నానని అన్నారు.



పృథ్వీకుమార్‌చౌహాన్‌ను సన్మానిస్తున్న హోంమంత్రి

కూరగాయల ధరలు

కిలోకు : టమాట రూ.50, వంకాయ 30, పచ్చిమిర్చి 60, బెండ 32, దొండ 20, దోసకాయ24, బీర 40, చిక్కుడు40, గోకర 30,ఆలుగడ్డ20, చామగడ్డ 40, ఉల్లిగడ్డ26, కీర40, క్యారెట్80, బీట్‌రూట్ 60.

మాంసం ధరలు (కిలోకు)

మటన్ కేజీ ధర - రూ.460
చికెన్ కేజీ ధర - రూ.146

గ్యాస్ సమాచారం

ఇండేన్: ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకున్న వెంటనే గ్యాస్ సరఫరా చేస్తారు.
ఫోన్ నెం : 9848824365

హెచ్‌పీ: ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకున్న వెంటనే గ్యాస్ సరఫరా చేస్తారు.
ఫోన్ నెం : 9666023456

సినిమాలు

రాఘవ	నక్షత్రం
శ్రీనివాస	ఫిదా
వెంకటేశ్వర	గౌతమ్‌నందా

● మిర్యాలగూడ టౌన్

పింఛన్ పొందటం ఉద్యోగి హక్కు

- ఉపాధ్యాయ సంఘాల జేఏసీ



ధర్నా నిర్వహిస్తున్న బీసీ విద్యార్థి సంఘం నాయకులు

మిర్యాలగూడ: విధి నిర్వహనలో సుదీర్ఘ కాలం సేవలందించిన ఉద్యోగికి పింఛన్ పొందటం సాధారణ హక్కుని తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు అన్నారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బక్కా శ్రీనివాసాచారి మాట్లాడుతూ ప్రభుత్వం సీపీఎస్ విధానాన్ని రద్దు చేయడంతో విశ్రాంత ఉద్యోగులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇటీవల రిటైర్ అయిన ఉద్యోగులకు పెన్షనరి బెనిఫిట్స్ స్వల్ప మొత్తంలో అందడంతో వారి కుటుంబ సభ్యులు రోడ్డున పడే పరిస్థితి దాపరించిదన్నారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నేతలు డి. గణేష్, జి. లచ్చయ్య, ఎల్. అంజయ్య, చిన వెంకన్న, అలి, శ్రీనివాసరావు, అమరయ్య, భిక్షమయ్య, అశోక్, చంద్రారెడ్డి, ప్రతాప్, హరి, శ్రీశైలం, గోపయ్య పాల్గొన్నారు.

మిర్యాలగూడ టౌన్: జనాభాలో మేమెంతో మాకంత రిజర్వేషన్లు కావాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీసీ విద్యార్థిసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాజుల లింగయ్య గౌడ్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఓబీసీల గణన చేపట్టాలని, చట్ట సభల్లో 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసగౌడ్ నేతృత్వంలో ఢిల్లీలో మహాప్రదర్శన నిర్వహిస్తున్నామన్నారు. ఆయన వెంట బీసీసంఘం కేంద్ర కమిటీ సభ్యుడు విక్రమ్‌గౌడ్, సత్తి, మల్లికార్జున్‌యాదవ్, పానుగంటి అజయ్, ఇంద్రం, శ్రీనివాస్, భాస్కర్ పాల్గొన్నారు.



దామరచర్లలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం



ఆర్డీవో కార్యాలయం వెనుక ధర్నా నిర్వహిస్తున్న ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు

దామరచర్ల : సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ మంగళవారం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. అనంతరం తహసీల్దార్ గణేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే స్పందించి కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో శిబిరం అధ్యక్షుడు భైరం బాలరాజు, నాయకులు గార్లాపు సత్యనారాయణ, శ్రీనివాసరెడ్డి, బొజ్యానాయక్, వెంకటేశ్వర్లు, సుజాత, నాగరాజు, శ్రీనివాసనాయుడు, సీపీఎం నాయకులు పాపానాయక్, దయానంద్ పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ ఆయకట్టులో...

ముందస్తు రబీకి సన్నాహాలు



- రైతుల అభిప్రాయం మేరకే ఆరుతడి పంటలు
- 15 నుంచి 18వేల హెక్టార్లలో ముందస్తు రబీ
- హైదరాబాద్ 'క్రీడా'లో అధికారుల నిర్ణయాలు

నల్లగొండ: ఎగువ ప్రాజెక్టుల నుంచి నాగార్జునసాగర్ రిజర్వాయర్‌కు వరద నీరొచ్చే అవకాశం కనుచూపు మేరలో కూడా కనిపించకపోవడంతో తెలంగాణ ప్రభుత్వం సాగర్ ఆయకట్టు స్థితిగతులపై ఓ అంచనాకు వచ్చింది. మంగళవారం నాడు హైదరాబాద్‌లోని మెట్ట పరిశోధనల కేంద్రం (క్రీడా)లో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా నుంచి వ్యవసాయాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు కీలకమైన నిర్ణయాలు తీసుకున్నారు. జిల్లా పరిధిలో ఆయకట్టులో 30వేల హెక్టార్లు ఉంది. ఇందులో ఆయకట్టులో కూడా బోరుబావుల కింద దాదాపు 12వేల హెక్టార్లలో వరిని సేద్యం చేశారు. మిగతా 15వేల నుంచి 18వేల హెక్టార్ల పరిస్థితిపై హైదరాబాద్ సమావేశంలో సమీక్ష చేశారు. సాగర్ రిజర్వాయర్‌పై ఆశలు సన్నగిల్లుతున్నప్పటికీని రైతుల కోరిక, అభిప్రాయాల మేరకు సెప్టెంబర్ మొదటి వారం వరకు వేచి చూడనున్నారు. ఆ తర్వాత రైతుల ప్రయోజనం మేరకు పలు కీలకమైన నిర్ణయాలు తీసుకోనున్నారు. సెప్టెంబర్ మొదటి వారం తర్వాత 15 నుంచి 18వేల హెక్టార్లలో ఆరుతడి పంటలు వేసేలా రైతులను ప్రోత్సహించనున్నారు. ఇందుకు సంబంధించి వ్యవసాయ శాఖ విత్తనాలను సిద్ధం చేసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్‌తోపాటు పలువురు ఉన్నతాధికారులు జిల్లా వ్యవసాయాధికారులకు సూచనలు ఇచ్చారు. ముందస్తు రబీకి వెళ్ళినట్లయితే అందుకు అనుగుణంగా ప్రత్యేక వ్యవసాయ ప్రణాళికను రూపొందించాల్సి ఉంటుంది. ఇందుకు అధికారులు సన్నద్ధం కావాలని ఆదేశిలిచ్చారు. ఈ ఆగస్టు ఆఖరి నాటికే వరి సేద్యంకు గడువు ఉంటుం ది. ఇప్పటికే ఆయకట్టు ప్రాంతంలో నారుమల్లు ముదిరిపోయాయి. ఈ లోగా వరద నీరు వస్తే, సాగర్ నుంచి నీరు విడుదలైతే ఆయకట్టులో వరినాట్లు వేసే అవకాశాలుంటాయి. ఇక ఆ పరిస్థితి కనిపించకపోవడంతో సెప్టెంబర్ మొదటి వారం తర్వాత ముందస్తు రబీకి వ్యవసాయ శాఖ వెళ్ళనుంది. ఇందుకు రైతుల్లో కూడా చైతన్యం తీసుకురావడం, వారిని ఆరుతడి పంటల వైపు అడుగులు వేసే చూడనున్నారు. ఇందుకు సంబంధించి త్వరలోనే కరపత్రాలతోపాటు వాల్ పోస్టర్‌ను కూడా సిద్ధం చేసి ఆయా ప్రాంతాల్లో రైతులను ప్రోత్సహించనున్నారు. కర్ణాటక, మహారాష్ట్రాల్లో పూర్తి గా వర్షాలు మందగమనం పట్టడం, దిగువ ప్రాజెక్టులకు నీళ్ళు విడుదల చేసేలా ఆ రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోకపోవడం చూస్తుంటే ఇప్పట్లో సాగర్ ఆయకట్టుకు నీరు వచ్చేలా కనిపించడం లేదు. ఇక తెలంగాణ ప్రభుత్వం కనీసం తాగునీటి అవసరాలకైనా 15టీఎంసీల నీటిని విడుదల చేయాలని ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేసిన విషయం తెలిసిందే. మంచినీటి అవసరాల కోసమే ప్రస్తుతం సాగర్‌లో నీటిని నిల్వలు ఉన్న నేపథ్యంలో ఆయకట్టులో వరి సేద్యమనేది ఈ ఖరీఫ్‌లో సాధ్యమయ్యేలా కనిపించడం లేదు. ముందస్తు రబీకి వెళ్లినట్లయితే రైతులు కొంత లో కొంతైనా గట్టెక్కే అవకాశాలుంటాయనేది ప్రభుత్వ భావన. సాగర్ ప్రాజెక్టులో ప్రస్తుతం 500 అడుగుల నీటి నిల్వలు మాత్రమే ఉన్నాయి. ఈ నీరు మంచి నీటి అవసరాలకే ఉపయోగించనున్నారనేది తెలిసిందే. ఇక జిల్లాలో సంమృద్ధిగా వానలు కురవడం లేదు. కేవలం మెట్ట పంటలకు మాత్రమే జీవం పోసే విధంగా వానలు అడపాదడపా కురుస్తున్నాయి. జూన్ 1 నుంచి ఇప్పటి వరకూ 248.5 మి.మీ వర్షపాతానికి గానూ 228.1 మి.మీ. వర్షపాతం మాత్రమే నమోదైంది. అంటే ఇంకా 8.2 శాతం వర్షపాతం లోటుగా ఉంది. ఈ నేపథ్యంలో చెరువులు వెలవెలబోతుండటంతో మెట్ట ప్రాంతాల్లోని బోరుబావుల ప్రాంతాలతోపాటు ఆయకట్టులోని బోరుబావుల కింద కేవలం 23వేల హెక్టార్లలో మాత్రమే వరి సేద్యమైంది. దీనివల్ల ఆయకట్టులో ముందస్తు రబీకి వెళ్ళి రైతులను గట్టెక్కించాలన్న ఆలోచనతో ప్రభుత్వం ఉంది. ఇందుకు అనుగుణంగా హైదరాబాద్‌లోని మెట్ట పరిశోధన కేంద్రంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్, జిల్లా వ్యవసాయాధికారులు వ్యవసాయ రంగంలో నిపుణులు, శాస్త్రవేత్తలు ఆయకట్టు రైతాంగంపై దృష్టి సారించిందని చెప్పవచ్చు.

కార్మికులకు న్యాయం జరిగే వరకు పోరాటం

- సీపీఎం రాష్ట్ర నాయకుడు జూలకంటి రంగారెడ్డి

నల్లగొండ టౌన్: విద్యుత్ మరమ్మతు కేంద్రాల్లో పని చేసే కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజ్ చేసేంత వరకు వారికి అండగా ఉండి పోరాడతామని సీపీఎం రాష్ట్ర నాయకుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఎస్‌పీఎం సెంటర్‌లో కార్మికుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్స్ రిపేరింగ్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ రోడ్ లోని సబ్ స్టేషన్ ఎదుట గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న ధర్నా శిబిరాన్ని మంగళవారం ఆయన సందర్శించి ఎస్‌పీఎం కార్మికులకు తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. అనంతరం ధర్నానుద్దేశించి ఆయన మాట్లాడుతూ ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతు కేంద్రాల్లో పని చేసే కార్మికులందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఎన్నో ఏళ్లుగా చాలీ చాలని వేతనాలతో మరమ్మతు కేంద్రాల్లో పని చేస్తున్నప్పటికీ ఈపీఎఫ్, ఈఎస్ఐ వంటి సౌకర్యాలను కల్పించకపోవడం శోచనీయమన్నారు. 2006 నోటిఫికేషన్‌లో అర్హత పొందిన ఎస్‌పీఎం కార్మికులు ఇంటర్వ్యూలలో పాసైనప్పటికీ ఈపీఎఫ్, ఈఎస్ఐ లేదన్న సాకుతో ఉద్యోగాలు ఇవ్వలేదన్నారు. మరమ్మతు కేందాల్లో పని చేస్తున్న కార్మికులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చే శారు. అనంతరం



విద్యుత్ కార్మికులనుద్దేశించి మాట్లాడుతున్న జూలకంటి

కార్మికులు సీపీఎం సదాశివారెడ్డికి వినతి పత్రం సమర్పించారన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వి.వెంకటేశ్వర్లు, డీవైఎఫ్ఐ అధ్యక్షుడు రవినాయక్, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి శంకర్‌నాయక్, తెలంగాణ రాష్ట్ర ట్రాన్స్‌ఫార్మర్ రిపేరింగ్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొమ్మకంటి జానకిరాములు, జిల్లా అధ్యక్షుడు ఎ.మల్లారెడ్డి, కార్యదర్శి పి.అచ్చిరెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు ఎ.వెంకట్ రెడ్డి, ఎస్.మల్లేష్, సూర్యాపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టి.శ్రీనివాస్, కె.శ్రీను పాల్గొన్నారు.

15నుంచి ఆందోళనలు : జూలకంటి

నల్లగొండ రూరల్: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు ఈ నెల 15నుంచి 20వరకు ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం దొడ్డి కొమరయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా చేపట్టే ఆందోళన, నిరసన కార్యక్రమంలో భాగంగానే జిల్లాలో ఆందోళన, నిరసన కార్యక్రమం చేపట్టాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నిత్యావసర సరుకుల ధరలు తగ్గిస్తామని చెప్పి అమలు చేయలేదన్నారు. జీఎస్‌టీ వల్ల పేద ప్రజల పైనే భారం పడిందని, నోట్ల రద్దుతో పేదలకు ఒరిగిందేమీ లేదని విమర్శించారు. ప్రభుత్వాలు తమ విధానాలను మార్చుకుని ప్రజల జీవన విధానాలకనుగుణంగా పాలన కొనసాగించాలని, లేని పక్షంలో ఉద్యమాలు దశల వారీగా చేపడతామన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, బండా శ్రీశైలం, ఎండి.సలీం, పాలడుగు నాగార్జున, సిహెచ్ లక్ష్మినారాయణ, కె.నాగిరెడ్డి, వి.వెంకటేశ్వర్లు, కె.ఆనంద్, ప్రభావతి, ప్రమీల, మురళి, కె.శ్రీను, నగేష్ పాల్గొన్నారు.

'విమోచన' నిర్వహణకు ప్రత్యేక కార్యాచరణ

బీజేపీ జిల్లా అధ్యక్షుడు నూకల నర్సింహారెడ్డి

నల్లగొండ టౌన్: తెలంగాణ విమోచన దినోత్సవం సెప్టెంబర్ 17ను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ముందుకు సాగనున్నట్లు బీజేపీ జిల్లా అధ్యక్షుడు నూకల నర్సింహారెడ్డి తెలిపారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం లభిస్తే హైదరాబాద్‌కు మాత్రం 1948 ఆగస్ట్ 17న నిజాం పాలన నుంచి విముక్తి లభించిందన్నారు. అందుకే సెప్టెంబర్ 17 విమోచన దినోత్సవ వేడుకలను ప్రభుత్వమే నిర్వహించాలని బీజేపీ మొదటి నుంచి డిమాండ్ చేస్తూ వస్తుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్యమ సమయంలో అధికారంలోకి వచ్చాక విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని చెప్పిన సంఘటనలు కోకొల్లలుగా ఉన్నాయన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారంలోకి వచ్చాక విమోచన దినోత్సవాన్ని విస్మరించారని, ఎవరిని సంతోష పెట్టేందుకు ఈ వేడుకలకు దూరంగా ఉంటున్నారనేది ప్రజలందరికీ తెలుసునన్నారు. అందుకే భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకత్వం ఒత్తిడి తెచ్చేందుకు కార్యాచరణను రూపొందించిందన్నారు. అందులో భాగంగా ఈ నెల 9న అధికారికంగా ప్రభుత్వమే విమోచన దినోత్సవాన్ని నిర్వహించాలని డిమాండ్ చేస్తూ తహసీల్దార్లకు, 16న జిల్లా కలెక్టర్లకు వినతి పత్రాలు సమర్పించనున్నట్లు తెలిపారు. ఆగస్టు 25 నుంచి 30వ తేదీ వరకు యువమోర్చా ఆధ్వర్యంలో 10వ తరగతి, ఇంటర్ విద్యార్థులకు వ్యాస రచన పోటీలు, విజేతలకు బహుమతుల ప్రదానం నిర్వహిస్తామన్నారు. అన్ని మోర్చాలు భాగస్వామ్యం కానున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 1నుంచి 7తేదీల్లో అన్ని అసెంబ్లీ కేంద్రాల్లో రన్ ఫర్ భారత్ కార్యక్రమాన్ని, 7నుంచి 10వరకకు ఆర్డీఓ కార్యాలయంలో ధర్నా కార్యక్రమాలు చేపడతామన్నారు. 10నుంచి 16వరకు నిజాం అకృత్యాలు జరిగిన స్థలాల్లో కార్యక్రమాలు, అందుకు వ్యతిరేకంగా పోరాడిన స్వాతంత్ర్య సమర యోధులను సన్మానించనున్నట్లు తెలిపారు. 17న అన్ని



సమావేశంలో మాట్లాడుతున్న నూకల నర్సింహారెడ్డి

పోలింగ్ బూత్‌లలో ఎగుర వేయటమేగాకుండా అదే రోజు సాయంత్రం రాష్ట్రంలోని ఓ ప్రధాన నగరంలో భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో నాయకులు బాకి పాపయ్య, పోతెపాక సాంబయ్య, నూకల వెంకట్‌నారాయణ రెడ్డి, రమేష్, చనమోని రాములు, జితేందర్ రెడ్డి, బంటు సైదులు, ఎరెడ్ల శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.


మినీ లోకం



మీ పార్టీకే ఓటేశాం..సాక్ష్యంగా ఒక సెల్ఫీ కూడా తీసుకుంటాం సార్!

మంచి మాట

తెలివిగల వారు ఎప్పుడూ కూడా ఇతరులు వైఫల్యం పొందిన చోట నుంచి విజయాన్ని సాధించడం ప్రారంభిస్తారు.



● ఎల్‌స్టోన్

సమాచారం

విద్యార్థి నిరుద్యోగ జేఏసీ జిల్లా అధ్యక్షుడిగా రవి



నల్లగొండ విద్య: నిరుద్యోగ జేఏసీ జిల్లా నూతన అధ్యక్షుడిగా నీలకంఠం రవి, ప్రధాన కార్యదర్శిగా రావిరాల వరప్రసాద్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎన్నుకున్నట్లు వారు పేర్కొన్నారు.

ఎంజీయూలో ముగిసిన ఉద్యోగ మేళా



అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న దృశ్యం

నల్లగొండ విద్య: మహాత్మాగాంధీ యూనివర్సిటీలో డిస్కవరీ ల్యాబ్స్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో యూనివర్సిటీ సైన్స్ కళాశాలలు మంగళవారం ప్లేస్‌మెంట్ డ్రైవ్‌ను నిర్వహించారు. ఈ ఉద్యోగ మేళాకు 30 మంది విద్యార్థులు హాజరు కాగా కంపెనీ ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ప్లేస్‌మెంట్ అధికారి డా.సబినారేచల్ హెరాల్డ్, డిస్కవరీ ల్యాబ్స్ ప్రతినిధులు హెచ్‌ఆర్ నరేష్, ధనుంజయ, ప్రిన్సిపల్ వసంత, వైస్ ప్రిన్సిపల్ కల్యాణి, అన్నపూర్ణభట్టి, రూప పాల్గొన్నారు.

రేపు ఏఐవైఎఫ్ కౌన్సిల్ సమావేశం

నల్లగొండ అర్బన్: ఏఐవైఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశం ఈ నెల 10న ఉదయం 11 గంటలకు జిల్లా కేంద్రంలోని మఖ్దూమ్ భవన్‌లో జరుగుతుందని ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి టి.వెంకటేశ్వర్లు తెలిపారు. సభ్యులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

ఇక భూ రికార్డులు పక్కాగా..

- గ్రామం యూనిట్‌గా సర్వేకు నిర్ణయం
- ప్రతి సెంట్ భూమిపై స్పష్టత కోసం కార్యాచరణ
- పూర్తి వివరాల సేకరణతో ఆన్‌లైన్‌లో నమోదు
- రికార్డుల ప్రక్షాళనతో తగ్గనున్న వివాదాలు
- పారదర్శకంగా భూముల క్రయ, విక్రయాలు
- సర్వే పూర్తయ్యాకే కొత్త పాస్ పుస్తకాలు

(నల్లగొండ)

సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేసేందుకు ఇటీవల రైతు సమగ్ర సర్వే పూర్తి చేసిన ప్రభుత్వం, అందుకు అనుబంధంగా భూ రికార్డులను సమగ్ర పరిశీలించి ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు నిర్ణయించింది. దానిలో భాగంగా జిల్లాల్లో భూముల రికార్డులన్నీ ప్రక్షాళించే ప్రయత్నాలు సాగుతున్నాయి. అందుకు ప్రభుత్వం గ్రామాన్ని యూనిట్‌గా తీసుకొని త్వరలో సర్వే ప్రారంభించనుంది.

జిల్లాలోని భూముల నిగ్గు తేల్చడమే గాక వాటి వివరాలన్నింటినీ గ్రామ సభల్లో ప్రదర్శించాలని నిర్ణయించింది. భూముల క్రయ విక్రయాల్లో పారదర్శ తెచ్చేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఈ సర్వే కొనసాగనుంది. స్పెషల్ డ్రైవ్ ద్వారా ప్రత్యేక కార్యక్రమం చేపట్టనుంది. పట్టాదారు పాస్ పుస్తకాలు, పహాణీలు మరింత సరళంగా ఉండేందుకు మార్గదర్శకాలు విడుదల చేయనుంది. బ్యాంకు లావాదేవీల మాదిరిగానే భూ రికార్డుల నిర్వహణ కూడా ఉండాలని ప్రభుత్వం భావిస్తోంది. భూ రికార్డులను ప్రక్షాళించడంతోపాటు భవిష్యత్‌లో లావాదేవీలు సరళంగా నిర్వహించేందుకు వ్యూహాన్ని ఖరారు చేయనుంది.

రికార్డుల ప్రక్షాళనకు స్పెషల్ డ్రైవ్

జిల్లాలో రికార్డుల ప్రక్షాళనకు అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నారు. జిల్లాలోని 31 మండలాల్లోని 565 రెవెన్యూ గ్రామాల్లో గ్రామాన్ని యూనిట్‌గా తీసుకొని సర్వే నిర్వహిస్తారు. నల్లగొండ, మిర్యాలగూడ, దేవరకొండ రెవెన్యూ డివిజన్లలో కార్యక్రమాన్ని కొనసాగించనున్నారు. ఇటీవల రైతు సమగ్ర సర్వే సందర్భంగా 9లక్షల ఎకరాలు సాగులో ఉన్నట్లు చూపించారు. ఈ లెక్కలన్నీ వచ్చే ఏడాది నుంచి అమల్లోకి రానున్న ఉచిత ఎరువుల పథకానికి ఉపయోగపడనుంది. అందుకు భిన్నంగా ప్రభుత్వం భూ రికార్డుల ప్రక్షాళనను చేపట్టనుంది. ఈ కార్యక్రమం ద్వారా నూతన పాస్ బుక్‌లు అందించనున్నారు. ప్రతి మూడు గ్రామాలకు ఓ ఇన్‌చార్జి నియమించి స్పెషల్ డ్రైవ్‌ను చేపట్టనున్నారు. రైతు సమగ్ర సర్వేకు సంబంధించి అది ఉచిత ఎరువుల పథకానికి ఉపయోగపడుతుండగా ఆ సమాచారానికి రెవెన్యూ రికార్డులో ఉన్న సమాచారానికి పొంతన ఉండటం లేదు. 60వేల ఎకరాల్లో మాత్రమే తోటలు ఉన్నట్లు సర్వేలో తేలింది. అయితే హార్టికల్చర్ అధికారుల వద్ద రికార్డులు చూస్తే 1లక్షా 50వేల ఎకరాల వరకు తోటలు ఉన్నాయి. ఈ విధంగా భిన్నమైన లెక్కలు ఉండటంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. దీన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి సెంట్ భూమిని రికార్డులో భద్రపరిచేలా అధికారులు చర్యలు తీసుకోనున్నారు. బ్యాంకులో ఉన్న పాస్ బుక్‌లో భూమి అధికంగా కనిపిస్తుండగా వాస్తవంగా అంత భూమి కనిపించడం లేదు. దీంతో కూడా బ్యాంకు రుణాల పంపిణీలో అక్రమాలు చోటు చేసుకుంటున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. కలెక్టరేట్‌లోని రికార్డుల్లో ఉన్న రైతుల లెక్కలకు, వ్యవసాయ శాఖ లెక్కలకు తేడాలు ఉన్నాయి. రెవెన్యూ అధికారులు నల్లగొండ జిల్లాలో నాలుగున్నర లక్షల మందిని చూపిస్తుండగా, రైతు సమగ్ర సర్వేలో మూడున్నర లక్షల మంది లెక్కల్లోకి వచ్చారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మొత్తం ఏడున్నర లక్షల మంది ఉన్న నేపథ్యంలో నల్లగొండ జిల్లాలో ఉన్న రైతుల లెక్కల్లో కూడా గందరగోళ పరిస్థితులు ఉన్నాయి. ప్రభుత్వ భూములు, ప్రైవేటు ఎంత అనేది లెక్క తేల్చడం కోసం నూతన విధానాన్ని ప్రభుత్వం అమల్లోకి తీసుకొస్తోంది.

ప్రతి రెవెన్యూ గ్రామంపై దృష్టి

నల్లగొండ జిల్లాలో 565 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి. ప్రతి రెవెన్యూ గ్రామంపై అధికార యంత్రాగం దృష్టి సారించి



భూముల లెక్కలు తేల్చనున్నారు. సంక్షేమ పథకాల కోసం చేసిన లెక్కలకు తాజాగా నిర్వహించే సర్వేకు భిన్నమైనది. భూముల క్రయ, విక్రయాల్లో తేడాలు లేకుండా ఉండేందుకు, వివాదాలు లేకుండా చేయడం, భవిష్యత్‌లో ప్రతీసారి సర్వే కోసం ఆ శాఖ చుట్టూ తిరగకుండా ఉండేందుకు రికార్డులను పకడ్బందీ చేయనున్నారు. త్వరలో సర్వే తేదీలను ప్రభుత్వం ప్రకటించనుంది. 15 రోజుల పాటు జరిగే ఈ సర్వేలో గ్రామస్థులు, రైతు సంఘాలు భాగస్వామ్యం కానున్నాయి.

సర్వేను ఆధునిక, సాంకేతిక పరికరాలతో నిర్వహించనున్నారు. అందుకు పలు ఏజెన్సీల సహకారం కూడా అధికారులు తీసుకోనున్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న పట్టాదారు పాస్ పుస్తకాలు, పహాణీలు గందరగోళంగా ఉన్న నేపథ్యంలో ప్రత్యేకంగా ప్రొఫార్మాలు రూపొందించి వివరాలు సేకరించనున్నారు. ప్రతి భూమికి ప్రత్యేక నెంబర్‌ను కేటాయించి అవసరమైతే వాటికి హద్దురాళ్లు పాతనున్నారు. సర్వే పూర్తయ్యాకే కొత్త పాస్ పుస్తకాలు ఇస్తారు. గ్రామ స్థాయిలో ఉన్న రికార్డులే సీసీఎల్‌ఏ దగ్గర ఉండాలని, ప్రతి మార్పును ఆన్‌లైన్‌లో భద్ర పరచాలని, రికార్డులో మార్పులు చేయగానే రైతులకు ఎస్‌ఎంఎస్ రూపంలో పంపించేందుకు కూడా అధికారులు నిర్ణయం తీసుకున్నారు. మొత్తానికి ప్రభుత్వం వరుసగా నిర్వహిస్తున్న సర్వేలు చివరికి ఏ మేరకు రైతులకు ప్రయోజనం చేకూరుస్తాయో భవిష్యత్‌లో తేలనుంది.



కవి మేరెడ్డికి తెలుగు యూనివర్సిటీ కీర్తి పురస్కారం

నల్లగొండ విద్య: కవి, రచయిత మేరెడ్డి యాదగిరిరెడ్డికి 2016 సంవత్సరానికి గాను తెలుగు యూనివర్సిటీ కీర్తి పురస్కారం లభించినట్లు యూనివర్సిటీ రిజిస్ట్రార్ వి.సత్తిరెడ్డి లేఖ ద్వారా సమాచారం అందించారు. సృజనాత్మక సాహిత్య విభాగంలో పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ నుంచి ఈ పురస్కారాన్ని ప్రదానం చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ నెలలోనే జరగనున్న కార్యక్రమంలో మేరెడ్డిని సన్మానించి సత్కరించనున్నారు. గతంలో మేరెడ్డి యాదగిరిరెడ్డి రచనలకు అక్కినేని నాగేశ్వర్‌రావు లిటరసీ అవార్డ్, గోల్డ్ మెడల్, వంగూరి ఫౌండేషన్ అమెరికా అంతర్జాతీయ కథా పురస్కారం, తేజ సంస్థ నానీల పురస్కారాలు లభించాయి. వృత్తి పరంగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు ఆయనకు దక్కాయి. మేరెడ్డికి కీర్తి పురస్కారం లభించడంపట్ల డాక్టర్ నోముల సత్యనారాయణ, డాక్టర్ సుంకిరెడ్డి నారాయణరెడ్డి, కూరెళ్ల విఠలాచార్య, బైరెడ్డి కృష్ణారెడ్డి, పున్న అంజయ్య, ఎలికట్టె శంకర్, రాములు, పలువురు సాహితీవేత్తలు అభినందనలు తెలిపారు.

ఆర్టీసీకి కలిసొచ్చిన రాఖీ

నల్లగొండ డివిజన్‌కు రూ.15 లక్షల ఆదాయం
సూర్యాపేట డివిజన్‌కు రూ.13 లక్షలు

(నల్లగొండ అర్బన్)



టీఎస్ ఆర్టీసీకి రాఖీ పౌర్ణమి కలిసొచ్చింది. పండుగను దృష్టిలో ఉంచుకుని ముందస్తుగా ప్రయాణికుల సౌకర్యార్థం ఆర్టీసీ అధికారులు అదనపు బస్సు సర్వీసులు నడిపారు. రాఖీ పర్వదినం సందర్భంగా నల్లగొండ డివిజన్ పరిధిలోని నాలుగు డిపోల్లో సోమవారం అదనంగా రూ.15 లక్షల ఆదాయం సమకూరింది. సాధారణ రోజుల్లో రూ.45 లక్షల నుంచి రూ.46 లక్షల మధ్య ఆదాయం వచ్చేది. రాఖీ పౌర్ణమి రోజు రూ.60 లక్షల ఆదాయం సమకూరింది. సూర్యాపేట డివిజన్‌కు అదనంగా రూ.13 లక్షల ఆదాయం వచ్చింది. ఈ డివిజన్‌లో సాధారణ రోజుల్లో రూ.32 లక్షల ఆదాయం వచ్చేది. రాఖీ సందర్భంగా రూ.45 లక్షలు సమకూరాయి. జిల్లాల విభజన తర్వాత ఆర్టీసీని రెండు డివిజన్లుగా ఏర్పాటు చేశారు. నల్లగొండ, సూర్యాపేట డివిజన్లు కొనసాగుతున్నాయి. నల్లగొండ డివిజన్ పరిధిలో నాలుగు డిపోలు నల్లగొండ, మిర్యాలగూడ, దేవరకొండ, నార్కట్‌పల్లి ఉన్నాయి. సూర్యాపేట డివిజన్ పరిధిలో మూడు డిపోలు సూర్యాపేట, కోదాడ, యాదగిరిగుట్ట డిపోలు ఉన్నాయి. రెండు డివిజన్లు నల్లగొండ రీజనల్ మేనేజర్ పరిధిలో పని చేస్తున్నాయి. రాఖీ పండుగ ముందు వరుసగా మూడు రోజులు పాఠశాలలు, కళాశాలలకు సెలవులు రావడంతో ప్రయాణికుల రద్దీ కూడా పెరిగింది. దీన్ని దృష్టిలో ఉంచుకొని ఆర్టీసీ అధికారులకు రద్దీ రూట్లలో అదనపు బస్సు సర్వీసులు, నల్లగొండ-హైదరాబాద్ నాన్ స్టాప్ బస్ సర్వీసులు అధికం నడిపారు. అంతేగాక స్పెషల్ సర్వీసులు సైతం నడిపారు. దీంతో ప్రయాణికులు ఆర్టీసీ బస్సుల్లోనే అధికంగా ప్రయాణించారు. ప్రైవేట్ వాహనాల చార్జి అధికంగా ఉంటుండటంతో ఎక్కువ మంది ఆర్టీసీ వైపే మొగ్గు చూపారు.

నల్లగొండ డిపోలో...

నల్లగొండ డివిజన్ పరిధిలోని నల్లగొండ డిపోలో సాధారణ రోజుల్లో రూ.15 లక్షల నుంచి రూ.16 లక్షల మధ్య ఆదాయం వచ్చేది. రాఖీ సందర్భంగా ఈ డిపోలో రూ.22 లక్షల ఆదాయం వచ్చింది. అదనంగా రూ.7 లక్షలు సమకూరాయి. ఈ డిపోలో 112 ఆర్టీసీ బస్సులు, 34 అద్దె బస్సులు నడుస్తున్నాయి. సాధారణ రోజుల్లో ఈ డిపో బస్సులు 60 వేల కి.మీ. తిరుగుతాయి. రాఖీ రోజు మాత్రం 72 వేల కి.మీ. తిరిగి ప్రయాణికులను గమ్యాలకు చేరవేశాయి.

మిర్యాలగూడ డిపో: ఈ డిపోలో సాధారణ రోజుల్లో రూ.14 లక్షల ఆదాయం వచ్చేది. రాఖీ సందర్భంగా రూ.18.50 లక్షలు ఆదాయం లభించింది. అదనంగా రూ.4.50 లక్షలు సమకూరాయి. డిపోలో 122 బస్సులు నడుస్తున్నాయి. సాధారణ రోజుల్లో సుమారు 49 వేల కిలో మీటర్లు తిరిగే బస్సులు పండుగ రోజు 55 వేల కిలోమీటర్లు తిరిగాయి.

దేవరకొండ డిపో : ఈ డిపోలో సాధారణ రోజుల్లో రూ.12 లక్షల ఆదాయం వచ్చేది. పండుగ రోజు రూ.16 లక్షల ఆదాయం సమకూరింది. అదనంగా రూ.4 లక్షలు లభించాయి. ఈ డిపోలో 108 బస్సులు ఉన్నాయి. మామూలు రోజుల్లో 40 వేల కి.మీ.లు ప్రయాణిస్తుండగా, రాఖీ రోజు 47 వేల కి.మీలు నడిచాయి.

నార్కట్‌పల్లి డిపో: ఈ డిపోలో రోజువారీ ఆదాయం రూ.5 లక్షలు. రాఖీ సందర్భంగా రూ.7.90లక్షలు సమకూరాయి. అదనంగా రూ.2.90 లక్షలు వచ్చాయి. డిపోలో 58 బస్సులు ఉండగా, నిత్యం 20 వేల కి.మీ.లు ప్రయాణిస్తున్నాయి. రాఖీ రోజు 26 వేల కి.మీ.లు ప్రయాణించాయి.

సూర్యాపేట డిపో: సూర్యాపేట డివిజన్ పరిధిలోని సూర్యాపేట డిపోలో రోజువారీ ఆదాయం రూ.11 లక్షలు. రాఖీ సందర్భంగా ఈ డిపోలో రూ.18.50లక్షల ఆదాయం వచ్చింది. రూ.7.50లక్షలు అదనంగా సమకూరాయి. ఈ డిపోలో మొత్తం 119 బస్సులు నడుస్తున్నాయి.

కోదాడ డిపో : ఈ డిపో రోజువారీ ఆదాయం రూ.9.50లక్షలు. రాఖీ రోజు రూ.14.50 లక్షల ఆదాయం వచ్చింది. రూ.4.50లక్షలు అదనపు సమకూరాయి. ఈ డిపోలో మొత్తం 94 బస్సులు ఉన్నాయి.

యాదగిరిగుట్ట డిపో: ఈ డిపోలో సాధారణ రోజుల్లో రూ.11 లక్షల ఆదాయం వచ్చేది. రాఖీ రోజు రూ.14.87 లక్షల ఆదాయం వచ్చింది. అదనంగా రూ.3.87లక్షల ఆదాయం సమకూరింది. ఈ డిపోలో 113 బస్సులు నడుస్తున్నాయి.

● యాదాద్రి సమాచారం



ఉదయం : 4.00 గంటలకు సుప్రభాతం, 4.30: బిందెతీర్థం, ఆరాధన, 5.00 బాలభోగం, 5.30: సర్వ దర్శనాలు ప్రారంభం, 7.30: నిజాభిషేకం, 8.15: సహస్ర నామార్చన, 8.45 సర్వ దర్శనాలు, సుదర్శన నారసింహ యాగం 10.30 నిత్య కల్యాణోత్సవం, **మధ్యాహ్నం :** 12.00 స్వామివారి మహా నివేదన, 1:00 దర్శనాలు తిరిగి ప్రారంభం, **సాయంత్రం :** 4.00 ప్రత్యేక దర్శనాలు, 5:00 ఉభయ దర్శనాలు, 6.00 : అలంకార తిరువీధి సేవ, **రాత్రి :** 7.00 మూలవరులకు ఆరాధన, 7.30: సహస్రనామార్చన, 8.15: దర్శనాలు తిరిగి ప్రారంభం, 9.00: నివేదన, 9.30: శయనోత్సవ దర్శనం, 9.45: ద్వార బంధనం.

● సాగర్ సమాచారం




నాగార్జునసాగర్ :

నిల్వ సామర్థ్యం : 590.00 (అడుగులు)
ప్రస్తుతం : 500.40 (అడుగులు) (115.94 టీఎంసీలు)

నీటి విడుదల


ఎడమ కాల్వ : నిల్
కుడి కాల్వ : నిల్
జలవిద్యుత్ కేంద్రం : నిల్
ఎస్‌ఎల్‌బీసీ : 327 క్యూసెక్కులు
అవుట్ ఫ్లో : 621 క్యూసెక్కులు
ఇన్‌ఫ్లో : నిల్
శ్రీశైలం నీటిమట్టం : 778.10 అడుగులు

● మూసీ సమాచారం




నిల్వ సామర్థ్యం : 645 అడుగులు
ప్రస్తుతం : 632.50 అడుగులు
ఇన్‌ఫ్లో : నిల్
అవుట్‌ఫ్లో : 40 క్యూసెక్కులు

● పులిచింతల సమాచారం



పూర్తిస్థాయి నీటి నిల్వ: 45 టీఎంసీలు
ప్రస్తుత నీటి నిల్వ : 2.09 టీఎంసీలు
ఇన్‌ఫ్లో : 316 క్యూసెక్కులు
అవుట్ ఫ్లో : 1080 క్యూసెక్కులు

● శాలిగౌరారం ప్రాజెక్టు



శాలిగౌరారం ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటి మట్టం 21అడుగులు కాగా, 20.5 అడుగులుగా నమోదైంది.

ప్రభుత్వ విద్యకు జై

● ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పెరిగిన విద్యార్థుల సంఖ్య

● ఉచిత అడ్మిషన్లు, పుస్తకాలు..

● ఫలించిన ప్రభుత్వ వ్యూహం

● ఉమ్మడి జిల్లాలోని 29 కళాశాలల్లో పెరిగిన 1,432 మంది విద్యార్థులు

● కళాశాలలను వేధిస్తున్న అధ్యాపకుల కొరత

(కోదాడ)

టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, కేజీ టు పీజీ ఉచిత విద్యకు శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా ప్రభుత్వ కళాశాలలో చేరే ఇంటర్ విద్యార్థులకు ఉచిత అడ్మిషన్లు, పుస్తకాలు అందజేయనున్నట్లు గత సంవత్సరం ప్రభుత్వం ప్రకటించింది. అంతేకాక అడ్మిషన్ ఫీజు కూడా రద్దు చేసింది. ఇదిలా ఉంటే ప్రభుత్వ పాఠశాలలో చేరే పేద విద్యార్థులకు, పదో తరగతి వరకు ఉచిత పాఠ్యపుస్తకాలను పంపిణీ చేసింది. అదే తరహాలో ప్రభుత్వ కళాశాలలో చేరే ఇంటర్ విద్యార్థులకు ఉచిత అడ్మిషన్లు, పుస్తకాలను ఇచ్చింది. దీంతో ప్రభుత్వం అనుకున్న లక్ష్యం నెరవేరినట్లయింది. అందుకు ఈ విద్యా సంవత్సరంలో ఉమ్మడి జిల్లాలో ఉన్న 29 ప్రభుత్వం జూనియర్ కళాశాలలో పెరిగిన విద్యార్థుల సంఖ్యను నిదర్శనంగా చెప్పవచ్చు. జిల్లాలోని 29 కళాశాలలో గత సంవత్సరం పోల్చితే ఈ విద్యా సంవత్సరంలో 1,432 మంది విద్యార్థులు అదనంగా చేరినట్లు సమాచారం. విద్యార్థుల ఇంటర్‌లో చేరేందుకు ఇంకా రెండు రోజుల సమయం ఉంది. ఈ నేపథ్యంలో కళాశాలలో చేరే విద్యార్థుల సంఖ్య ఇంకొంత పెరిగే అవకాశం ఉంది. ప్రభుత్వ విద్య బలోపేతం అవుతుందనటానికి విద్యార్థుల సంఖ్య పెరగటమే నిదర్శనమని పలువురు నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కాగా ఖాళీగా ఉన్న అధ్యాపకుల పోస్టులను నింపితే విద్యార్థుల సంఖ్య మరింత పెరుగుతుందని వారు సూచిస్తున్నారు.

ఉమ్మడి జిల్లాలో 29 కళాశాలలు.. 9,733 మంది విద్యార్థులు

ఉమ్మడి జిల్లాలో గత సంవత్సరం మొదటి సంవత్సరంలో 8,301 మంది విద్యార్థులు చేరారు. ఈ విద్యా సంవత్సరం(2017-18)లో ఇప్పటికే 9,733 మంది విద్యార్థులు ప్రవేశాలు తీసుకున్నారు. ఇది ఇంకా పెరిగే అవకాశం ఉంది. నల్లగొండ జిల్లాలో 11 ప్రభుత్వ జూనియర్ కళాశాలల ఉండగా గత సంవత్సరం 4,494 మంది విద్యార్థులు చేరగా, ఈ సంవత్సరం 5,388 మంది విద్యార్థులు చేరారు. సూర్యాపేట జిల్లాలో 7 కళాశాలలు ఉండగా గత సంవత్సరం 1607 మంది చేరగా, ఈ సంవత్సరం 1995 మంది విద్యార్థులు ప్రవేశాలు తీసుకున్నారు. యాదాద్రి జిల్లాలో గత సంవత్సరం 2,200 మంది చేరగా, ఈ సంవత్సరం 2,350 మంది విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చేరారు. కాగా గత సంవత్సరంతో పోల్చితే ఈ సంవత్సరం మూడు జిల్లాల్లో కలిపి 1,432 మంది అదనంగా చేరినట్లు అయ్యింది.



కోదాడలోని కేఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల

ఫలించిన ప్రచారం లక్ష్యం

ప్రభుత్వం వేసవిలో కళాశాలల అధ్యాపకులను ప్రైవేటు తరహాలో ఇంటింటి ప్రచారం నిర్వహించింది. పేద విద్యార్థులకు అడ్మిషన్, పరీక్ష ఫీజు, పుస్తకాలపై ఖర్చు ఉండదని, ఆర్థిక భారం లేకుండా ఇంటర్ విద్యను పూర్తి చేసుకోవచ్చునని విస్తృతంగా ప్రచారం నిర్వహించింది. అంతేకాకుండా మధ్యాహ్న భోజన పథకం అమలు చేయనున్నట్లు తెలియజేసింది. దీంతో జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ప్రభుత్వ కళాశాలల వైపు మొగ్గుచూపినట్లు అధ్యాపకులు పేర్కొంటున్నారు. అంతేకాక ప్రైవేటు కళాశాలలో అందని ఫీజు రీయింబర్స్‌మెంట్, ఇంటర్ విద్య పూర్తయ్యాక సర్టిఫికెట్స్ ఇవ్వటంలో విద్యార్థులను యాజమాన్యాలు ఇబ్బందులు పెడుతుండటంతో వారు ప్రభుత్వ కళాశాలలో చేరేందుకు సుముఖత చూపుతున్నట్లు చెబుతున్నారు. ఇదిలా ఉంటే ప్రభుత్వం కాంట్రాక్టు అధ్యాపకులకు స్వస్తి పలికి, పూర్తిస్థాయి అధ్యాపకులు నియమిస్తే ప్రభుత్వ కళాశాలలకు పూర్వవైభవం వస్తుందని, అందరికీ ఉన్నత విద్య లక్ష్యం నెరవేరుతుందని వారు అంటున్నారు. ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు సూచిస్తున్నారు.

శాస్త్రోక్తంగా సంప్రోక్షణ పూజలు.. నిత్యారాధనలు

● యాదాద్రి క్షేత్రపాలకుడికి వైభవంగా ఆకుపూజ

● ఉదయం 9 గంటల నుంచి స్వామి దర్శనాలు

● నిత్య ఆదాయం రూ.2.24 లక్షలు

యాదాద్రి టౌన్ : యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం, పాతగుట్ట ఆలయం, కొండపైన శివాలయంలో మంగళవారం పాంచరాత్రాగమ శాస్త్ర ప్రకారం సంప్రోక్షణ పూజలు నిర్వహించి నిత్య పూజలు చేపట్టారు. చంద్రగ్రహణం సందర్భంగా ఆలయాలను మూసివేసిన సంగతి తెలిసిందే.. ఉదయం 4 గంటలకు ఆలయాల్లో వేదమంత్రాలతో పుణ్యావాచన పూజలు చేసిన అర్చకులు ప్రధానాలయం, బాలాలయం, రామానుజ కూటమి, ప్రసాదాల తయారీ విభాగం, బ్రాహ్మణ సత్రం, అన్నదాన సత్రం, దేవస్థానంలోని అన్ని విభాగాలను శుద్ధి మంత్రాలతో సంప్రోక్షణ చేశారు. అనంతరం స్వామికి నిత్యారాధనలు సంప్రదాయరీతిలో చేపట్టారు. స్వయంభువులను ఆస్థాన పరంగా ఆరాదించి బాలాలయ కవచ మూర్తులను హారతి నివేదనలతో కొలిచారు. ఉత్సవమూర్తులను పాలతో అభిషేకించి తులసి దళాలతో అర్చనలు చేశారు. సుదర్శన హోమం జరిపి నిత్య కల్యాణ వేడుకలకు తెర తీశారు. స్వామి, అమ్మవార్లను గజవాహన సేవలో తీర్చిదిద్ది ఊరేగించి కల్యాణ తంతు నిర్వహించారు. ఆదేవిధంగా శివాలయంలో స్మార్త పద్ధతిలో పూజలు చేపట్టి నిత్యవిధి కైంకర్యాలను నిర్వహించారు.

ఉదయం 9 గంటల నుంచి స్వామి దర్శనాలు

చంద్రగ్రహణం కారణంగా ఆలయంలో సంప్రోక్షణ పూజలు చేపట్టిన పూజారులు ఉదయం 9 గంటల నుంచి భక్తులకు స్వామి దర్శనాలు కల్పించారు. భక్తులు బాలాలయంలో స్వామి ఆర్జిత సేవోత్సవాలు కల్యాణోత్సవం, సత్యనారాయణస్వామి వ్రతాలు, అష్టోత్తర పూజలు, వెండి జోడుసేవోత్సవాలలో కుటుంబసమేతంగా పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఆదేవిధంగా మంగళవారం తెలంగాణ రాష్ట్ర పరిరక్షణ సమితి అధ్యక్షుడు కల్లూరి రామచంద్రారెడ్డి జన్మదినం సందర్భంగా స్వామి చెంత ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం అర్చకులు ఆయనకు స్వామి ఆశీస్సులను అందజేశారు. అనుబంధ ఆలయమైన పాతగుట్ట ఆలయంలో ఉదయం 4 గంటలకు సంప్రోక్షణలు చేసి నిత్య కైంకర్యాలను నిర్వహించారు. స్వయంభువులకు అభిషేకం, అర్చనలు చేసి నిత్యకల్యాణోత్సవ పర్వాలు సంప్రదాయరీతిలో కొనసాగాయి.



బాలాలయంలో సంప్రోక్షణ పూజలు నిర్వహిస్తున్న పూజారులు

ఆంజనేయ స్వామికి ఘనంగా పూజలు

S2 CINEMAS WARANGAL ఎస్2 సినిమాస్ - వరంగల్

సంధ్య 35 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

పద్మావతి 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ
SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట
SVC **సంగీత** 70 ఎంఎం ఎ/సి - రామచంద్రాపురం
కోణార్క్ 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్

మల్లిఖార్జున 70 ఎ/సి - కూకట్‌పల్లి
శ్రీరాములు 70 ఎ/సి - మూసాపేట
లక్ష్మీకళ 70 ఎంఎం ఎ/సి - మూసాపేట
టివోలి ఎక్స్‌ట్రీమ్ ఎ/సి - సికింద్రాబాద్
సినీటౌన్ 70 ఎంఎం ఎ/సి - మియాపూర్
శివ 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
షా 70 ఎంఎం ఎ/సి - చింతల్
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి
SVR శివశక్తి 70 ఎంఎం - కాప్రా
భుజంగ 70 ఎంఎం ఎ/సి - జీడిమెట్ల
ఇంద్ర 70 ఎంఎం ఎ/సి - కర్మన్‌ఘాట్
లక్ష్మీకళ 70 ఎంఎం ఎ/సి - అల్వాల్
సెన్సేషన్ సన్‌షైన్ ఎ/సి - ఖైరతాబాద్
శ్రీరమణ కాంప్లెక్స్ ఎ/సి - అంబర్‌పేట
విష్ణు 70 ఎంఎం ఎ/సి - వనస్థలిపురం
గెలాక్సీ 70 ఎంఎం ఎ/సి - టోలిచౌకి

విజేత 70 ఎంఎం ఎ/సి - బోరబండ
BR హైటెక్ 70 ఎంఎం - మాదాపూర్
రామకృష్ణ 70 ఎంఎం ఎ/సి - ఆబిడ్స్
SV సినీస్క్వేర్ ఎ/సి - పటాన్‌చెరు
సాయిరాజా 70 ఎంఎం - ముషీరాబాద్
మెట్రో 70 ఎంఎం ఎ/సి - బహదూర్‌పుర
శ్రీప్రేమ 70 ఎంఎం ఎ/సి - తుక్కుగూడ
కృష్ణ సినిమా ఎంఎం ఎ/సి - నాగారం
స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్
జగదాంబ 70 ఎంఎం - ఘట్‌కేసర్
జ్యోతి 70 ఎంఎం ఎ/సి - ఐడిఎ బొల్లారం
కృష్ణ సినిమా 70 ఎ/సి - ఆలియాబాద్
మహేశ్వరి 70 ఎంఎం ఎ/సి - మహేశ్వరం
వెంకటేశ్వర 70 ఎంఎం ఎ/సి - మేడ్చల్

మరియు మీ అభిమాన థియేటర్లలో


చందంపేట మండలంలో కురుస్తున్న వర్షం

భారీ వర్షం - రైతుల్లో హర్షం

చందంపేట : చందంపేట మండలంలో మంగళవారం భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం 12గంటలకు మొదలైన వర్షం సుమారు 3 గంటల వరకు ఎడతెరిపి లేకుండా కురిసింది. గత 25 రోజులుగా వర్షాలులేక మెట్టపంటలు వాడుపట్టి ఎండిపోయే దశకు చేరుకున్నాయి. వరుణుడి కరుణ కోసం మండలంలోని అన్నిగ్రామాలు, గిరిజన తండాలలో చేయని పూజలు లేవు. చివరికి ప్రజల పూజలు ఫలించి వర్షం కురిసింది. దీంతో రైతులు ఆనందం వ్యక్తపరుస్తున్నారు. పత్తిపంటలకు ఈ వర్షంతో జీవం పోసినట్లయింది. అయితే చిత్రియాల, రేకులగడ్డ, కంబాలపల్లి, పొగిళ్ళ, తెల్దేవర్‌పల్లి, యలమలమంద, పోలేపల్లి గ్రామాలలో వర్షం భారీగా కురిసినప్పటికి గాగిళ్ళపూర్, ముదుపునూతల, కుమ్మరిగూడెం, గన్నేర్లపల్లి, చందంపేట గ్రామాలలో ఓ మోస్తారు వర్షం కురిసింది.

పెద్దఅడిశర్లపల్లి : పీఏపల్లి మండలంలో వర్షం కురవడంతో రైతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత 20 రోజులుగా వర్షాలు పడకపోవడంతో పత్తిచేలు ఎండు దశకు చేరుకున్నాయని ఈ వర్షంతో పత్తిచేలకు ప్రాణం పోసినట్లయిందని రైతులు పేర్కొంటున్నారు. అప్పులు చేసి పత్తి సాగుచేసుకున్న మాకు అప్పులు తీరే మార్గంలేదని, వర్షాలు సంవృద్ధిగా పడితే పంట చేతికొస్తే అప్పులు తీరుతాయని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

అక్కంపల్లి ముంపు బాధితుల ధర్నా

పెద్దఅడిశర్లపల్లి : ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టు అక్కంపల్లి రిజర్వాయర్‌లో ముంపునకు గురైన అక్కంపల్లి ముంపు బాధితులు మంగళవారం పీఏపల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు బాధితులు మాట్లాడుతూ అక్కంపల్లి రిజర్వాయర్ ఏర్పాటు చేసినప్పటి నుంచి గత 18 సంవత్సరాలుగా భూములు, ఇళ్లు కోల్పోయినవారికి నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేస్తున్నప్పటికి ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. హైకోర్టు ఆదేశాలమేరకు జాబితాలో ఉన్న 97 మంది బాధితులకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. 17 ఇళ్లు కోల్పోయినవారికి నష్టపరిహారం వెంటనే అందజేయాలన్నారు. గ్రామాల్లో చర్చి, దేవాలయాలను నిర్మించాలని కోరారు. అక్కంపల్లి పునరావాసంలో భాగంగా 67 మందికి నష్టపరిహారం చెల్లించారు, కాని ఇళ్ల స్థలాలు అందించలేదని వెంటనే ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలన్నారు. ఇళ్లను, భూములు కోల్పోయి దిక్కులేని స్థితిలో ఉన్నామని వాపోయారు. అనంతరం సమస్యలు పరిష్కరించాలని తహసీల్దార్ నాగరాజుకు వినతిపత్రం అందజేశారు. ఇకనైన ఉన్నత అధికారులు స్పందించి ఇళ్ల స్థలాలు, నష్టపరిహారం చెల్లించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ధర్నాకు గుడిపల్లి ఎంపీటీసీ వడ్లపల్లి చంద్రారెడ్డి, సీపీఐ మండల కార్యదర్శి ఎర్ర లక్ష్మయ్య మద్దతు తెలిపారు. కార్యక్రమంలో భూ నిర్వాసితులు జయరాములు, మద్దిమడుగు క్రాంతి, మద్దిమడుగు రాయప్ప, కృష్ణ, రాములమ్మ, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.


తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ముంపు బాధితులు

తీజ్ వేడుకలను విజయవంతం చేయాలి

కొండమల్లేపల్లి : మండలకేంద్రంలో ఈనెల 10న జరిగే తీజ్ పండగ వేడుకలను విజయవంతం చేయాలని బంజారాసేవా సమితి తీజ్ కమిటీ సభ్యులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మల్లెలగట్టు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. మండల పరిధిలోని 9 గ్రామపంచాయతీల పరిధిలోని 40 తండాలకు చెందినవారు తీజ్ వేడుకలను స్వచ్ఛందంగా పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో బంజారసేవా కమిటీ సభ్యులు, తీజ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న తీజ్‌కమిటీ సభ్యులు

వసతిగృహాల్లో మెనూ పాటించాలి

దేవరకొండ టౌన్ : డివిజన్‌లోని వసతిగృహాల్లో మెనూ పాటించి విద్యార్థులకు సక్రమమైన భోజనం అందించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం వసతిగృహాల సందర్శన నిర్వహించారు. అధికారులు మెనూ సక్రమంగా అందేవిధంగా చర్యలు చేపట్టి వసతిగృహాల విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు. కార్యక్రమంలో ఆంజనేయులు, నగేష్, అనిల్, లోకేష్ పాల్గొన్నారు.

నులిపురుగు మాత్రల పంపిణీని విజయవంతం చేయాలి

• డిప్యూటీ డీఎంహెచ్‌వో కృష్ణకుమారి

మిర్యాలగూడ అర్బన్ : జాతీయ నులిపురుగు నిర్మూలన కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సిబ్బంది సమిష్టిగా కృషి చేయాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో కృష్ణకుమారి కోరారు. స్థానిక క్లస్టర్ ఆఫీస్‌లో మంగళవారం హెల్త్‌సూపర్‌వైజర్లు, ఏఎన్ఎం, అంగన్‌వాడీ, ఆశాలకు అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈనెల 10నుంచి నులిపురుగులను(నట్టలనివారణ) నివారించేందుకు అల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. డివిజన్‌వ్యాప్తంగా 1,31,433మంది 14ఏళ్ల లోపు చిన్నారులకు ఈ మాత్రలు అందిస్తామన్నారు. గర్భిణీలు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి నులిపురుగు మాత్రలు అందించవద్దని సిబ్బందికి సూచించారు. జీర్ణాశయంలో నులిపురుగుల సంఖ్యపెరగడం వల్ల చిన్నారుల్లో రక్తహీనత, పోషకాహార లోపం, ఆకలిలేకపోవడం, కడుపునొప్పి, వికారం, వాంతులు, అతిసారం, మలంలో రక్తం రావడం వంటి ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయన్నారు. 19ఏళ్లలోపు చిన్నారులకు తల్లిదండ్రులు తప్పకుండా మాత్ర ఇప్పించాలని సూచించారు. దీంతోపాటు ఈనెల 17నుంచి సమర్థవంతంగా చేపట్టనున్న మీజిల్స్, రుబెల్లా టీకా పంపిణీ కార్యక్రమంలో ఉద్యోగ, సిబ్బంది విధిగా పాల్గొనాలని సూచించారు. డివిజన్ వ్యాప్తంగా 9నెలల నుంచి 15ఏళ్లలోపు వయసుగల 1లక్షా, 11వేల మంది చిన్నారులకు ఎంఆర్ టీకా అందించేందుకు ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. ప్రతి 200మంది చిన్నారులకు ఓ బృందాన్ని నియమిస్తున్నట్లు పేర్కొన్నారు. తట్టువల్ల పుట్టేబిడ్డకు అంగవైకల్యం వచ్చే ప్రమాదం ఉంది. దీన్ని తల్లిదండ్రులను దృష్టిలోపెట్టుకొని మీజుల్స్ రుబెల్లా టీకాను తమ పిల్లలకు తప్పక ఇప్పించాలని కోరారు. సమావేశంలో సీహెచ్‌వో శ్రీనివాసస్వామి, ఈహెచ్‌వోలు శ్రీనివాస్, భగవాన్‌నాయక్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో కృష్ణకుమారి

విద్యార్థులకు చేయూతనివ్వాలి

నిడమనూరు: విద్యార్థులకు చేయూత నిచ్చేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ చేకూరి హనుమంతరావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దాత శింగిరికొండ కిషన్ సహకారంతో క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీసీ పాంపాటి శ్రీనివాసులు, అధ్యక్షుడు శింగిరికొండ కిషన్, ముంగి శివమారయ్య, ఉన్నం శ్రీనివాస్‌రావు, పోశం వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు గుర్రాల సోమయ్య, నవీన్‌కుమార్, షమీమ్, గిరిప్రసాద్ పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు మేలు

నాగార్జునసాగర్: తల్లిపాలు బిడ్డకు మేలు చేస్తాయని ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో పద్మావతి అన్నారు. మంగళవారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా హైలాన్ కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. బిడ్డకు తల్లిపాలు ఆరు నెలల వరకు ఇవ్వాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ వెంకాయమ్మ, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

సాగర్‌లో మూడు సెం.మీ వర్షపాతం నమోదు

నాగార్జునసాగర్: నాగార్జునసాగర్‌లో మంగళవారం సాగర్‌లో 3 సెం.మీ వర్షం పడినట్లు సీడబ్ల్యూసీ అధికారులు తెలిపారు. మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు సుమారు రెండు గంటలపాటు భారీ వర్షం పడింది. గత ఆరు నెలలుగా వర్షాలు లేక ఉక్కపోతతో అల్లాడిన సాగర్ వాసులకు మంగళవారం పడిన వర్షంతో కొంత ఊరట కలిగింది.

యువతరం ఆధ్వర్యంలో రక్తదానం

మిర్యాలగూడ టౌన్: యువతరం సొసైటీ ఆధ్వర్యంలో పట్టణ యువకులు మంగళవారం రక్తదానం చేశారు. ఈసందర్భంగా సొసైటీ నిర్వాహకుడు శివప్రసాద్ మాట్లాడుతూ పట్టణ పరిసర ప్రాంతాల్లో రక్తం అవసరమైన రోగులకు కమిటీ ద్వారా రక్తాన్ని అందజేస్తున్నామన్నారు. పట్టణ పరిసర ప్రాంతాల్లో రక్తం అవసరమైన వారికి రక్తాన్ని అందజేస్తూ తమ వంతు సహకారం అందజేస్తున్నట్లు తెలిపారు.

చెట్లకు రాఖీలు కట్టిన విద్యార్థులు

పెద్దవూర: రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాఠశాల అవరణలో మంగళవారం మొక్కలకు రాఖీలు కట్టి తమ అనుబంధాన్ని చాటుకున్నారు. తాము నాటిన మొక్కలను తామే రక్షించుకుంటామని ఒక్కో విద్యార్థి ఒక్కొక్క మొక్కను దత్తత తీసుకున్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శైలజ, ఉపాధ్యాయులు భాస్కర్‌రెడ్డి, విజయారెడ్డి, చామకూరి లింగారెడ్డి, వాసు, వెంకటేశ్వర్లు, సైదయ్య పాల్గొన్నారు.

వర్షాలు కురవాలని జలకుంభాభిషేకం


జలకుంభాభిషేకం చేస్తున్న దృశ్యం

తిరుమలగిరి(సాగర్): సకాలంలో వర్షాలు సంవృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని ఆకాంక్షిస్తూకోనేటి పురం శివారులోని పద్మావతి సమేత తిరుమలనాథ స్వామి ఆలయంలో జలకుంభాభిషేకం నిర్వహించారు. మంగళవారం రోజు ఆలయప్రధాన పూజారి రాయపోలు మురళీధరాచార్యులు ఆధ్వర్యంలో చుట్టు పక్కల గ్రామాల నుంచి వచ్చిన భక్తుల చేత స్వామివారికి 108బిందెలతో వరుణయాగం నిర్వహించారు. అనంతరం ఆలయంలో క్షేత్ర పాలకుడైన ఆంజనేయస్వామికి అభిషేకాలు, అర్చన నిర్వహించారు. కార్యక్రమంలో రమావత్ దస్రునాయక్, జగన్‌నాయక్, లచ్చిరాంనాయక్, వెంకటేశ్వర్‌రెడ్డి, వెంకటాచారి, వెంకటరెడ్డి, రమావత్ బాలు వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు సహకరించాలి

పెద్దవూర: ఎస్సీ వర్గీకరణకు బిల్లు పార్లమెంటులో ప్రవేశ పెట్టేందుకు సహకరించాలని మంగళవారం మండలానికి చెందిన వివిధ గ్రామాల ఎంఆర్‌పీఎస్ నాయకులు తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 23సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణకు శాంతియుతంగా పోరాటాలు చేస్తున్నప్పటికి పాలక పక్షాలకు పట్టించుకోవడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ నాయకులు తరి పెద నాగయ్య, శ్రీను, ఏసు, రామాంజి, రామయ్య, మట్టయ్య, కోటేష్, మహేష్, నాగరాజు తదితరులు ఉన్నారు.


తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ఎస్సీ వర్గీకరణ బిల్లు అమలు చేయాలి: చేకూరి గణేష్

నకిరేకల్: ఎస్సీ వర్గీకరణ బిల్లు అమలు కావడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలని ఎంఎస్‌ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోడ సునీల్, జాతీయ ప్రధాన కార్యదర్శి చేకూరి గణేష్ డిమాండ్ చేశారు. పట్టణంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాబోయే పార్లమెంట్ సమావేశాల్లోనే వర్గీకరణ బిల్లును ప్రవేశ పెట్టాలన్నారు. ఈనెల 11న నిర్వహించే విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో బోడ అరుణ్, గుండె శ్రీకాంత్, మణికుమార్, సంగపాక సందీప్, గోపి, బల్గురి సందీప్‌లు పాల్గొన్నారు. .

వర్షం పడితే ఈ రోడ్లలో నడిచేదెలా?

● చిరుజల్లులకే చిత్తడిగా మారుతున్న రోడ్లు ● అవస్థలు పడుతున్న కట్టంగూరు మండల ప్రజలు


కట్టంగూరులోని కల్మెర రోడ్డులో ఏర్పడిన గుంతలు

కట్టంగూరు: మండలంలోని వివిధ గ్రామాలకు వెళ్లే రహదారులు అధ్వాన్నంగా మారాయి. చిన్నపాటి వర్షాలకే అవి చిత్తడి చిత్తడిగా మారుతున్నాయి. మండలంలోని బిల్లంకానిగూడెం గ్రామానికి వెళ్లే రహదారి కొన్నేళ్ల నుంచి కంకర తేలి ఉంది. ఎవరూ పట్టించుకోనందున వాహన చోదకులు ఈ రోడ్డులో ప్రయాణించలేని పరిస్థితి ఉంది. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రయాణికులు ఈ రహదారిపై బిక్కుబిక్కుమంటూ ప్రయాణం చేస్తున్నారు. దీంతోపాటు తూర్పు బాయిగూడెంకు వెళ్లే రహదారి కూడా అధ్వానంగా ఉంది. కట్టంగూరులో నిత్యం రద్దీగా ఉండే కల్మెర రోడ్డులో గుంతలు పడ్డాయి. ఈ రహదారి నుంచి మండలంలోని కల్మెర, ఈదులూరు, మునుకుంట్ల, పరడ, పందెనపల్లి తదితర గ్రామాలకు ఎక్కువగా వాహనదారులు వెళుతుంటారు. ఇదే రహదారి నుంచే అధికారులు, ప్రజాప్రతినిధులు, నిత్యం వివిధ పనుల కోసం స్థానికులు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్తుంటారు. కొన్నేళ్లుగా రోడ్ అధ్వాన్నంగా మారినా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. ఈ రోడ్లకు మరమ్మతు చేసి తమను కాపాడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

అధ్వాన్నంగా కల్మెర రోడ్డు



నిత్యం రద్దీగా ఉండే కట్టంగూరులోని కల్మెర రోడ్ గుంతలు ఏర్పడి అధ్వానంగా మారింది.. ఈ రహదారిపై వెళ్లాలంటే ద్విచక్ర వాహనదారులు చాలా ఇబ్బంది పడుతున్నారు. ప్యాచ్ వర్క్‌లు కాకుండా రహదారిని పూర్తి స్థాయిలో చేపట్టాలి.

●గద్దపాటి ప్రసాద్, పందెనపల్లి

● అక్షరాస్యతతోనే దేశాభివృద్ధి: వేంకటేశ్వరరావు


సమావేశంలో మాట్లాడుతున్న డైరెక్టర్ వేంకటేశ్వరరావు

శాలిగౌరారం: ప్రతి ఒక్కరూ అక్షరాస్యులైనప్పుడే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఉమ్మడి జిల్లాల వయోజన విద్య డైరెక్టర్ వేంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం శాలిగౌరారం మండల పరిషత్ కార్యాలయంలో సాక్షర భారత్ గ్రామ కోఆర్డినేటర్ల సమీక్షా సమావేశంలో మాట్లాడారు. గ్రామీణులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు కోఆర్డినేటర్లు కృషి చేయాలన్నారు.. అనంతరం వాచకాలను కోఆర్డినేటర్లకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో హరీష్‌కుమార్, సాక్షర భారత్ మండల కోఆర్డినేటర్ రామసాయిలు పాల్గొన్నారు.

నేడు యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

శాలిగౌరారం: యువజన కాంగ్రెస్ 57వ ఆవిర్భావ దినోత్సవాన్ని 9వ తేదీన ఉదయం 10 గంటలకు శాలిగౌరారం మండల కేంద్రంలో నిర్వహిస్తామని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి చింత ధనుంజయ్య, మండల అధ్యక్షుడు పాకాల సతీష్ మంగళవారం విలేకరులకు తెలిపారు. అనంతరం యూత్ కాంగ్రెస్ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించడానికి సమావేశం నిర్వహిస్తామన్నారు.

నకిలీ పాసుపుస్తకాలతో రుణాలు

● అక్రమార్కులపై చర్య తీసుకోవాలి: రాములు

శాలిగౌరారం: శాలిగౌరారం మండలంలో నకిలీ పాసు పుస్తకాలు సృష్టించి బ్యాంక్ రుణాలు తీసుకున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని సీపీఎం సీనియర్ సిర్పంగి రాములు కోరారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మండలంలో అన్ని గ్రామాల రికార్డుల్లో భూముల వివరాలు తప్పుగా ఉన్నాయన్నారు. పది గుంటల భూమి ఉన్నవారు ఐదు ఎకరాలు ఉన్నట్టుగా పాసు పుస్తకాలు తయారు చేయించి బ్యాంకుల్లో అక్రమంగా రుణాలు పొందుతున్నారన్నారు. కొందరు మధ్య దళారులు వీఆర్వోలతో కుమ్మక్కై రుణాలు తీసుకుంటున్నారని తెలిపారు. జిల్లా అధికారులు స్పందించి శాలిగౌరారం మండలంలో అక్రమంగా రుణాలు తీసుకున్నవారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

కూరగాయల ధరలు

కిలో: దోస రూ.25, బెండ 40, కాకర 40, బీర 35, ఆలుగడ్డ 18, దొండ 25, వంకాయ 30, గోకరకాయ 30, చిక్కుడు 50, టమాట 60, సొరకాయ 25, క్యాప్సికం 50, మిర్చి 60, క్యాబేజీ 20, బీన్స్ 55, క్యారెట్ 60, బీట్‌రూట్ 40, బీన్స్ 55, కీర 30, మునగ 80

సినిమాలు

నకిరేకల్

రామకృష్ణ - గౌతమ్‌నంద
-వెంకటేశ్వర - ఫిదా

చిట్యాల

సుజన - ఫిదా

ఉన్నత శిఖరాలను అధిరోహించాలి: ఎమ్మెల్యే వీరేశం


కట్టంగూరులో శ్రీవిద్యను సన్మానిస్తున్న ఎమ్మెల్యే వీరేశం

కట్టంగూరు: విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మండలంలోని బొల్లెపల్లి గ్రామ పంచాయతీ పెరిందేవిగూడెం గ్రామానికి చెందిన బొల్లెద్దు శ్రీ విద్య రష్యాలోని ఎలబర్స్ పర్వతాన్ని అధిరోహించిన సందర్భంగా మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఆమెను పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించి మాట్లాడారు. పేద కుటుంబానికి చెందిన విద్యార్థిని ప్రపంచంలోనే మూడో ఎత్తైన ఎలబర్స్ పర్వతాన్ని అధిరోహించడం అభినందనీయమన్నారు. ఇదే స్ఫూర్తితో ముందు మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ గురుకుల కళాశాలలో విద్యనభ్యసిస్తున్న శ్రీ విద్యను తోటి విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకొని అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. అనంతరం జడ్పీటీసీ మాద యాదగిరి, ఎంపీపీ కొండా లింగస్వామి, ఎంపీడీవో యాకూబ్ నాయక్, తహసీలార్ వెంకటేశంతోపాటు మండల పరిషత్ పాలకవర్గ సభ్యులు పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నాయకులు పెద్ది బాల నర్సింహగౌడ్, బొల్లెపల్లి ఎంపీటీసీ శ్రీనివాస్, వార్డు మెంబర్ పెనుబాటి సైదులు, శ్రీ విద్య తల్లిదండ్రులు సైదులు-స్వరూపలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమాన్ని బలోపేతం చేసేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలని ఎమ్మెల్యే వీరేశం అన్నారు. కట్టంగూర్‌లోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ లింగస్వామి అధ్యక్షతన మంగళవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ యాదగిరి, పీఏసీఎస్ చైర్మన్ సైదులు, తహసీల్దార్ వెంకటేశం, ఎంపీడీఓ యాకూ బ్ నాయక్, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

● పత్తి చేలను పరిశీలించిన జాతీయ కన్సల్టెంట్

చిట్యాల: మండలంలోని పెద్దకాపర్తిలో జాతీయ ఆహార భద్రతా పథకం వ్యవసాయశాఖ జాతీయ కన్సల్టెంట్ డాక్టర్ ఉపకార్ సాధన మంగళవారం పత్తి చేలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ హైడెన్ సిటీ విత్తనాల సాగు, యాంత్రీకరణపై అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డీడీ మాధవి, ఏడీఏలు పద్మజ, జగ్గునాయక్, ఏవో శ్రీనివాస్, జాతీయ ఆహార భద్రతాపథకం జిల్లా కన్సల్టెంట్ నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

● బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్

కేతేపల్లి: మండల తహసీల్దార్‌గా డి.గణేష్ బాధ్యతలు చేపట్టారు. దేవరకొండ నుంచి ఇక్కడకు ఆయన బదిలీపై వచ్చారు. ఇక్కడి తహసీల్దార్ జీఎన్‌వీ రాజు నకిరేకల్‌కు బదిలీ అయ్యారు. బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్ గణేష్‌కు డీటీ కవిత, వీఆర్వోలు పోచయ్య, నాగయ్య, నర్సయ్య, కార్యాలయ ఉద్యోగులు స్వాగతం పలికారు.

● సమస్యలు పరిష్కరించాలని వినతి

కేతేపల్లి: మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో పని చేస్తున్న నాన్ టీచింగ్ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని తెలంగాణ ప్రగతిశీల కస్తూర్బా గాంధీ విద్యాలయ కాంట్రాక్టు వర్కర్ల యూనియన్ జిల్లా నాయకురాలు జి.జానకమ్మ డిమాండ్ చేశారు. ఈ మేరకు వినతిపత్రాన్ని మంగళవారం కేతేపల్లి ఎంఈవో కార్యాలయ సిబ్బందికి అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో బి.ఉమ, రామేశ్వరి, లక్ష్మమ్మ, భాగ్యమ్మ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

● 11న మండల సర్వసభ్య సమావేశం

నకిరేకల్: నకిరేకల్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 11వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో జి.సురేష్ తెలిపారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో ఉదయం 11 గంటలకు నిర్వహించే మావేశానికి సభ్యులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, మండల స్థాయి అధికారులు సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు.

● సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలి


నకిరేకల్‌లో ధర్నా చేస్తున్న ఉపాధ్యాయులు

నకిరేకల్: కాంట్రిబ్యూటరీ ఫెన్షన్ స్కీం (సీపీఎస్) విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ యూఎస్‌పీసీ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో ప్రదర్శన నిర్వహించి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నాచేశారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యాక్రమంలో పి.తిర్మలయ్య, బి. వెంకటేశం బి. వేణుగోపాల్, కె. నవీన్‌రెడ్డి, నరసింహాచారి, జానయ్యలు పాల్గొన్నారు.

బ్యాంకు ఖాతాలకు ఆధార్ జతచేయాలి: ఎంపీపీ

కేతేపల్లి: మండలంలోని వివిధ గ్రామాల్లో ఉపాధి పనులు చేస్తున్న కూలీలందరికీ బ్యాంకు ఖాతాలు తెరిపించడంతోపాటు ఆయా ఖాతాలకు ఆధార్‌ను జతచేయాలని కేతేపల్లి ఎంపీపీ గుత్తా మంజుల కోరారు. ఉపాధి కూలీలకు బ్యాంకు ఖాతాలు, ఆధార్ అనుసంధానంపై బ్యాంకు అధికారులు, ఉపాధి సిబ్బందికి మంగళవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. ఉపాధి సిబ్బందికి బ్యాంకు ఖాతాలు తెరవడానికి, ఆధార్ జత చేయడానికి స్థానిక ప్రజాప్రతినిధులు సహాయ సహకారాలు అందించాలని కోరారు. సమావేశంలో ఎంపీడీవో బి.కరుణ, నకిరేకల్ ఆంధ్రా బ్యాంకు మేనేజర్ సమంత్, కేతేపల్లి ఏపీజీవీబి మేనేజర్ ఐ.నర్సింహ్మమూర్తి, ఈజీఎస్ ఏపీవో రమణయ్య, ఉపాధి సిబ్బంది, వివిధ గ్రామాల బ్యాంకుమిత్రలు పాల్గొన్నారు.

తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డికి సన్మానం

శాలిగౌరారం: శాలిగౌరారం తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎర్ర శ్రీనివాస్‌రెడ్డిని తెలంగాణ దళిత బహుజన స్టూడెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. విద్యార్థులకు సర్టిఫికెట్లు సకాలంలో జారీ అయ్యేలా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో టీడీబీయూఎస్ జిల్లా అధ్యక్షుడు ఊడుగు కిరణ్, నాయకులు శ్రవణ్, నవీన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయ ముట్టడి

చిట్యాల: ఎస్సీ వర్గీకరణ వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి మేడి శంకర్ మాట్లాడుతూ ఈ పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల ఇన్‌ఛార్జి ఎరసాని గోపాల్, అధ్యక్షుడు నరేందర్, ఎన్.పురుషోత్తం, ఆర్.పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

తట్టు, రూబెల్లా వ్యాధులపై అవగాహన

శాలిగౌరారం: ప్రాణాంతకమైన తట్టు, రూబెల్లా వ్యాధుల నిరోధానికి టీకాలు వేయించుకోవాలని మండల వైద్యాధికారి డి. వెంకన్న కోరారు. శాలిగౌరారం మండలం వల్లాల మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు ఈ రెండు వ్యాధులపై ఆయన అవగాహన కల్పించారు. ఈనెల 17 నుంచి వచ్చే నెల 22 వరకు 9 నెలల నుంచి 15 సంవత్సరాలలోపు వారికి టీకాలు వేస్తామన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ చారి, హెల్త్ అసిస్టెంట్ వరికుప్పల శ్రీనివాస్, ఏఎన్‌ఎం ఇందిర, ప్రిన్సిపాల్ రాగిణి, ఉపాధ్యాయులు బద్రి, చిరంజీవి, రాజారాం తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీ ధర్నాలో పాల్గొన్న నాయకులు

చిట్యాల: ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద మంగళవారం బీసీ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలో చిట్యాల బీసీ సంఘం నాయకులు కృష్ణ, ఆర్.వెంకన్న, బి.లింగయ్య, పి.వెంకటయ్య పాల్గొన్నారు. మేమెంతో మాకంతే వాటా అన్న నినాదంతో ధర్నా నిర్వహించినట్లు తెలిపారు. చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఎన్నో ఏళ్లుగా బీసీలను ఓటు బ్యాంకుగా చూస్తున్న రాజకీయ పార్టీలు తమకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని అన్నారు. తమకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామన్నారు.

నీటి కోసం కోటి పాట్లు



బీసీ బాలికల గురుకుల పాఠశాల

- ఆరు బోర్లేసినా బయటకురాని చుక్కనీరు
- మూడు నెలలుగా తప్పని నీటి ఇక్కట్లు
- నీటి ఎద్దడిలో గురుకుల విద్యార్థులు



మిర్యాలగూడ : బీసీ గురుకుల పాఠశాల విద్యార్థులకు నీటి కరువు పట్టిపీడిస్తోంది. మిర్యాలగూడ మండలం శ్రీనివాసనగర్‌లోని ఇంజనీరింగ్ కళాశాలను ప్రభుత్వం అద్దెకు తీసుకొని నియోజకవర్గ స్థాయిలో ఈ ఏడాది బాలికల గురుకుల పాఠశాలను ఏర్పాటు చేసింది. గురుకులంలో ఆశ్రయంపొందుతూ చదువుకోవడం ఒక ఎత్తయితే.. నీటి కష్టాలను అధిగమించడం విద్యార్థినీలకు కన్నీటిని తెప్పిస్తోంది. కనీస అవసరాలు తీర్చుకునేందుకు సరిపడస్థాయిలో నీటి సరఫరా లేకపోవడంతో మూడు నెలలుగా పడరానిపాట్లు పడుతున్నారు. వారంలో ఒక్కరోజైనా స్నానం చేసేందుకు నీరుదొరకని పరిస్థితి. మాచిన దుస్తులను ధరించాల్సిన దుస్థితి నెలకొన్నదని విద్యార్థినీల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఆరుబోర్లేసినా పైకిరాని పాతళగంగ

బీసీ బాలికల గురుకుల పాఠశాలలో మిర్యాలగూడ నియోజకవర్గం పరిధిలోని పలు గ్రామాలకు చెందిన 380మంది విద్యార్థులు ఇందులో విద్యనభ్యసిస్తున్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా నీటి సరఫరా జరిపేందుకు అధికారులు ఇప్పటి వరకు ఆరుబోర్లను తవ్వించారు. అయినా చుక్కనీరు బయటకు రాకపోవడంతో సమస్యకు పరిష్కారం దక్కలేదు. దీంతో ప్రత్యామ్నాయ చర్యలవైపు దృష్టిసారించినా ఫలితం లేకపోగా విద్యార్థుల సమస్యల రోజురోజుకి దయనీయంగా మారింది. గురుకుల పాఠశాల విద్యార్థుల సమస్యను తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే ఎన్.భాస్కర్‌రావు మూడు ట్యాంకర్ల ద్వారా నీటిసరఫరా జరిపించినా విద్యార్థుల సమస్యకు పూర్తిస్థాయిలో పరిష్కారం లభించలేదు. దీంతో స్పందించిన జిల్లా స్థాయి అధికారులు నాలుగురోజుల కింద మరో మూడు బోర్లను తవ్వించినా నీళ్లుపడలేదు. మరోవైపు వ్యవసాయానికి 24గంటల విద్యుత్ సరఫరా జరుగుతున్న నేపథ్యంలో గురుకుల పాఠశాలకు ఇరువైపుల విస్తరించి ఉన్న వ్యవసాయ మోటార్లు నిరంతరాయంగా నడుస్తుండడంతో అరకొరగా నీటిని అందించే బోరుబావి అడుగంటింది. దీంతో పాఠశాలల యాజమాన్యం విద్యార్థులకు ముందస్తు సెలవులు ప్రకటించి ఇళ్లకు పంపించారు. సోమవారంతో సెలవులు ముగియడంతో మంగళవారం విద్యార్థినిలు గురుకులానికి వచ్చేందకు సిద్దపడుతున్నప్పటికీ నీటిసమస్యను గుర్తించిన అధికారులు మాత్రం రావోద్దంటూ సంక్షిప్త సమాచారం అందిస్తున్నట్లు తెలుస్తోంది.

సమస్యను పరిష్కరించాలి

నీటి సమస్యను పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఎస్ఎఫ్ఐ నాయకులు కోరుతున్నారు. విద్యార్థినీల ఇబ్బందులను ఉన్నతాధికారులు గుర్తించి ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టినప్పట్టాల్సిన అవసరం ఉందంటున్నారు. ప్రభుత్వం అద్దెకు తీసుకున్న భవనాన్ని వెంటనే మార్చాలని డిమాండ్ చేస్తున్నారు. గురుకుల పాఠశాల భవనాన్ని టీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు జగన్‌నాయక్, ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు సాయికుమార్, సమ్మద్, కల్యాణ్‌లు మంగళవారం సందర్శించి పరిస్థితిని తెలుసుకున్నారు.

యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలి



గురుకుల పాఠశాల విద్యార్థినీలు మూడు నెలలుగా ఎదుర్కొంటున్న నీటి సమస్యను పరిష్కరించేందుకు జిల్లా అధికారయంత్రాంగం యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలి. చదువుకోవడం కంటే నీటి అవసరాలను తీర్చుకునేందుకు ఎక్కువగా ఇబ్బంది పడుతున్నారు. అద్దెభవనాన్ని ఎంపిక చేసే సమయంలో అధికారులు కనీస జాగ్రత్తలు పాటించకపోవడంతో సమస్య ఉత్పన్నమైంది.

- ఖమ్మంపాటి శంకర్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు

నులిపురుగు మాత్రల పంపిణీ విజయవంతం చేయాలి

- డిప్యూటీ డీఎంహెచ్‌వో కృష్ణకుమారి

మిర్యాలగూడ అర్బన్ : జాతీయ నులిపురుగు నిర్మూలన కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సిబ్బంది సమిష్టిగా కృషి చేయాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో కృష్ణకుమారి కోరారు. స్థానిక క్లస్టర్ ఆఫీస్‌లో మంగళవారం హెల్త్‌సూపర్‌వైజర్లు, ఏఎన్ఎం, అంగన్‌వాడీ, ఆశాలకు అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈనెల 10నుంచి నులిపురుగులను(నట్టలనివారణ) నివారించేందుకు అల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. డివిజన్‌వ్యాప్తంగా 1,31,433మంది 14ఏళ్ల లోపు చిన్నారులకు ఈ మాత్రలు అందిస్తామన్నారు. గర్భిణీలు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి నులిపురుగు మాత్రలు అందించవద్దని సిబ్బందికి సూచించారు. జీర్ణాశయంలో నులిపురుగుల సంఖ్యపెరగడం వల్ల చిన్నారుల్లో రక్తహీనత, పోహకాహార లోపం, ఆకలిలేకపోవడం, కడుపునొప్పి, వికారం, వాంతులు, అతిసారం, మలంలో రక్తం రావడం వంటి ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయన్నారు. 19ఏళ్లలోపు చిన్నారులకు తల్లిదండ్రులు తప్పకుండా మాత్ర ఇప్పించాలని సూచించారు. దీంతోపాటు ఈనెల 17నుంచి సమర్థవంతంగా చేపట్టనున్న మీజిల్స్, రుబెల్లా టీకా పంపిణీ కార్యక్రమంలో ఉద్యోగ, సిబ్బంది విధిగా పాల్గొనాలని సూచించారు. డివిజన్ వ్యాప్తంగా 9నెలల నుంచి 15ఏళ్లలోపు వయసుగల 1లక్షా, 11వేల మంది చిన్నారులకు ఎంఆర్ టీకా అందించేందుకు ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. ప్రతి 200మంది చిన్నారులకు ఓ బృందాన్ని నియమిస్తున్నట్లు పేర్కొన్నారు. తట్టు వల్ల పుట్టేబిడ్డకు అంగవైకల్యం వచ్చే ప్రమాదం ఉంది. దీన్ని తల్లిదండ్రులను దృష్టిలోపెట్టుకొని మీజుల్స్ రుబెల్లా టీకాను తమ పిల్లలకు తప్పక ఇప్పించాలని కోరారు. సమావేశంలో సీహెచ్‌వో శ్రీనివాసస్వామి, ఈహెచ్‌వోలు శ్రీనివాస్, భగవాన్‌నాయక్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో కృష్ణకుమారి

వర్షాలు కురావాలని జలకుంభాభిషేకం



జలకుంభాభిషేకం చేస్తున్న దృశ్యం

తిరుమలగిరి(సాగర్): సకాలంలో వర్షాలు సంవృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని ఆకాంక్షిస్తూకోనేటి పురం శివారులోని పద్మావతి సమేత తిరుమలనాధ స్వామి ఆలయంలో జలకుంభాభిషేకం నిర్వహించారు. మంగళవారం రోజు ఆలయప్రధాన పూజారి రాయపోలు మురళీధరాచార్యులు ఆధ్వర్యంలో చుట్టు పక్కల గ్రామాల నుంచి వచ్చిన భక్తుల చేత స్వామివారికి 108బిందెలతో వరుణ యాగం నిర్వహించారు. అనంతరం ఆలయంలో క్షేత్ర పాలకుడైన ఆంజనేయస్వామికి అభిషేకాలు, అర్చన నిర్వహించారు. కార్యక్రమంలో రమావత్ ద్రసునాయక్, జగన్‌నాయక్, లచ్చిరాంనాయక్, వెంకటేశ్వర్‌రెడ్డి, వెంకటాచారి, వెంకట్‌రెడ్డి, రమావత్ బాలు వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు సహకరించాలి

పెద్దవూర: ఎస్సీ వర్గీకరణకు బిల్లు పార్లమెంటులో ప్రవేశ పెట్టేందుకు సహకరించాలని మంగళవారం మండలానికి చెందిన వివిధ గ్రామాల ఎంఆర్‌పీఎస్ నాయకులు తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 23సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణకు శాంతియుతంగా పోరాటాలు చేస్తున్నప్పటికి పాలక పక్షాలకు పట్టించుకోవడం లేవని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ నాయకులు తరి పెద నాగయ్య, శ్రీను, ఏసు, రామాంజీ, రామయ్య, మట్టయ్య, కోటేష్, మహేష్, నాగరాజు తదితరులు ఉన్నారు.



తహసీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న ఎంఆర్‌సీఎస్ నాయకులు

విద్యార్థులకు చేయూతనివ్వాలి



దుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం

నిడమనూరు: విద్యార్థులకు చేయూత నిచ్చేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని లయన్స్ క్లబ్ రీజియన్ ఛైర్మన్ చేకూరి హనుమంతరావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దాత శింగిరికొండ కిషన్ సహకారంతో క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకుని విద్యార్థులు చదవాలన్నారు. క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డీసీ పాంపాటి శ్రీనివాసులు, అధ్యక్షుడు శింగిరికొండ కిషన్, ముంగి శివమారయ్య, ఉన్నం శ్రీనివాస్‌రావు, పోశం వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు గుర్రాల సోమయ్య, నవీన్‌కుమార్, షమీమ్, బెజవాడ గిరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు మేలు



సమావేశంలో మాట్లాడుతున్న సీడీపీవో పద్మావతి

నాగార్జునసాగర్: తల్లిపాలు బిడ్డకు మేలు చేస్తాయని ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో పద్మావతి అన్నారు. మంగళవారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా పైలాన్ కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. బిడ్డకు తల్లిపాలు ఆరు నెలల వరకు ఇవ్వాలని అమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ వెంకాయమ్మ, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

సాగర్‌లో మూడు సెం.మీ వర్షంపాతం నమోదు

నాగార్జునసాగర్: నాగార్జునసాగర్‌లో మంగళవారం సాగర్‌లో 3 సెం.మీ వర్షం పడినట్లు సీడబ్ల్యూసీ అధికారులు తెలిపారు. మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు సుమారు రెండు గంటలపాలు భారీ వర్షం పడింది. గత ఆరు నెలలుగా వర్షాలు లేక ఉక్కపోతతో అల్లాడిన సాగర్ వాసులకు మంగళవారం పడిన వర్షంతో కొంత ఊరట కలిగింది.

యువతరం ఆధ్వర్యంలో రక్తదానం

మిర్యాలగూడ టౌన్: యువతరం సొసైటీ ఆధ్వర్యంలో పట్టణ యువకులు మంగళవారం రక్తదానం చేశారు. ఈ సందర్భంగా సొసైటీ నిర్వాహకుడు శివప్రసాద్ మాట్లాడుతూ పట్టణ పరిసర ప్రాంతాల్లో రక్తం అవసరమైన రోగులకు కమిటీ ద్వారా రక్తాన్ని అందజేస్తున్నామన్నారు. పట్టణ పరిసర ప్రాంతాల్లో రక్తం అవసరమైన వారికి రక్తాన్ని అందజేస్తూ తమ వంతు సహకారం అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు.

చెట్లకు రాఖీలు కట్టిన విద్యార్థులు



చెట్లకు రాఖీలు కడుతున్న విద్యార్థులు

పెద్దవూర: రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాఠశాల అవరణలో మంగళవారం మొక్కలకు రాఖీలు కట్టి తమ అనుభందాన్ని చాటుకున్నారు. తాము నాటిన మొక్కలను తామే రక్షంచుకుంటామని ఒక్కో విద్యార్థి ఒక్కోక్క మొక్కను దత్తత తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శైలజ, ఉపాధ్యాయులు భాస్కర్‌రెడ్డి, విజయారెడ్డి, చామకూరి లింగారెడ్డి, వాసు, వెంకటేశ్వర్లు, సైదయ్య విద్యార్థులు పాల్గొన్నారు.

ఈనెల 11న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

తారకరామ 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ

కుమార్ 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ

SVC CINEMAS మహాలక్ష్మి కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట

భ్రమరాంబ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి

- PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
- PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
- PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
- PVR సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట
- PVR ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
- INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
- INOX ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ
- బిగ్‌సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్
- లియోనియో ఎ/సి - శామీర్‌పేట్
- Cinépolis మంజీరా మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
- Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
- Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
- ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
- ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
- ASIAN రాధిక ఎ/సి - కాప్రా
- ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
- Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి
- మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
- ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
- MULTIPLEX విజయలక్ష్మి ఎ/సి - ఎల్.బి.నగర్
- ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
- GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
- SVC ప్రతీమ ఎ/సి - కరీంనగర్
- ఎస్2 సినిమాస్ - వరంగల్

లక్ష్మీకళ 70 ఎంఎం ఎ/సి - మూసాపేట
టివోలి ఎక్స్‌ట్రీమ్ ఎ/సి - సికింద్రాబాద్
సినీటౌన్ 70 ఎంఎం ఎ/సి - మియాపూర్
గంగ 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
షా 70 ఎంఎం ఎ/సి - చింతల్
రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్
వెంకటాద్రి 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
రాఘవేంద్ర 70 ఎ/సి - మల్కాజ్‌గిరి
గోకుల్ 70 ఎంఎం ఎ/సి - ఎర్రగడ్డ
శ్రీలత 70 ఎంఎం - రామచంద్రాపురం
శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్
నర్తకి 70 ఎంఎం ఎ/సి - అల్వాల్

అంబ 70 ఎంఎం ఎ/సి - మెహిదీపట్నం
సూపర్ 70 ఎంఎం ఎ/సి - బాలాపూర్
ఆరాధన 70 ఎంఎం ఎ/సి - తార్నాక
స్వప్న 70 ఎంఎం ఎ/సి - ఆబిడ్స్
రుక్మిణి 70 ఎంఎం ఎ/సి - పటాన్‌చెరు
శ్రీసాయిపూజ 70 ఎంఎం - సూరారం
స్వప్న 35 ఎంఎం ఎ/సి - కాటేదాన్
సంతోష్ 70 ఎంఎం - ఇబ్రహీంపట్నం
సెలెక్ట్ 70 ఎంఎం ఎ/సి - మచ్చబొల్లారం
వెంకటసాయి 70 ఎంఎం ఎ/సి - కీసర
లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - శంషాబాద్

మరియు మీ అభిమాన థియేటర్లలో



శాంతి 70 - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00

సంధ్య 35 - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

అర్జున్ - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
సత్యం - అమీర్‌పేట 11.45,2.45,6.45,9.45
ASIAN LAXMIKALA CINEPRIDE **లక్ష్మీకళ** - మూసాపేట్ 11.00,2.15,6.00,9.30
అంబ - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30

- PRASADS ఎ/సి - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.15,1.45,4.15,7.30,10.00,10.45
- PVR 10.10,1.35,4.10,7.35,10.45
- PVR బంజారాహిల్స్ - 10.00,3.50,11.00
- PVR 10.10,12.45,4.20,7.15,10.50
- PVR 10.00,11.25,1.35,3.25,6.50,10.15,11.00
- INOX 10.10,1.20,4.20,7.20,10.30
- INOX 10.00,3.50,6.50,10.00
- AMEERPET 10.10,1.20,7.35,10.50
- SHAMEERPET ఎ/సి - 10.15,4.30,10.45
- Cinépolis 10.00,4.20,7.20,10.40
- Cinépolis 10.00,4.20,7.40,10.40
- Cinépolis 10.10,4.10,7.30,10.45
- TIVOLI సికింద్రాబాద్ - 11.00,2.45,10.30
- Cine Planet - 10.15,1.25,4.15,7.30,10.30
- MIRAJ 10.00,4.20,7.30,10.20
- ఎ/సి - 11.00,2.15,6.15
- ASIAN - 10.25,1.40,4.25,4.35,7.40,10.25
- ASIAN LAXMIKALA CINEPRIDE - 11.00,2.15,6.00,9.15
- ASIAN - 10.30,4.30,7.40,10.40
- ASIAN - 10.30,1.30,4.20,7.10,10.35
- ASIAN RADHIKA - 10.30,4.25,7.20,10.30
- ASIAN - దిల్‌సుఖ్‌నగర్ 11.00,9.15
- Cinetown ఎ/సి - మియాపూర్ 11.00
- MULTIPLEX ఎ/సి - 10.40,1.40,4.30
- ASIAN - చింతల్ 11.15,6.30
- ASIAN - 10.30,4.25,6.55,10.30
- GEETHA ASIAN - 10.20,1.25,7.35,10.40
- SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
- ఎస్2 మల్టీప్లెక్స్ - వరంగల్

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.15	**విజేత** ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00	**వెంకటేశ్వర** - వలిగొండ 11.00,2.00,6.00,9.00
రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00	**కళ్యాణి** - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00	**రంగ** ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15	**సంతోష్** - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00	**శారదా** ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
సూపర్ ఎ/సి - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00	**స్వప్న** కాంప్లెక్స్ - కాటేదాన్ 11.15,2.15,6.00,9.00	**జగదాంబ** - ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30
శ్రీదేవి ఎ/సి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15	**శ్రీరామా** - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00	**కృష్ణ** సినిమ - నాగారం 11.30,2.30,6.30,9.30
సాయిరంగా - మియాపూర్ 11.00,2.00,6.00,9.00	**శ్రీదేవి** ఎ/సి - చిలకలగూడ 11.30,2.30,6.30,9.30	**మహేశ్వరి** - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00
సంపూర్ణ - వనస్థలిపురం 11.00,2.15,6.15,9.15	**జ్యోతి** ఎ/సి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00	**ముకుంద్** ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 6.00,9.00	**రుక్మిణి** ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00	**లక్ష్మి** కళామందిర్ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00	**వెంకటసాయి** - కీసర 11.00,2.00,6.00,9.00	RK Media 7799777904



ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళా సినీప్రైడ్ - మూసాపేట్ 11.15AM

- PRASADS - 12.45PM
- PVR - 05.00PM
- PVR - 01.30PM
- PVR - 10.30PM
- INOX - 4.30PM
- INOX - 11.00PM
- Cinépolis - 2.00PM
- Cinépolis - 3.30PM
- ఎ/సి - 11.15AM
- ASIAN - 11.00AM
- ASIAN - 10.50PM
- Cine Planet - 11.00AM

రామకృష్ణ - వరంగల్	**మహేశ్వరి** - మహబూబ్‌నగర్
కిన్నెరసాని - ఖమ్మం	**అలంకార్** - సూర్యాపేట
ఉషాప్రసాద్ - నిజామాబాద్	**కృష్ణప్రియ** - కోదాడ

N CINEMAS 9000181796

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
20
నల్లగొండ
బుధవారం 9 ఆగస్టు 2017

మిర్యాలగూడలో అరుదైన శస్త్రచికిత్స

మిర్యాలగూడ అర్బన్: పట్టణంలోని శ్రీబాలాజీ మల్టీస్పెషాలిటీ ఆస్పత్రి వైద్యులు మంగళవారం అరుదైన శస్త్రచికిత్స నిర్వహించి రోగి గాల్‌బ్లాడర్‌లో నిల్వ ఉన్న 150కి పైగా రాళ్లు తొలగించారు. త్రిపురారం మండలం బొర్రాయిపాలెం గ్రామానికి చెందిన కుమార్ కొన్నేళ్లుగా తీవ్ర కడుపునొప్పితో బాధపడుతున్నాడు. ఆస్పత్రి వైద్యులను సంప్రదించగా, పరీక్షలు నిర్వహించిన గాల్‌బ్లాడర్‌లో రాళ్లున్నట్టు నిర్ధారించారు. ల్యాప్రోస్కోపీ శస్త్రచికిత్స ద్వారా 3గంటల పాటు శ్రమించిన వైద్యులు గాల్‌బ్లాడర్‌లోని 150కి పైగా ఉన్న రాళ్లను తొలగించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి డైరెక్టర్ గోపినాథ్ మాట్లాడుతూ రోగి పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉందని, శాస్త్ర చికిత్సలో ల్యాప్రోస్కోపీ సర్జన్ వైద్యులు హరిప్రసాద్, సతీష్‌కుమార్ పాల్గొన్నారని తెలిపారు.


వైద్యులు తొలగించిన రాళ్లు

నాటిన ప్రతి మొక్కకు జియో ట్యాగింగ్ చేయాలి

- **వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్**

నల్లగొండ టౌన్: హరితహారం కార్యక్రమం కింద నాటిన ప్రతి మొక్కకు జియో ట్యాగింగ్ చేసి సంరక్షించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ.సింగ్ ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి వివిధ జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. హరితహారంలో నాటిన మొక్కలను పర్యవేక్షించేందుకు గ్రీన్ బ్రిగేడ్స్‌ను నియమించాలని సూచించారు. మిషన్ కాకతీయ చెరువుగట్లపై ఈత, ఖర్జూర మొక్కలు నాటాలన్నారు. వర్షాలు కురుస్తున్నందున హరితహారం కార్యక్రమాన్ని వేగవంతం చేయాలన్నారు. భూ రికార్డులు సరి చేయాలని, గ్రామాల వారీగా క్షేత్ర స్థాయిలో పర్యటించి ఎలాంటి వివాదాలు తలెత్తకుండా రికార్డులను పొందుపర్చాలన్నారు. వచ్చే ఏడాది నుంచి రైతులకు ఎకరాకు రూ.4 వేల చొప్పున, ఏడాదికి రూ.8 వేలు సబ్సిడీగా అందిస్తున్నందున రికార్డులు పక్కాగా ఉండాలని, అనర్హులు లబ్ధి పొందకుండా సరి చేయాలన్నారు. మిషన్ భగీరథ పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని, ఈ ఏడాది చివరి నాటికి ఇంటింటికీ మంచినీరందించేలా పనులు వేగవంతం చేయాలన్నారు. నెమ్మదిగా పనులు సాగుతున్న ప్రాంతాలను గుర్తించి వేగవంతం చేయాలని ఆదేశించారు. దసరా సందర్భంగా బతుకమ్మ చీరలు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలకు సరఫరా చేసిన చీరలను భద్రపర్చేందుకు గోదాములు గుర్తించాలని, ఆగస్టు చివరి నాటికి చీరలు పంపిణీ చేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ గౌరవ్ ఉప్పల్, జేసీ నారాయణరెడ్డి, డీఎఫ్‌వో శాంతారాం, డీఆర్‌డీవో అంజయ్య, ఎఫ్డీవో సుదర్శన్‌రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.




కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, మాట్లాడుతున్న సీఎస్

ప్రాజెక్టుల భూ సేకరణ వేగవంతంగా పూర్తి చేయాలి: కలెక్టర్

జిల్లాలో ప్రాజెక్టులకు భూములు త్వరితగతిన సేకరించాలని కలెక్టర్ డాక్టర్ గౌరవ్ ఉప్పల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. నిర్మాణ దశలో ఉన్న ఎస్ఎల్‌బీసీ, డిండి ఎత్తిపోతల, డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, పెండ్లిపాకల రిజర్వాయర్లకు సేకరించాల్సిన భూములను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. వివిధ ప్రాజెక్టుల ద్వారా జిల్లాలో ఎన్ని ఎకరాల ఆయకట్టుకు నీటిని అందించగలమో గుర్తించాలన్నారు. ఇరిగేషన్ అధికారులు సమన్వయంతో పని చేసి ప్రాజెక్టుల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రాజెక్టులకు సేకరించాల్సిన ప్రైవేట్, ప్రభుత్వ, సీలింగ్ భూములను వేర్వేరుగా గుర్తించి, వాటికి నోటిఫికేషన్స్ జారీ చేసి సర్వే పనులు చేపట్టాలన్నారు. భూ సేకరణలో ఏమైనా ఇబ్బందులు ఉంటే చర్చల ద్వారా పరిష్కరించాలని కోరారు. సమావేశంలో వివిధ ప్రాజెక్టుల నిర్మాణ పనుల ప్రగతి, ఇప్పటి వరకు సేకరించిన భూములు, ఇంకా సేకరించాల్సిన భూములు, సేకరించడంలో ఎదురయ్యే ఇబ్బందులను ప్రాజెక్టుల వారీగా కలెక్టర్ సమీక్షించారు. అనంతరం అదనపు పీసీసీఎఫ్ ఎంసీ.పర్గిన్ మాట్లాడుతూ హరితహారం కింద వివిధ శాఖలకు ఇచ్చిన లక్ష్యాన్ని నూరు శాతం పూర్తి చేసేలా అధికారులు కృషి చేయాలన్నారు. ఇచ్చిన లక్ష్యం మేరకు ముందుగా గుంతలు తీసుకుని అన్నీ సిద్ధం చేసుకోవాలని, ఏ రోజు వర్షం పడితే ఆ రోజు మొక్కలు నాటేలా ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. ఈ నెల 15 వరకు వంద శాతం గుంతలు తీసి సిద్ధం చేయాలన్నారు. నాటిన ప్రతి మొక్కకు జియో ట్యాగింగ్ చేయకుంటే మన ప్రగతి కనిపించదన్నారు. అందుకు తప్పక జియో ట్యాగింగ్ చేయాలన్నారు. సమావేశంలో జేసీ సి.నారాయణ రెడ్డి, డీఎఫ్ఓ శాంతారాం, డీఆర్‌వో ఖీమ్యానాయక్, డిండి ఎత్తిపోతల ఎస్ఈ వెంకటేశం, ఎస్ఎల్‌బీసీ ఇన్‌చార్జి ఎస్ఈ హమీద్‌ఖాన్, ఆర్డీవోలు, ఎస్డీసీలు, డీఈలు తదితరులు పాల్గొన్నారు.

బిల్లు బకాయిలు నూరు శాతం
వసూలు చేయాలి

- **టీఎస్ఎస్‌పీడీసీఎల్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు**



నల్లగొండ టౌన్: జిల్లాలో పేరుకుపోయిన బకాయిలను నూరు శాతం వసూలు చేయాలని సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ రోడ్డులోని విద్యుత్ విశ్రాంతి భవన్‌లో నిర్వహించిన ఉమ్మడి జిల్లాల విద్యుత్ అధికారుల సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. బకాయిల వసూళ్లలో అధికారుల అలసత్వాన్ని ఎంతమాత్రం ఉపేక్షించేదిలేదన్నారు. ప్రతి అధికారి ఇచ్చిన లక్ష్యాలను విధిగా సకాలంలో పూర్తి చేయాలన్నారు. ప్రతి నెల లక్ష్యాన్ని పూర్తి చేయని అధికారులపై శాఖాపర చర్యలు ఉంటాయన్నారు. విద్యుత్ చౌర్యం కేసుల నమోదులో ఉదాసీనత తగదన్నారు. ప్రతినెల 20 కేసుల చొప్పున లక్ష్యాన్ని నిర్దేశించుకొని సకాలంలో వాటిని పూర్తి చేయాలన్నారు. అధికారులంతా బృందాలుగా ఏర్పడి దాడులు నిర్వహించి విద్యుత్ చౌర్యాన్ని అరికట్టాలన్నారు. ఉర్జామిత్రా పథకం నల్లగొండ డివిజన్‌లో చేపట్టి విజయవంతంగా సాగడంపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. త్వరలోనే ఈ పథకాన్ని హాలియా సబ్ డివిజన్‌తోపాటు దేవరకొండ డివిజన్‌కు విస్తరింపజేయాలని సూచించారు. దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ జ్యోతి యోజన పథకం కింద గ్రామీణ ప్రాంతాల్లో అర్హులైన నిరుపేదలకు రూ.125కే విద్యుత్ కనెక్షన్ ఇవ్వడంపై ప్రజల్లో అవగాహన కల్పించి డీడీలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయానికి ప్రభుత్వం నిరంతరాయంగా 24 గంటల విద్యుత్ ఇస్తున్నందున సబ్ స్టేషన్లపై భారం పడకుండా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యుత్ కొరత కారణంగా ఎక్కడ కూడా పంటలు ఎండిన విషయం తమ దృష్టికి రావొద్దన్నారు. మరమ్మతు కేంద్రాలకు వచ్చే ట్రాన్స్‌ఫార్మర్లను ఎప్పటికప్పుడు రీప్లేస్ చేయాలని ఆదేశించారు. సమావేశంలో రంగారెడ్డి రూరల్ జోన్ సీజీఎం సదాశివరెడ్డి, ఎస్ఈలు పి.వెంకన్న, పౌల్‌రాజు, మూడు జిల్లాల అధికారులు పాల్గొన్నారు.


డ్రగ్స్‌ను అరికట్టేందుకు విద్యార్థులు కృషి చేయాలి

నల్లగొండ విద్య: డ్రగ్స్‌ను అరికట్టేందుకు యూనివర్సిటీ విద్యార్థులు కృషి చేయాలని ప్రపంచ అధ్యాపకుల సమాఖ్య ప్రధాన కార్యదర్శి ఎంవీ గోనారెడ్డి సూచించారు. ఎంజీయూలో మంగళవారం 'మాదక ద్రవ్యాల వినియోగంపై యుద్ధం' అనే అంశంపై ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన మాట్లాడారు. డ్రగ్స్ వినియోగం, అమ్మకం అనేవి నేరాలేనని, ఇవి సమాజానికి చేసే చేటును ప్రజలకు తెలియజేసి అప్రమత్తం చేయాలన్నారు. ఎంజీయూ వీసీ ఖాజా అల్తాఫ్ హుసేన్ మాట్లాడుతూ, ఆల్కహాల్, సిగరెట్ లాంటివి ఏ రకమైనవి అయినా అనుమతించవద్దన్నారు. కార్యక్రమంలో ఎంజీయూ రిజిస్ట్రార్ ఉమేష్‌కుమార్, అధ్యాపకులు శివరాం, డాక్టర్ అంజిరెడ్డి, శ్రవణ్, మధు, అల్వాల రవి, వసంత, సరిత, రమణా రెడ్డి, మద్దిలేటి, సబీనా హెరాల్డ్, శ్వేత, పాండరయ్య పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న గోనారెడ్డి





కొందరు జీవన భృతి కోసం... మరికొందరు పొట్టకూటి కోసం... ఏదైతేనేం ఉదయసముద్రం సమీపంలో ఇలా చేపల వేట సాగించారు... అంతలోనే మేఘాలు కమ్ముకు రావడం, సంధ్యా సమయం ఆసన్నమవడంతో చీకటి అలుముకుంది... పాపం బిడ్డలనుకున్నాడో ఏమో ఆ భానుడు మేఘాలను చీల్చుతూ వెలుగులు ప్రసాదించాడు...

స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నల్లగొండ